మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
12-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 223
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : త్రయోదశి మ.02.21 వరకు, నక్షత్రం: అశ్లేష, మ:11.01 వరకు, వర్జ్యం: మ.12.31-02.19 వరకు, దుర్ముహూర్తం: మ.08.33-09.22 వరకు, రాహుకాలం: మ.03.15-04.46 వరకు

ఇరు దేశాల భాగస్వామ్యం..

ప్రపంచానికి ఎంతో కీలకం

అత్యంత వ్యూహాత్మక భాగస్వాములో సౌదీ ఒకటి
ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం
పశ్చిమాసియాతోపాటు ప్రపంచ స్థిరత్వానికి ఎంతో కీలకం
యావత్ ప్రపంచం ఎంతో ప్రయోజనం పొందుతుంది
సౌదీ యువరాజుతో భేటీలో మోడీ

వివరాలు.. 2లో

జీ20 నిర్వహణ అద్భుతం

భారత్‌పై జీ20 నేతల ప్రశంసలు
సదస్సుపై సభ్య దేశాల నేతలు హర్షం

2

ఆగని మృత్యుఘోష..

మొరాకో దుర్ఘటనలో 2,500 మందిపైగా మృతి
శిథిలాల కింద ఇంకా అనేకమంది
కొనసాగుతున్న సహాయక చర్యలు
భూకంపం ధాటికి నిరాశ్రయులైన వేలాదిమంది

2

భారత్ దూకుడు..

త్వరలో 'సముద్రయాన్'..
మత్స్య-6000 జలాంతర్గామి ఫొటోలు విడుదల చేసిన కేంద్రమంత్రి

వివరాలు.. 2లో

బీజేపీ ఓ విషసర్పం..

ఆ విషసర్పాలకు ఆశ్రయం కల్పించే చెత్తలా తయారైంది
వెళ్లగొట్టాలంటే ముందు ఆ పార్టీ పని పట్టాలి!
తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ విమర్శలు

చెన్నై, సెప్టెంబర్ 11 : సనాతన ధర్మంపై డీఎంకే, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. తాజాగా భారతీయ జనతా పార్టీని తమిళనాడు మంత్రి ఉదయని. ది స్టాలిన్ ..మిగతా 2లో

రాష్ట్రానికి మోడల్‌గా.. సిద్ధిపేట

మాకు ఆదర్శం హరీష్

నాడు ఉద్యమం.. నేడు అభివృద్ధిలో హరీష్ ఫస్ట్
విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట
దేశ రాజధానిలో కరెంటు కోతలు..
తెలంగాణలో 24 గంటల నాణ్యమైన విద్యుత్
మేము అభివృద్ధిలో పోటీ.. ప్రతిపక్షాలు తిట్లలో పోటీ
మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, హరీష్‌రావు

చిన్నకోడూరు, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): నాడు ఉద్యమంలో అయినా, నేడు అభివృద్ధిలో అయినా మాకు ఆదర్శం హరీష్ రావేనని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రామంచ గ్రామ శివారులో నిర్మించిన శ్రీ రంగనాయక స్వామి బి ఫార్మసీ కళాశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. కేసీఆర్ కలలుగన్న విద్యారంగం నేడు అంతకెక్కువ అభివృద్ధి జరిగిందన్నారు. ప్రత్యేక నాయకత్వ లక్షణాలున్న వ్యక్తి హరీష్‌రావు అని, ఎనిమిది నెలల్లో ఫార్మసీ కళాశాల పూర్తి చేయడం చారిత్రాత్మక విజయమన్నారు. ఉద్యమంలో హరీష్‌రావును పరిశీలించేవాళ్లమని, నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏ విధంగా ..మిగతా 2లో

పాక్‌పై భారత్ ఘన విజయం

ఆసియా కప్ సూపర్ 4 మ్యాచ్‌లో దాయాది పాకిస్థాన్‌పై బంపర్ విక్టరీ కొట్టింది..

అసలే కొండంత లక్ష్యం.. సాధించాల్సిన రన్‌రేటు 6 పైనే. కానీ, 357 పరుగుల భారీ ఛేదనలో పాకిస్థాన్ బ్యాటర్లు చేతులెత్తేశారు. బుమ్రా ప్రత్యర్థికి ఆదిలోనే షాక్ ఇచ్చాడు. ఐదో ఓవర్లో ఓపెనర్ ఇమాముల్ హక్(9)ను బుమ్రా ఔట్ చేశాడు. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా పాక్ కెప్టెన్ బాబర్ ఆజాం(10)ను బౌల్ చేశాడు. వర్షం తగ్గాక ఆట మొదలైన తొలి ఓవర్లోనే మహమ్మద్ రిజ్వాన్(2)ను శార్దూల్ ఠాకూర్ పెవిలియన్ పంపాడు. దాంతో, 47 రన్స్ వద్ద పాక్ మూడో వికెట్ పడింది. అక్కడితో కుల్దీప్ యాదవ్ మ్యాజిక్ మొదలైంది.

వివరాలు.. స్పోర్ట్స్‌లో..

ప్రతీకారం పనికి రాదు!

తప్పు జరిగితే విచారణ చేయండి
ఇది రాజకీయ కక్షసాధింపు
చంద్రబాబు అరెస్ట్‌పై మమత కీలక వ్యాఖ్యలు

కోల్‌కతా, సెప్టెంబర్ 11 : తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తప్పుపట్టారు. చంద్రబాబు అరెస్టు కక్ష సాధింపులా కనిపిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఏదైనా తప్పు జరిగితే విచారణ ..మిగతా 2లో

నేడు గవర్నర్‌తో ఆర్టీసీ జేఏసీ భేటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనానికి సంబంధించిన బిల్లుపై చర్చించేందుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్తో మంగళవారం ఉదయం 8 గంటలకు ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ భేటీ కానుంది. కొద్దిరోజుల క్రితమే సచివాలయం నుంచి బిల్లు రాజ్‌భవన్‌కు చేరిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఇటీవలే గవర్నర్ ప్రకటించారు. అసెంబ్లీ ఆమోదం పొంది నెలపైనే గడిచినందున వీలైనంత తొందరలో బిల్లు తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదించి పంపాలని జేఏసీ కోరనుందని జేఏసీ చైర్మన్ అశ్వత్థామరెడ్డి తెలిపారు. దీంతోపాటు ప్రభుత్వంలో విలీనం కంటే ముందే ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆర్థిక అంశాలను ప్రభుత్వం పరిష్కరించేలా చూడాలని కూడా వారు కోరనున్నట్టు తెలిసింది. రెండు వేతన సవరణలుసహా మొత్తం 30 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని గవర్నర్‌కు సమర్పించనున్నారు.

అడవుల పరిరక్షణ మనందరి బాధ్యత

హరితహారంతో అద్భుత ఫలితాలు
చిత్తశుద్ధితో జంగల్ బచావో.. జంగల్ బడావో నినాదం అమలు
ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ తీసుకోవాలి
అటవీశాఖ అమరవీరులకు సీఎం శ్రద్ధాంజలి

సెప్టెంబర్ 17
తెలంగాణ జాతీయ సమైక్యతా దినం
ఎక్కడికి అక్కడ సంబురంగా నిర్వహించుకోవాలి
జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ

వివరాలు.. 2లో



పూర్తి కాకుండానే 'పాలమూరు'ను ప్రారంభిస్తారా?

ఒక్క పంపును ప్రారంభిస్తే.. ప్రాజెక్టు పూర్తయినట్టా?
టీపీసీసీ చీఫ్ రేవంత్
కాంగ్రెస్‌లో చేరిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): కేసీఆర్ పాలనలో పాలమూరు వలసలు ఆగలేదని, అభివృద్ధి జరగలేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పనులు పూర్తి కాకుండానే ఈనెల 16న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్టు ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని, ఈ ప్రాజెక్టులో మొత్తం 31 పంపులు ఏర్పాటు చేయాల్సి ఉండగా, కేవలం ఒక్క పంపును ప్రారంభిస్తే ప్రాజెక్టు పూర్తవుతుందా అని ఎద్దేవా చేశారు. సోమవారం గాంధీభవన్‌లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్‌రెడ్డి రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్రావ్ ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్ ..మిగతా 2లో

గద్వాల ఎమ్మెల్యేకు ఊరట..

హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే

న్యూఢిల్లీ, హైదరాబాద్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఆయన ఎన్నిక చెల్లదంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సోమవారం సుప్రీం కోర్టు స్టే విధించింది. ఈ కేసులో ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ.. రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం అందించారని కృష్ణమోహన్‌రెడ్డిని అనర్హుడిగా ప్రకటించింది తెలంగాణ హైకోర్టు. అంతేకాదు.. డీకే అరుణను ఎమ్మెల్యేగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ..మిగతా 2లో

బీజేపీ ఓ 'విషసర్పం'..

(మొదటిపేజీ తరువాయి)

విషసర్పంతో పోల్చారు. ఆ పామును బయటకు వెళ్లగొట్టాలంటే ముందు అన్నాడీఎంకే పని పట్టాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మం నిర్మూలించాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉద యనిధి స్టాలిన్.. తాజాగా భారతీయ జనతా పార్టీని ఓ విషసర్పంగా అభివర్ణించారు. తమిళనాడులో ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీ.. ఆ విష సర్పాలకు ఆశ్రయం కల్పించే చెత్తలా తయారైందని మండిపడ్డారు. పాము ఇంట్లోకి ప్రవేశిస్తే దాన్ని బయటకు వెళ్లగొడితే సరిపోదనీ.. అది మీ ఇంటి పరిసరాల్లోని చెత్తలో దాక్కుని అదను చూసి మళ్లీ ఇంట్లోకే వస్తుందన్నారు. ఆ చెత్తను తొలగించినప్పుడే ఆ పాము అక్కడి నుంచి వెళ్లిపోతుందని చెప్పారు. అలాగే అన్నాడీఎంకే ను నిర్మూలించినప్పుడే బీజేపీ అనే విషసర్పం వెళ్లిపోతుందన్నారు. నేను మారణహోమం సృష్టించాలని అనుకుంటున్నట్లు బీజేపీ చెబు తుందన్న ఉదయనిధి.. నిజమైన మారణహోమం బీజేపీ పాలిత మ ణిపుర్లోనే జరుగుతుందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఇ మ్మాన్యుయేల్ శేఖరన్ వర్ధంతి సందర్భంగా.. ఆయనకు గుర్తుగా రామనా థపురం జిల్లాలోని పరమకుడి వద్ద స్మారక చిహ్నం నిర్మిస్తామని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం మూడు కోట్ల రూపాయలతో ఈ పనులు పూర్తి చేయనున్నట్లు వెల్లడించింది. కాగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సోమవారం మధ్యాహ్నం పరమ కుడికి చేరుకున్నారు. ఈ క్రమంలో స్టాలిన్ అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు.

ఉదయనిధి స్టాలిన్ వివాదస్వ్ధ వ్యాఖ్యలు..

కొద్ది రోజుల క్రితం.. తమిళనాడు క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్ర కంపనలు సృష్టించాయి. సనాతన ధర్మాన్ని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలను బ్రాహ్మణ, హిందూ సంఘాలతోపాటు భారతీయ జన తా పార్టీ తీవ్రంగా వ్యతిరేకించాయి. చెన్నైలో జరిగిన తమిళనాడు ప్రగతిశీల రచయితలు, కళాకారుల సంఘం సమావేశానికి ముఖ్యఅ తిథిగా హాజరైన ఉదయనిధి సనాతన ధర్మాన్ని వ్యతిరేకించటం కా కుండా దాని నిర్మూలన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఇరు దేశాల భాగస్వామ్యం.. ప్రపంచానికి ఎంతో కీలకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 : భారత్, సౌదీ అరేబియా మధ్య వ్యూ హాత్మక భాగస్వామ్యం.. పశ్చిమాసియాతోపాటు ప్రపంచ స్థిరత్వానికి ఎంతో కీలకమని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇరుదేశాలు కొత్త అంశాలతో తమ సంబం ధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నాయని చెప్పారు. భారత్ కు అత్యంత వ్యూహాత్మక భాగస్వాములల్లో సౌదీ అరేబియా ఒకటని అన్నారు. ఆ దేశ యువరాజు, ప్రధాని మహ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీ సందర్భంగా మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో మోడీ, మహ్మద్ బిన్ సల్మాన్‌లు.. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు. ఇరుదేశాల సన్నిహిత భాగస్వా మ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అనేక మార్గాలు అన్వేషిం చామని మోడీ తెలిపారు. మరోవైపు, భారత్‌లో పర్యటించడం సం తోషంగా ఉందని సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ తెలిపా రు. జీ20 సదస్సును నిర్వహించినందుకు భారత్‌ను అభినందిస్తున్న ట్లు తెలిపారు. ఈ సదస్సు వల్ల యావత్ ప్రపంచం ఎంతో ప్రయో జనం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల గొ ప్ప భవిష్యత్తు కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని పేర్కొ న్నారు. అయితే మోడీతో ద్వైపాక్షిక చర్చలకు ముందు సౌదీ యువ రాజుకు రాష్ట్రపతి భవన్ వెలుపల లాంఛనప్రాయ స్వాగతం లభిం చింది. భారత్‌కు వ్యూహాత్మక భాగస్వాములల్లో సౌదీ అరేబియా కీలక దేశంగా ఉంది. గత కొన్నేళ్లుగా తీసుకుంటున్న చర్యలతో ఇరుదేశాల సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా రక్షణ, భద్ర తను మరింత బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కషి చేస్తున్నా యి. ఈ నేపథ్యంలో భారత్-సౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండ లిని 2019లో ప్రకటించారు. 2020 డిసెంబర్‌లో అప్పటి భారత చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఎంఎ నరవణె కూడా సౌదీ అరేబియాలో తొలిసారి పర్యటించారు. ఆ తర్వాత ఇరుదేశాల సైనిక ఉన్నతాధికా రుల మధ్య రాకపోకలు సాగుతున్నాయి.

ప్రతీకారం పనికి రాదు!

(మొదటిపేజీ తరువాయి)

జరపాలన్న దీదీ.. కక్షసాధింపు ధోరణి సరికాదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇది బూమ్‌రాంగ్ అవుతుందని తెలిపారు. ఐదేళ్ల తర్వాత విదేశీ పర్యటకు వెళ్తున్న సందర్భంగా.. పలు అంశాలపై దీదీ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. 'ఐదేళ్ల తర్వాత విదేశాలకు వెళ్తున్నాను. విదేశాల నుంచి ఇదివరకు ఎన్నో ఆహ్వానాలు వచ్చినప్పటికీ ఇక్కడ అనుమతి ఇవ్వలేదు. ఢిల్లీ పోలీసులు మాకు శత్రువులు కాదు. కానీ, రాజకీయంగా ఆందోళనలకు పిలుపునిచ్చినందున అక్కడకు వెళ్లేందు కు అనుమతి లేదు. అయినప్పటికీ రాజ్‌ఘాట్‌కు వెళ్లి నివాళి అర్పి స్తాం. బంగాల్‌లో అభిషేక్ బెనర్జీని కూడా కేంద్ర ప్రభుత్వం ఇలాగే వేధిస్తోంది. ఓ యువ నాయకుడిని అణచివేసేందుకు కేంద్రం ఈ త రహా చర్యలకు దిగుతోంది' అని మమతా బెనర్జీ ఆరోపించారు. బం గాల్‌కు ఎన్ఆర్ఈజీఏ నిధులను మంజూరు చేయకపోవడాన్ని నిరసి స్తూ ఢిల్లీలో ఆందోళన చేపట్టేందుకు తణమూల్ కాంగ్రెస్ సిద్ధమైంది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌తో సహా మూడుచోట్ల అక్టోబర్ 2న ఆందోళనలు చేపట్టాలని ప్రయత్నిస్తోంది. మరోవైపు, విదేశీ పెట్టుబడులను ఆక ర్షించేందుకుగాను ముఖ్యమంత్రి మమత.. దుబాయ్, స్పెయిన్‌లలో పర్యటించనున్నారు. నేడు ఆమె విదేశీ ప్రయాణం మొదలుకానుంది.

పూర్తి కాకుండానే 'పాలమూరు'ను ప్రారంభిస్తారా?

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆమెను ఆహ్వానించిన అనంతరం రేవంత్ మాట్లాడుతూ గతంలో సీతా దయాకర్‌రెడ్డి జెడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పుడు దేవరకద్రను ఎంతో అభివృద్ధి చేశారని, తొమ్మి దిన్నరేళ్లలో పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదని విమర్శించారు. ఆమె ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి జరిగితే, ఇప్పుడున్న బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు దోపిడీ దొంగలకంటే దారుణంగా తయారయ్యారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా నేతలకు కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోందని, సీతాదయాకర్‌రెడ్డికి రాజకీయం గా అన్ని రకాలుగా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

కాంగ్రెస్‌లో చేరిన తిమ్మాపూర్ నేతలు

మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలానికి చెం దిన పలువురు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు కాలువ మల్లేశం, శ్రీనివాస్‌తో సహా పలువురు కార్యకర్తలను జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కండువాకప్పి రేవం త్ పార్టీలోకి ఆహ్వానించారు.

రాష్ట్రానికి మోడల్‌గా సిద్దిపేట

(మొదటిపేజీ తరువాయి)

అయితే ముందుకు సాగాడో నేడు అభివృద్ధిలో కూడా అదే ధీటుగా ముందుకు వెళ్తున్నాడన్నారు. హరీష్‌రావును స్ఫూర్తిగా తీసుకొని మేమంతా ముందుకు సాగుతున్నామని, సీఎం కేసీఆర్ కలలను నిజం చేస్తున్న వ్యక్తి నేడు హరీష్‌రావు అన్నారు. నేడు దేశానికి తలమానికంగా తెలంగాణ రాష్ట్రమైతే, రాష్ట్రానికి మోడల్‌గా సిద్దిపేటను హరీష్‌రావు మొదటి స్థానంలో నిలిపారన్నారు. కేజీ టు పిజి విద్య మామూలు విషయం కాదని, చెప్పిన విధంగానే ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ వేయి గురుకులాలను ఈ తొమ్మిది సంవత్సరాలలో ఏర్పాటు చేశామన్నారు. 1450 గురుకుల జూనియర్ కళాశాలలు, 85 డిగ్రీ, ఐదు పిజి, నాలుగు లా, నాలుగు ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామంటే మామూలు విషయం కాదన్నారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల్లో 70 శాతం మంది అమ్మాయిలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ ప్రజలపైన హరీష్‌రావుకు అమితమైన ప్రేమ అని, ఈ ప్రాంత ప్రజలే తమ కుటుంబ సభ్యులని మాతో పదేపదే చెప్తుంటాడని గుర్తు చేసుకున్నారు. ప్రజా సంక్షేమం కోసమే పని చేసే హరీష్‌రావుకు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి ప్రజల సహకారం అందించి మరోమారు ఆశీర్వాదం ఇవ్వాలని ఆమె కోరారు. మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట విద్యాలయాలకు ఆలయంగా మారిందని, విద్యాక్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. గుణాత్మకమైన మార్పును తెలంగాణ రాష్ట్రం సాధించిందని, ప్రజలకు సేవ, అభివృద్ధి చేయడంలో తామే ముందున్నామంటూ నొక్కి చెప్పారు. డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని, నేడు 8400 ఎంబిబిఎస్ సీట్లు రాష్ట్రానికి వచ్చాయన్నారు. పల్లెలు, పట్టణాలు గణనీయంగా అభివృద్ధి చెందాయని, బెంగుళూరును మించి ఐటి ఉత్పత్తుల్లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అద్భుతాలు, అభివృద్ధియే జరిగిందని, 24 గంటల కరెంటు అందిస్తూ దేశానికి పవర్‌పుల్ రాష్ట్రంగా మారిందన్నారు. దేశ రాజధాని అయిన ఢిల్లీలో కరెంటు కోతలుంటే నిమిషం కూడా కరెంటు పోని రాష్ట్రం తెంగాణ అన్నారు. నేడు తలసరి ఆదాయం దేశంలోనే మన రాష్ట్రానికే ఎక్కువ ఉందని, మేము అభివృద్ధిలో పోటీ పడుతుంటే ప్రతిపక్షాలు తిట్లలో పోటీ పడుతున్నాయన్నారు. ఏ రంగమైనా, ఏ అభివృద్ధి అయినా అవార్డుల్లో మన రాష్ట్రమే ముందుందని, మూడు శాతం జనాభా కలిగిన తెలంగాణకు 38 అవార్డులు వచ్చాయన్నారు. రంగనాయక సాగర్ తీరాన ఫార్మసీ కళాశాలను ప్రారంభించుకోవడం సంతోషదాయకమని, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో కాలేజీని నిర్మించుకోవడం అదృష్టమన్నారు. రాబోయే రోజుల్లో హాస్టల్‌ను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సొసైటీ సభ్యులకు సూచించారు. సమన్వయంతో పని చేస్తే సాధించలేనిది ఏదీ లేదని, కఠోర శ్రమతోనే ఎంతటి పనినైనా విజయవంతంగా పూర్తి చేయవచ్చన్నారు. ప్రజలకు సేవను అందించడంలో పోటీ పడుతున్నాం, అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రం సిద్ధించాక ఐటి రంగం ముందుకు సాగిందని, నాడు 3 లక్షల మంది ఉంటే, నేడు 10 లక్షల మంది ఐటి రంగంలో పని చేస్తున్నారని, పదే పదే ఐటి గురించి మాట్లాడే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు జైల్‌లో ఉన్నారన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ తరహాలో జిల్లాలలో ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని, మొదటగా కరీంనగర్‌లో నిర్వహించేందుకు సిద్ధమయ్యామన్నారు. ఎంతో మందికి విద్య, ఉపాధిని అందించింది ఎగ్జిబిషన్ సొసైటీ అని కొనియాడారు. విద్యాభివృద్ధి చెందితే రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని, విద్యా వ్యాప్తికి ఎగ్జిబిషన్ సొసైటీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. సొసైటీ అధ్యక్షుడిగా పని చేయడం తన అదృష్టమని, సొసైటీ ఆధ్వర్యంలో విద్యా సంస్థల ఏర్పాటుకు మరింత ముందుకు సాగుతామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కలలుగన్న స్వరాజ్యం నేడు సాకారమవుతుందని, అన్ని రంగాలలో నేడు తెలంగాణ దేశానికే దిక్సూచిలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిపురి సంతోషి విక్రమాధిత్య, ఎగ్జిబిషన్ సొసైటీ చైర్మన్ ప్రభాశంకర్ మిశ్రా, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, జెడ్పి చైర్మన్ రోజా శర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వర్, ఎంపిటిసి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆగని మృత్యుఘోష..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 : మొరాకోలో సంభవిం చిన భారీ భూకంపం ఒక్కసారిగా పరిస్థితుల్ని మార్చేసింది. ఈ దుర్ఘటనలో 2500 మందిపైగా మతి చెందడం కలకలం రేపుతోంది. శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకపోయారు. వారు బయటకు వస్తారన్న ఆశలు కూడా క్రమంగా కనుమరుగైపోతున్నాయి. ఇప్పటికే భూకంపం సంభవించి 48 గంటలు దాటింది. ఇప్పటికీ అక్కడ సహా యక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా.. కొండ ప్రాంతా ల్లో, మారుమూల గ్రామాల్లో భూకంపం ధాటికి ఇళ్లు ధ్వంసమవ్వడం తో.. సహాయక బందాల కోసం అక్కడి బాధితులు ఎదురుచూడాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఇక భూకంపానికి కేంద్ర స్థానమైన అట్లాస్ పర్వతాలకు కేవలం ఒక కిలోమీటరు మాత్రమే దూరంలో ఉన్న తిఖ్ఖ్ అనే కుగ్రామం నేలమట్టమైపోవడంతో ఆందోళన నెలకొంది. ఇక్కడి శిథిలాల్లో వెలకితీత కోసం చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా కట్టుబట్టలతో మిగిలిపోయవడం దశ్యాలు అందరిని కలిచివేస్తున్నాయి. మరోవైపు మొరాకోలోని భూకంప బాధి తులకు సహాయం చేసేందుకు విదేశీ సహాయక బందాలు రంగంలోకి దిగాయి. ఇప్పుడిప్పుడే ఆ దేశానికి చేరుకుంటున్నాయి. మరో విషయం ఏంటంటే ఇప్పటికే మొరాకో ప్రభుత్వం యూకే, యూఏఈ, ఫ్రాన్స్, ఖతర్, అమెరికా వంటి దేశాల నుంచి సహాయాన్ని అంగీకరించింది. అలాగే పొరుగున ఉన్నటువంటి స్పెయిన్‌కు చెందిన రెండు బందాల్లో 86మంది నిపుణులు జాగీలాలతో మొరాకోకి చేరుకున్నారు. మరోవైపు యూకే నుంచి మరో 60 మంది సిబ్బంది, రెండు సైనిక రవాణా హెలికాప్టర్లు, వైద్య బందాలు కూడా బయలుదేరాయి. ఇక తమ దేశానికి సాయం ప్రకటించిన దేశాలకు మొరాకో రాజు మహమ్మద్ 6 ధన్యవాదాలు చెప్పారు. ఇదిలా ఉండగా మరో ఆందోళనకర విషయం నెలకొంది. ఇప్పటికే అట్లాస్ పర్వత ప్రాంతాలను వీడి చాలా మంది ప్రజలు ఇతర ప్రదేశాలకు వలస వెళ్లిపోతున్నారు. 120 ఏళ్లలో ఇప్పుడు వచ్చిన ఈ భారీ భూకంపం అక్కడి గ్రామాలను కుదిపేసింది. చాలా వరకు ఇళ్లు నెలమట్టమైపోయాయి. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయా రు. అలాగే మౌల్య బ్రహిమ్ అనే గ్రామంలో 25 మంది మతి చెందా రు. మరో ముగ్గురి ఆచూకి కనిపించడం లేదు. కఠిన అట్లాస్ పర్వత ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామాలకు చేరుకునేందుకు సహాయక బందాలకు సైతం ఇబ్బందిగా మారుతోంది. అక్కడ కనీసం రోడ్లు కూడా లేవు. దీంతో ఇక చేసేదేమి ఆ ప్రాంత వాసులే తమ గ్రామాల ను వీడి వలస వెళ్లిపోతున్నారు. ఇదిలా ఉండగా భూకంపం ధాటికి కూలిన నిర్మాణాల శిథిలాలను వెలికి తీసేకొద్ది వందల సంఖ్యలో మృతదేహాలు బయటపడటం కలకలం సష్టిస్తోంది. మరోవైపు సహాయక చర్యలు సైతం ముమ్మరంగా సాగుతున్నాయి.

జీ20 నిర్వహణ అద్భుతం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: ఢిల్లీలో జరిగిన 18వ జీ20 దేశాధినేత ల శిఖరాగ్ర సదస్సుపై అన్ని దేశాలు సంతప్తి వ్యక్తం చేశాయి. ఉక్రెయిన్ అంశంపై భిన్న వైఖరులు కలిగి ఉన్న అమెరికా, రష్యా కూడా సదస్సు నిర్వహణ అద్భుతంగా జరిగిందని తెలిపాయి. జీ20లోని ప్రధాన భావన అయిన ఒకే భూమి,ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు.. ఈ భాగస్వామ్యం కట్టుబడి ఉందని బైడెన్ అన్నారు. ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపిన బైడెన్.. స్థిర, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, నాణ్యమైన మౌలిక సదుపాయాల కు పెట్టుబడులు, మెరుగైన భవిష్యత్తు సష్టించే విజన్‌కు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అధ్యక్షత వహించిన భారత్.. ప్రపంచ ఐక్యత కోసం తనవంతు కషి చేసిందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ అన్నారు. ఇందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నానన్న మేక్రాన్.. భారత దేశం తన సూత్రాలకు కట్టుబ డి ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ సమయంలో శాంతి సందేశాలు అందించేందుకు ప్రయత్నించిందని తెలిపారు. అటు రష్యా అధ్యక్షు డు పుతిన్‌కు ప్రతినిధిగా వచ్చిన ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్.. భారత్ అధ్యక్షతను కొనియాడారు. చరిత్రలో తొలిసారి జీ20 దేశాలను భారత్ నేతత్వం నిజంగా ఏకీకతం చేసిందని ప్రశం సించారు. డిక్లరేషన్‌లో రష్యా-ఉక్రెయిన్ పేరాగ్రాఫ్‌ను మిగిలిన భా గం నుంచి విడదీయలేమన్న ఆయన.. దీనికి పశ్చిమదేశాలు అంగీ రిస్తాయని ఊహించలేదన్నారు. భారత్ అధ్యక్షతన అన్ని దేశాలు సంయుక్త ప్రకటనను అంగీకరించడమనేది.. నిజంగా అర్థవంతమై న విజయమని జపాన్ ప్రధాని పుమియో కిషిద అన్నారు.

భారత్ దూకుడు..

చెన్నై, సెప్టెంబర్ 11: 'చంద్రయాన్-3' విజయంతో ఊపుమీ దున్న భారత్.. త్వరలో 'సముద్రయాన్'కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టులో కీలకమైన జలాంతర్గామి మత్స్య-6000 తు ది మెరుగులు దిద్దుకుంటోంది. ఆ సబ్ మెరైన్ ఫొటోలు, వీడియో లను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. సముద్ర గర్భ అన్వేషణలో తోడ్పడే మానవ సహిత జలాం తర్గామి ఇదేనని చెప్పారు. ఈ నౌకను చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటీ) అభివృద్ధి చేసింది. ఇది ప్రారంభమైతే భారతదేశ మొట్టమొదటి మానవ సహిత సముద్ర అన్వేషణ మిషన్‌గా దీనికి గుర్తింపు దక్కనుంది. ఆక్వానాట్లను ఆరు వేల మీటర్ల లోతు వరకు తీసుకెళ్లేందుకు గోళాకార నౌకను నిర్మించ నున్నారు. తొలుత ఇది 500మీటర్ల లోతుకు మాత్రమే వెళ్లనున్నట్లు సమాచారం. ఈ మిషన్ కారణంగా సముద్ర గర్భంలోని పర్యావర ణానికి ఎలాంటి నష్టం వాటిల్లదని కేంద్రమంత్రి తెలిపారు.

తదుపరి ప్రయాణం.. 'సముద్రయాన్'. ఇది చెన్నైలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీలో నిర్మితమవుతున్న మత్స్య-6000 జలాంతర్గామి. భారత్ చేపడుతున్న తొలి మానవ సహిత డీప్ ఓషన్ మిషన్ సముద్రయాన్‌లో భాగంగా దీనిని రూపొందిస్తు న్నారు. ఈ జలాంతర్గామిలో ముగ్గురు కూర్చొని 6 కిలోమీటర్ల సముద్రపు లోతుకు చేరుకోవచ్చు. దాంతో సముద్ర వనరులు, జీవ వైవిధ్యాన్ని అధ్యయనం చేయొచ్చు. ఈ వ్యవస్థ సముద్ర పర్యావర ణానికి ఎలాంటి ముప్పు కలిగించదని పేర్కొంటూ కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. 'బ్లూ ఎకానమీ'ని ప్రోత్సహించడంలో భాగంగా భార త్ ఈ డీప్ ఓషన్ మిషన్‌ను చేపట్టింది. సముద్ర గర్భంలో అపా రమైన ఖనిజ నిల్వలున్నాయి. అలాగే అరుదైన జీవజాలం అక్కడ నివసిస్తోంది. వాటిని సమర్థవంతంగా వినియోగిస్తే ఆర్థికవృద్ధి, నూతన ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోం ది. జలాంతర్గామిలో కూర్చొని పరిశీలించిన కిరణ్ రిజిజుకు దాని విశేషాల గురించి నిపుణులు వివరించారు. 2026 నాటికి ఈ మిషన్ కార్యరూపం దాల్చే అవకాశం ఉందని గతంలో కేంద్రమంత్రి జితేం ద్ర సింగ్ లోక్‌సభలో వెల్లడించారు.

అడవుల పరిరక్షణ మనందరి బాధ్యత

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): 'జంగల్ బచావో.. జంగల్ బడావో' నినాదాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని, ఆ దిశగా సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ తీసుకోవాలని సీఎం కేసీఆర్ పి లుపునిచ్చారు. అటవీశాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంద ర్భంగా సోమవారం అడవుల రక్షణ కోసం ఆత్మార్పణం చేసిన అమరు లకు సీఎం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అడవులు, పర్యావరణం, పచ్చదనం లేని సమాజాన్ని ఊహించలేమని, అందుకే తెలంగాణ ఏర్పాటైన తొలినాళ్లలోనే సమతు ల్య పర్యావరణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని చెప్పారు. ఇప్పుడు ఆ సంకల్పం ఫలితాలు చూస్తున్నామని వెల్లడించారు. అడవు ల పునరుద్ధరణ, పచ్చదనం పెంపు కోసం ప్రభుత్వం సంకల్పించిన తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి అన్ని వర్గాల మద్దతు లభిం చడంతో అద్భుతమైన ఫలితాలను చూస్తున్నామని తెలిపారు. హైదరా బాద్ లాంటి కాంక్రీట్ జంగిల్లో కూడా ఊహించలేనంత పచ్చదనం పెరగడంతో అంతర్జాతీయ ఉద్యానవన ఉత్పత్తిదారుల సంఘం అం దించే వరల్ గ్రీన్సిటీ అవార్డు-2002 దక్కిందని గుర్తుచేశారు. అభి వృద్ధి ఎంత సాధించినా, సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా, ప్రకృతి పరిరక్షణ మన ప్రాథమిక ధ్యేయమని స్పష్టంచేశారు. పర్యావరణపరం గా తగిన రక్షణ చర్యలు చేపట్టని ఫలితంగా గ్లోబల్ వార్మింగ్ దుష్ప్రభావాన్ని చూస్తున్నామని పేర్కొన్నారు. మనతోపాటు భవిష్యత్ తరాలు కూడా పుడమిపై జీవించే హక్కును కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని తెలిపారు.

ఈ దిశగా అటవీశాఖ చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని చెప్పారు. హరిత తెలంగాణ కోసం లక్షిత పచ్చదనం 33శాతం సాధిం చేదాకా కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. అటవీ రక్షణ కోసం కార్యదీక్షతో పనిచేసిన అధికారులు, సిబ్బంది 22 మంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని, వారి అంకితభావం మనందరి కీ స్ఫూర్తిదాయమని పేర్కొన్నారు.

సెప్టెంబర్ 17.. తెలంగాణ జాతీయ సమైక్యతా దినం

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): తెలంగాణ జాతీయ సమైక్యతా దినంగా- సెప్టెంబర్ 17న జరుపనున్నట్లు సీఎం కేసీఆర్ వెల్లడించారు. భారత యూనియన్లో హైదరాబాద్ స్టేట్ కలిసిన సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ జాతీయ సమైక్యతా దినంగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించే ఈ వేడుకల్లో సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. అదేవిధంగా.. జిల్లా కేంద్రాల్లో కూడా అదే రోజు ఉదయం 9 గంటలకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ చీఫ్‌విప్‌ల, విప్‌ల జాతీయ జెండాలను ఎగురవేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ సువిశాల భారతదేశంలో అంతర్భాగంగా మారింది. రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందింది. అందుకే ఈ సందర్భంగా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాం. అయితే.. సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నిన్న ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించాలని, పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భారత సమాఖ్యలో విలీనమైన 17న జాతీయ సమైక్యత దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుపుకుంటున్నారన్న కేటీఆర్, ఆ రోజును ఘనంగా ఎక్కడికి అక్కడ సంబురంగా నిర్వహించుకోవాలన్నారు మంత్రి కేటీఆర్.

గద్వాల ఎమ్మెల్యేకు ఊరట..

(మొదటిపేజీ తరువాయి)

హైకోర్టు తీర్పుపై కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంను ఆశ్రయించారు. ఈ క్రమంలో సోమవారం సుప్రీం కోర్టులో బండ్ల పిటిషన్‌పై విచారణ జరిగింది. వాదనలు విన్న జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్త నేతృత్వంలోని ధర్మాసనం.. తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తూ తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది.

ఏం జరిగిందంటే.. అఫిడవిట్లో తప్పుడు వివరాలు సమర్పించారంటూ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎన్నికపై హైకోర్టులో డీకే అరుణ పిటిషన్ దాఖలు చేశారు. అయితే.. బ్యాంకు ఖాతాల వివరాలు చెప్పకపోవడం తన తప్పని అంగీకర

సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించేది లేదు

- బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి
- పట్టణంలో స్టాలిన్ దిష్టిబొమ్మ దహనం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: సనాతన ధర్మాన్ని కించపరిచే విధంగా ఎవరు మాట్లాడినా సహించేది లేదని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ సోమవారం పాత బస్టాండ్ సర్కిల్ వద్ద నిరసన తెలిపి స్టాలిన్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్.... భారత్ మాతా కీ జై.. అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా హిందూ ధర్మాన్ని కించపరుస్తూ మాట్లాడితే సహించేది లే దని మండిపడ్డారు. వేదాలకు ఆధారమైన సనాతన ధర్మాన్ని కించపరిచి మాట్లాడడం సరికాదన్నారు. రాజ్యాంగ పదవిలోని వ్యక్తి శ్రీరాముడు, శ్రీ కృష్ణుడికి వ్యతిరేకంగా మాట్లడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిం చారు. హిందువులం శ్రీరాముడి వారసులమని చెప్పుకునే కొందరు కు హానా లౌకికవాదులు స్టాలిన్

మాటలను ఎందుకు ఖండించడం లేదని వారు నిలదీశారు. హిందువులందరూ ఐకమత్యంగా ఉండి ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. హిందూ సమాజానికి ఎవరు అండగా ఉంటున్నారో ప్రజలు గుర్తించాలన్నారు. ఇకనైనా హిందూ సమాజం మేల్కొని సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడు తూ కుట్రలు పన్నుతున్న వారిని తరిమికొట్టాలని శ్రీకాంత్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పత్రి శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్‌రావు, లక్కిరెడ్డి తిరుమల, తొడుపునూరి వెంకటేశం, కొత్తపల్లి వేణుగోపాల్, నాగిరెడ్డి విజయపాల్‌ఎరడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, శంకర్, వీరాచారి, వేణుగోపాల్, నరేష్, యాదన్‌రావు, కృష్ణ, పద్మ, సుగుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం అందించాలి

- ఛలో హైదరాబాద్‌కు తరలిన ఆశ వర్కర్లు

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, వారికి కనీస వేతనం రూ.18 వేలు అందించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో హెల్త్ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నాకు ఆశ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని, కానీ ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే సప్లై చేయాలని, కనీస వేతనం రూ.18 వేలు అందించాలని డిమాండ్ చేశారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, ఆశాలకు సంబంధం లేని అదనపు పనులను రద్దు చేయాలని, 2021లో ఆరు నెలలు పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, ఆశా వర్కర్‌లు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, భాగ్యలక్ష్మి, భారతి, శ్యామల, శోభ, చంద్రకళ, సంతోష, అనిత, లత, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలి

- మైనర్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు
- గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి

గజ్వేల్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి అన్నారు. సోమవారం రోజున గజ్వేల్ పట్టణంలోని గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ తిరుపతి మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, మైనర్ డ్రైవింగ్ చేసినట్లయితే అట్టి వారితోపాటు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలు అవగాహన లేకుండా డ్రైవింగ్ చేసినట్లయితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, కావున తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. అదేవిధంగా వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించినట్లయితే సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని, అతివేగం చాలా ప్రమాదకరమన్నారు. వేగంగా వెళ్లినట్లయి

తే కేవలం 15 నిమిషాలు ముందుగా చేరుకుంటామని, కానీ ఆ పదిహేను నిమిషాలు ఇంటి నుండే ముందుగా బయల్దేరితే నెమ్మదిగా ప్రయాణిస్తూ రోడ్డు నియమాలు పాటిస్తూ అనుకున్న గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవచ్చన్నారు. టూవీలర్ నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, అదేవిధంగా ప్రతి వాహనదారుడు తమ వాహన పత్రాలను ఎల్లప్పుడూ తమ వెంట ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- సమగ్ర సర్వే నిర్వహించి అనర్హుల పేర్లు తొలగించాలి
- డబుల్ బెడ్‌రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య

గజ్వేల్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : గజ్వేల్ పట్టణంలోని అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, సమగ్రంగా సర్వే నిర్వహించాలని డబుల్ బెడ్‌రూమ్ ఆధన కమిటి కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో సమగ్రంగా సర్వే నిర్వహించి అర్హులకే డబుల్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు సుమారు మూడు గంటల పాటు బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన సర్టిఫికేట్‌లను రద్దు చేసి మొదటి ప్రాధాన్యతగా మీకే ఇస్తామని తెలిపి సమగ్రంగా సర్వే నిర్వహించకుండా సొంత ఇండ్లు, ఆస్తులు కలిగిన వారికి ప్రాధాన్యత ఇచ్చి, స్థానికంగా గుర్తింపు కార్డు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్‌ల జాబితాలో పేర్లు వచ్చాయని విమర్శించారు. 30 ఏళ్ల పైబడి అద్దెకుంటూ అన్ని రకాల అర్హత ఉన్న వారి పేర్లు జాబితాలో లేవని, డబుల్ బెడ్‌రూమ్ ఎంపికలో అవినీతి జరిగిందని విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో 5 వేల మందికి ఇండ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ పేదలందరినీ మోసం చేస్తుందన్నారు. స్థానిక అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టు తిరిగినా, ప్రజాప్రతినిధులకు పేర్లు రాసి ఇచ్చినా పట్టించుకోవడం లేదని, అన్నింటికీ ఆదర్శంగా ఉందని చెబుతున్న ప్రభుత్వం పట్టణంలోని పేదలకు, అర్హులకు ఎందుకు న్యాయం చేయడం లేదని ప్రశ్నించారు. అక్కడికి వచ్చిన వైస్ చైర్మన్ జకీయొద్దీన్ మాట్లాడుతూ అర్హులకు న్యాయం జరిగే వరకు తనవంతు ప్రయత్నం చేస్తున్నానన్నారు. మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌కు ఈ సందర్భంగా వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు నర్సింలు, పద్మ, వెంకట చారి, స్వామి, గణేష్, శివయ్య, సంపత్, మానస, లక్ష్మి, ఆయేష్, కవిత, శ్రీనివాస్, బాసయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

- నిరవధిక సమ్మె ప్రారంభించిన అంగన్‌వాడీలు
- సెంటర్ల తాళాలు పగలగొట్టడం దారుణం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని అంగన్‌వాడి టీచర్లు హెల్పర్లను క్రమబద్ధీకరించే వరకు సమ్మె కొనసాగుతుందని అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు రవి కుమార్ అన్నారు. అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం సిద్దిపేటలోని మండల కార్యాలయ సమీపంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేసి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించి తమ న్యాయమైన డిమాండ్‌లు నెరవేర్చాలన్నారు. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు.

అంగన్‌వాడి కేంద్రాల తాళాలు పగులగొట్టడం దారుణం

సమ్మెలో పాల్గొంటున్న అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు సంబంధించిన అంగన్‌వాడి కేంద్రాల తాళాలను పగలగొట్టి ఇతరులకు బాధ్యతలను అప్పగించేలా వ్యవహరించడం దౌర్జన్యమే అవుతుందని అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పద్మ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే హక్కు తమకుందని, పోరాటం చేసిన ప్రతి ఉద్యోగి తాళాలు పగలగొట్టి విధులను ఇతరుల

కు అప్పగిస్తున్నారా అని ప్రశ్నించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, హెచ్చరికలు లేకుండా తాళాలు పగులగొట్టడం చట్ట విరుద్ధమే అవుతుందని, దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సెంటర్ పరిధిలో పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన ప్రభుత్వం, సంబంధిత సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

తాళాలు పగలగొట్టిన సిబ్బంది

అంగన్‌వాడీ సమస్యలపై సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీ టీచ ర్స్ హెల్పర్స్ తమ సెంటర్లకు తాళాలు వేసుకొని వెళ్లడంతో సెంటర్ తాళా లను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధి కారులతో కలిసి పగలగొట్టారు. అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ స మ్మె చేస్తున్న చోట గ్రామస్థాయి విఓఎలకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు వారు తెలిపారు.

ఆదర్శంగా నిలుస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడు

- ఆదర్శానికే ఆదర్శం... ఆదర్శ ఉపాధ్యాయుడు

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : ఆదర్శ పాఠశాలలో టిజిటి తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న వి. నరేందర్ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా నిలిచిన విషయం విధితమే, ఉపాధ్యాయుడు తన దృష్టిని ఇతర ప్రభుత్వ పాఠశాలలపై కూడా సారించారు. మార్కుక్ మండలంలోని అంగడి కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు సుమారు రూ. 20 వేల విలువైన నాలుగు బ్రాండెడ్ ఫ్యాన్‌లు, 176 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, 35 మంది విద్యార్థులకు పెన్సిల్‌లు వితరణ చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ఆదర్శ పాఠశాలల్లో అత్యుత్తమ, నాణ్యమైన విద్య లభిస్తుందని, మంచి సౌకర్యాలు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారన్నారు. ఉన్నత అవకాశాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని, ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉదయ్ భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ దుద్దెడ రాములు, కృష్ణ, హారిక, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రుతు ప్రేమపై అపోహలొద్దు

- డిపిఓ దేవికా దేవి, పర్యావరణవేత్త డా. శాంతి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : ఋతుప్రేమపై అపోహలకు తావివ్వకుండా ఉండాలని డిపిఓ దేవికా దేవి, పర్యావరణవేత్త డా. శాంతి అన్నారు. ఋతుప్రేమ కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల, కిష్టసాగర్, మిట్టపల్లి, ఎల్లుపల్లి, బొగ్గులోని బండ, వెల్కటూరు, బక్రిచెప్యాల గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు క్లాత్ ప్యాడ్‌లు వాడడం వలన కలిగే అనర్థాల గురించి, కప్పులు వాడడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండాలని, వీటి ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవని, అపోహలకు తావివ్వకుండా నిర్భయంగా, నిరభ్యంతరంగా మెన్సువల్ కప్పులు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు తన్నీరు రేణుక శ్రీనివాస్, జయశ్రీ రమేష్ ఎంపిటిసి మమత యాదగిరి, ఉప సరపచ కె.కె. రావు, ఏఎన్ఎం పద్మ, ఏపియం చంద్రం, నాయకులు బాల్‌రంగం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెవెన్యూ డివిజన్ జేఏసి రిలే నిరాహార దీక్షలు

చేర్యాల, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. చేర్యాల పట్టణ పాత బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షను జేఏసి ఛైర్మన్ డా. రామగల్ల పరమేశ్వర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక, ఈ ప్రాంత అస్తిత్వం కోసం చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల అన్ని రాజకీయ పార్టీలు జేఏసి నాయకులు, విద్యార్థి, కార్మిక కర్షకులు, మేధావులు రెవెన్యూ డివిజన్ సాధన కోసం జరిగే రిలే నిరాహార దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పూర్మ ఆగంరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, అందె అశోక్, మంచాల చిరంజీవులు, కురారం బాల్‌నర్సయ్య, మాజీ ఎంపిపి మేడి శెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు చెవిటి లింగం, తుమ్మలపల్లి లీల సంజీవులు, ఈరి భూమయ్య, బోయిని మల్లేశం, సిద్ధిరాం భద్రయ్య, ఐత శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

మేమంతా హరీష్‌రావు వెంటే

చిన్నకోడూరు, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : సిద్దిపేట అభివృద్ధి ఐకాన్ హరీష్‌రావు వెంటే రెడ్డి సంఘం సభ్యులమంతా ఉంటామని చంద్లాపూర్ రెడ్డి సంఘ సభ్యులు తెలిపారు. గ్రామ రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంబంధించి 30 గుంటల స్థల ప్రొసీడింగ్ కాపీని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సంఘ సభ్యులకు అందజేశారు. ఏ సహాయం అడిగినా వెంటనే స్పందించే హరీష్‌రావు కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నకిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపిటిసి కాసర్ల దుర్గారెడ్డి, రాయిని రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సిఐటియు జిల్లా కోశాదికారి జి. భాస్కర్
- నేటి నుండి అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

తొగుట, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్న డిమాండ్‌తో తొగుట మండల కేంద్రంలో అంగన్ వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రాంభించినట్లు సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాసకర్, అంగన్‌వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పద్మలు తెలిపారు. తొగుట ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అంగన్ వాడీలు దీక్షకు దిగగా వారికి మద్దతుగా సంఘీభావం తెలిపన అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంకుశంగా అంగన్‌వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి అంగన్‌వాడి సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారని, ఇలాంటి సంఘటనలకు బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిరంకుశ విధానాలను మానుకోకుంటే రాబోయే రోజుల్లో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీలను పర్మినెంట్ చేసి వారి న్యాయపరమైన డిమాండ్‌లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే విఆర్‌ఏ, గ్రామపంచాయతీ సెక్రటరీలను, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి ఆర్డినెన్స ప్రభుత్వంలో విలీనం చేశారని, అదేవిధంగా అంగన్‌వాడి ఉద్యోగులను సైతం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్. లక్ష్మి, ఉద్యోగులు అనిత, మాధవి, వసంత, వీణ, జ్యోతి, శ్యామల, స్వప్న, కనకలక్ష్మి, కవిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జ్యోతిబాపూలే అవార్డుకు ఎంపికైన రాజ్ కుమార్

- అక్టోబర్ 15వ తేదీ దేశ రాజధాని ఢిల్లీలో అందజేత

తాండూర్ ,సెప్టెంబర్ 11, మనం న్యూస్: మహాత్మ జ్యోతిబా పూలే జాతీయ అవార్డు- 2023 సంవత్సరమునకు గాను తాండూరు పట్టణానికి చెందిన జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. ఈ అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ నల్ల రాధాకృష్ణ ,అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరా బాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాల యంలో అందజేశారు ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లా డుతూ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు, అందులో భాగంగా గత 30 సంవత్సరాలకు పైగా విద్యార్థి దశ నుండి నేటి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సంక్షేమం కోసం వారి అభివృద్ధి ఆకాంక్షించి నిరంతరం పోరాడుతూ ఎన్నో ఉద్యమాలను తీసుకొని అధికారులను ప్రభుత్వాన్ని ఎదిరించి విద్యార్థుల కులవృత్తుల పక్షాన నిలబడి పోరాడుతున్న రాజ్ కుమార్ ను ప్రతిష్టాత్మమైన మహాత్మ జ్యోతిబా పూలే జాతీయ అవార్డుకు సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిందని అన్నారు అక్టోబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా జ్యోతిబాపూలే జాతీయ అవార్డును రాజ్ కుమార్‌కు అంద జేయనున్నట్లు తెలియజేశారు. ఆల్ ఇండియా లోనే 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్కు హాజరవుతారని తెలియజేశారు. ఈ అవార్డు ఆహ్వానపత్ర కార్యక్రమంలో బహుజన సాహితి అకాడమీ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణతోపాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నా వెంట నడిచిన వారిని తప్పకుండా ఆదుకుంటా తగిన గుర్తింపునిస్తా

- వ్యవసాయ మార్కెట్ కమిటీ ఘనపూర్ స్టేషన్ నందు రైతు, ఎడ్ల బండి ఆవిష్కరణ, రైతు విశ్రాంతి భవన్ శంకుస్థాపన
- స్టేషన్ ఘణపూర్ శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య

స్టేషన్గన్పూర్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : వ్యవసాయ మార్కెట్ కమిటీ ఘనపూర్ స్టేషన్ నందు రైతు, ఎడ్ల బండి ఆవిష్కరణ, రైతు విశ్రాంతి భవన్ శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే రాజయ్య. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ 47 లక్షల ముప్పై వేలతో వ్యవసాయ మార్కెట్ అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామని రైతు బండి ఎడ్ల ను ప్రారంభించామని అదేవిధంగా మార్కెట్కు వచ్చే రైతుల కోసం అదనంగా భవనం నిర్మించాలని ఉద్దేశంతోటి 41 లక్షల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన తెలిపారు ఈరోజు నాతో ఉన్నవారు ఇప్పటికీ ఇలాగే కాపాడుకుంటానని నా ఇంటికొచ్చే వారికి ఆపద సంపద ఉన్నా పని చేసి పెడతానని వారన్నారు మార్కెట్ యార్డ్లో షాపింగ్ కాంప్లెక్స్ మరియు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు రానున్న రోజుల్లో మార్కెట్ మరింత అభివద్ధి పరిచేందుకు నా వంతు కషి చేస్తానన్నారు ఇప్పటికీ పదివేల మెట్లు టన్నుల గోదాము నిర్మించామని జఫర్గడ్లో మరొక మరొక ఆరు నెలల వరకు సంస్థ గత ఎన్నికలు వస్తాయని ఆ ఎన్నికలలో కూడా నాతో పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపుని ఇచ్చి వారిని కాపాడుకుంటానని అన్నారుగోదాం నిర్మించామని చైర్మన్ గుజ్జరి రాజు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కార్యదర్శి జన్ను బాస్కర్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జడ్.పి.టి.సి స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి జఫర్గడ్ చిల్పూరు ఘనపూర్ ఎంపీపీలు కందుల రేఖాగట్టయ్య రడపాక సుదర్శన్ గారు స్టేషన్ ఘణపూర్ సర్పంచ్ తాటికొండ సురేష్, జిల్లా మార్కెటింగ్ అదికారి బిల్లం నరేంద్ర, డిఈఈ ఎల్లేష్ పాలకవర్గ సభ్యులు చల్లా చందర్ రెడ్డి, బత్తుల రాజన్ బాబు, రంగు హరీష్, తాటికాయల వరూణ్, పెంతల రాజ్ కుమార్, శ్యాంసుందర్, చిగురు సరిత జొన్నల సోమేశ్వర్, అయిత సుప్రియ మరియు మార్కెట్ పరిదిలోని ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- ఏబీ తండా పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

పర్వతగిరి, సెప్టెంబరు 11, మనం న్యూస్ : గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఏబీ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రమీల గోపీ పేర్కొన్నారు.సోమవారం మండలంలోని ఏబీ తండా గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న కొత్త గ్రామ పంచాయతీ భవనానికి సర్పంచ్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలన్న మహాత్ముడి కలలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రాజీ లేకుండా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లునావత్ కమల పంతులు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్, పర్వతగిరి ఎంపిటిసి మాడుగుల రాజు,మండల రైతు బంధు కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, గ్రామ పంచాయతీ భవన స్థల దాత గుగులోత్ పద్మ కిషన్ నాయక్, దౌలత్ నగర్ గ్రామ సర్పంచ్ కొల్లూరు వెంకటేశ్వర్లు, గోరు గుట్ట తండా గ్రామ సర్పంచ్ వెంకన్న, ఏబీ తండా ఉపసర్పంచ్ శ్యామల వెంకట్రాంరెడ్డి, గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భద్రు నాయక్, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఏంపిఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, ఏఈ పిఆర్ కవిత,పంచాయితీ సెక్రటరీ కీర్తి సునీల్ కుమార్, వార్డ్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

టైల్స్ మార్బుల్ గ్రానైట్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

స్టేషన్గన్పూర్, సెప్టెంబరు 11, మనం న్యూస్ : స్టేషన్గన్పూర్ టైల్స్ అండ్ మార్బుల్ నియోజకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుకమిటీ గౌరవ అధ్యక్షులుగా బొజ్జరాజు అధ్యక్షుడిగా గైని రాజు ఉపాధ్యక్షులుగా మునిగేల రామన్న కార్ ఈదునూరి సమ్మయ్య ప్రధాన కార్యదర్శిగా సముద్రాల రాజు కార్యదర్శిగా స్వామి కోశాధికారిగా ముక్కెర రాజు సలహాల దారుణంగా షాన్ పాషా యండి ఆఫీస్ బాసిరి మని రాజు కార్యవర్గ సభ్యులుగా రఘునాథపల్లి ఇన్చార్జి దామెర రాజు జఫర్గడ్ ఇన్చార్జి కలకోట దినేష్ చిలుకూరు ఇంచార్జ్ బట్ట మేకల సురేష్ పేరేరు ఇంచార్జ్ లింగాల గన్పూర్ ఇన్చార్జి కేమిడి రాజు ధర్మసాగర్ ఇన్చార్జ్ ధార రాజు బేలేరు ఇన్చార్జ్ మారుపాక జంపులు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బొజ్జ రాజు మాట్లాడుతూ కలిసికట్టుగా ఐక్యంగా సమస్యల సాధన కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలంగాణ ప్రభుత్వానికి తప్పకుండా ఈ యొక్క వర్గంలో ఇండ్లు మరియు వివిధ ప్రభుత్వ పథకాల అందించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం వద్ధులైన వారికి పింఛన్ సౌకర్యం అందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మేస్త్రీలు అందరూ పాల్గొన్నారు

గృహలక్ష్మి దరఖాస్తుదారులకు రూ.5 లక్షలు మంజూరు చేయాలి

- అర్హులైన దళితులకు దళిత బంధు ఇవ్వలేదు
- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి

పరకాల, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : గహలక్ష్మి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి గహలక్ష్మి పథకం కింద ఐదు లక్షలు ఇవ్వాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మరెడ్డిని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి ఎటువంటి అభివద్ధి పనులు చేసిందో ప్రజలకు తెలిపాలని డిమాండ్ చేశారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలను కొకొండ గ్రామంలో యువకులు దళిత బంధు, గహలక్ష్మి రాలేదని నిలదీశారని అలాంటి నిలదీతలు పరకాల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో జరుగుతాయని హెచ్చరించారు. 119 నియోజకవర్గాల్లో మొదటిగా ఓడిపోయేది పరకాల నియోజకవర్గం అని అన్నారు. గహలక్ష్మికి 12,500 కోట్లు బడ్జెట్ కేటాయించి తొమ్మిది సంవత్సరాలైనా ఇప్పటివరకు ఎంతమందికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కట్టించారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద రెండు లక్షల 50 వేలు ఇస్తుందని వాటిలో తెలంగాణ ప్రభుత్వం 50000 కలిపి మూడు లక్షలు ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వకపోవడం విడ్డూరమని అన్నారు. దళిత బంధు 1,30,000 కోట్ల దళిత బంధుకు బడ్జెట్ కేటాయించి ఇప్పటివరకు 1100 మందికి మాత్రమే ఇచ్చి దాపాలుగా ఇస్తామంటే 50 సంవత్సరాలు కేసీఆర్ పాలనలో ప్రజలు ఉండాలని కేసీఆర్ కోరుకుంటున్నాడని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ కు రోజులు దగ్గరపడ్డాయని రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని అన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలకు ఏం న్యాయం చేశాడో ప్రజలందరూ ప్రశ్నిస్తున్నారని, అనుచరులు తప్ప ప్రజలకు ఎటువంటి పథకాలు అందించాని ఏకైక ఎమ్మెల్యే అంటే ధర్మరెడ్డి అని అన్నారు. ఆయన వేల ఎకరాల భూములు కొనుక్కొని బాగుపడ్డాడని, ప్రజలకు ఎటువంటి పథకాలు ఇవ్వకుండా వచ్చిన పథకాలలో తన అనుచరులకే ఇస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడంతోనే జర్నలిస్టులకు 240 గజాల ఇంటి స్థలం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజ భద్రయ్య, సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి, దుబాసి వెంకటస్వామి, పట్టణ సోషల్ మీడియా కో కన్వీనర్ మొలుగూరి సాయి తరుణ్, బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్,ఎస్టి మోర్చా పట్టణ అధ్యక్షులు పాలకుర్తి ప్రతాప్, కానుగుల గోపీనాథ్,తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏసిపి

లింగాల ఘనపురం, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సోమవారం ఏసిపి శ్రీనివాస్ రావు సందర్శించి రికార్డులు, పరిసరాలు, క్రైమ్ వాహనాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్కు వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని అన్నారు. శాంతి భద్రతలకు అసౌకర్యాలు కలవకుండా విధులు నిర్వహించి, ప్రజలకు న్యాయం కలిగేలా చూడాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై భోగం ప్రవీణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్లకు ఈనెల 16 చివరి తేదీ

- ప్రిన్సిపాల్ టీ.శరత్ కుమార్

నర్మెట్ట, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు ఈనెల 16 చివరి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలని ప్రిన్సిపాల్ శరత్ కుమార్ సోమవారం తెలిపారు కళాశాలలో విశాలమైన గదులు ఆటస్థలం విశేష అనుభవం కలిగిన అధ్యాపక బందం బోధనతో నర్మట ఆదర్శ కళాశాల అద్భుతమైన ఫలితాలు సాధిస్తుంద ని ఉచిత పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు యూనిఫామ్ హాస్టల్ వసతి ఉంటుందని తెలుపుతూ విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 96765 98411 సంప్రదించాలన్నారు.

గంటూరుపల్లి గ్రామానికి స్వచ్ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 అవార్డు

హసన్పర్తి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : హసన్పర్తి మండలంలోని గంటూరుపల్లి గ్రామానికి స్వచ్ సర్వేక్షన్ గ్రామీణ 20 23 అవార్డును రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ చేతుల మీదుగా సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ మల్లారెడ్డి ఉత్తమ అవార్డు అందుకున్నారు. మండలంలోనె స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 20 23 అవార్డు గంటూరుపల్లి గ్రామానికి రావడం సంతోషించదగ్గ విషయం. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ మల్లారెడ్డి మాట్లాడుతూ స్వచ్ సర్వేక్షన్ గ్రామీణ 20 23 అవార్డు తమ గ్రామానికి రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు తమ గ్రామానికి రావడానికి సహకరించిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు, గ్రామ ప్రజలకు, సిబ్బందికి, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సమిష్టితో ,ఈజీఎస్ నిధులు, అధికారుల సమన్వయంతో స్వచ్ఛ గ్రామంగా రూపొందిందని తెలిపారు. గ్రామంలో ఎక్కడ చెత్తాచెదారం దోమల బెడద లేకుండ నివారణ కోసం చర్యలు చేపట్టినందుకు అవార్డు రావడం గర్వంగా. ఉందని సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ మల్లారెడ్డి అన్నారు. గ్రామ ప్రజలు తనపై నమ్మకంతొ తనను సర్పంచ్గా గెలిపించినందుకు గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివద్ధికి నిత్యం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ పసునూరు దయాకర్,జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ బాబు ,డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్రావు, జిల్లాకలెక్టర్ సిక్త పట్నాయక్, ఎంపీపీ కేత పాకసునీత రాజు, జడ్పిటిసి రేణు కుంట్ల సునీత ప్రసాద్, మండల అభివద్ధి అధికారి రామక్రిష్ణ, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి రజిని,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సాకరాశికుంట ఇకపై హనుమాన్ నగర్

- నామకరణ కార్యక్రమానికి హాజరై అభివద్ధి కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నరేందర్

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సాకరాశికుంట పేరు మారుస్తూ హనుమాన్ నగర్గా నామకరణంగా రూపొందించుకుంటున్న సందర్భంగా అభివృద్ధి కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ నామకరణ కార్యక్రమానికి హాజరై అభివద్ధి కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాకరాశికుంట ప్రాంతాన్ని హనుమాన్ నగర్ గా మార్చడం పట్ల ఎమ్మెల్యే నరేందర్ శుభాకాంక్షలు తెలిపారు. హనుమాన్ నగర్ వరద ముంపుకు గురి కాకుండా చర్యలు చేపట్టడం జరిగిందని డ్రైనేజి పనులు త్వరిగతిన పూర్తి చేసి రాబోవు వర్షాకాలం లోపు ఈ ప్రాంతాన్ని గొప్పగా మార్చుతానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. డివిజన్లలోని అభివద్ధికి భారీగా నిధులు కేటాయించడం జరిగిందని అభివద్ధిలో వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ముందు ఉంచుతున్నామని రాబోవు రోజుల్లో కంపెనీలు ఏర్పాటు చేసి మన బిడ్డలకు ఉపాధి దొరికేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. హనుమాన్ నగర్ అభివద్ధి కమిటీ కమ్యూనిటీ హాల్కు 10 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధికి తాను సహకరిస్తానని రాబోవు ఎన్నికల్లో తనకు అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సిద్ధం రాజు, ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ పెద్దలు హాజరయ్యారు

మృతురాలి కుటుంబానికి మేమున్నాం

- 20 వేల నగదు 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించిన గ్రామీణ వైద్యుల బృందం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామపంచాయతీ పరిధిలో పొన్నాల ఎల్లమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ గత 20 రోజుల క్రితం మరణించారు, వారి కుటుంబానికి గ్రామంలో ఉన్నటువంటి డాక్టర్ కత్తి స్వామి గౌడ్ గ్రామీణ వైద్యులు ఆధ్వర్యంలో ఫోన్పే ద్వారా విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి 20 వేల రూపాయలను సోమవారం రోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాలి శ్రీనివాస్, అలవాల శ్రీనివాస్, అబ్బదాసి సాగర్,మేడి అన్వేష్ గౌడ్ బొక్కల శంకర్,జాటోతు యాకుబ్, ముక్క సమ్మయ్య, మేడి అన్వేష్ కుమార్, చిలురి కరుణాకర్, చినురి వెంకట్ నర్సు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

బొల్లికుంటలో పర్యటించిన ఎమ్మెల్యే, ఎంపి

- గ్రామంలో రూ.2 కోట్ల 44 లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులు ప్రారంభం
- రూ 70 లక్షలతో మహిళ భవనం, మాల కమ్యూనిటీ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన

వరంగల్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17 వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట, రామకష్ణపురం, ముస్కులపల్లి గ్రామాలలో సోమవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎంపి పసునూరి దయాకర్ పర్యటించారు. గ్రామంలో పలు కాలనీలలో కాలినడకన తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రూ 2 కోట్ల 44 లక్షలతో గ్రామంలో పూర్తిచేసిన సీసీ రోడ్లు, సైడు కాల్వల ప్రారంభం, రూ 70 లక్షలతో మహిళ భవనం, మాల కమ్యూనిటీ భవనం నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఏడాది మార్చిలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 157 మంది రైతులకు గాను రూ 24 లక్షల 60 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే, ఎంపి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టి పారదర్శకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చెరవేయాలన్నారు. గత 10 సంవత్సరాల క్రితం తెలంగాణలో ఉన్న పరిస్థితులు ఇప్పుడున్న పరిస్థితులను ప్రజలంతా గమనించాలన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కషి చేసే బిఆర్ఎస్ ప్రభుత్వం వెంట సిఎం కేసీఆర్ వెంట నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడి పనులను పరిశీలించిన సెక్టరియల్ ఆఫీసర్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సెక్టోరి యల్ ఆఫీసర్ సుధీర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా మన ఊరు మన బడి పనులను పరివేక్షించి, తగు సూచనలు చేశారు. పాఠ శాలలో వివిధ తరగతుల్లో ఫేస్ రికగ్నిషన్ఐడి రిజిస్ట్రేషన్ల తీరుతె న్నులనుపరిశీలించారు. మధ్యాహ్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పర్యవేక్షించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉమారాణి తో పాటు ఉపాధ్యాయులు, సంతోష్ కుమార్, ఉదయ్ కు మార్ రవి కుమార్, సుందర్, కే మాధవి, టి మురళి, ఓ కష్ణ, పిఈటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

క్వాలిటీ కంట్రోల్ కార్యాలయాలను ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే

వరంగల్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల పంచాయితి ఇంజనీరింగ్ విభాగం చిఫ్ ఇంజనీరింగ్ టెరిటోరియల్, సూపరింటెండెంటెంట్ ఇంజనీరింగ్ క్వాలిటీ కంట్రోల్ కార్యాలయాలను రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈ సీతారాములు, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్త ప ట్నాయక్, జెడ్పీ చైర్మన్ సుధీర్ కు మార్, పంచాయితీ రాజ్ ఎస్ఈ రఘువీర రెడ్డి, ఈ ఈశంకరయ్య, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటింటా పోషణ సంబరాలు - పోషణకు ఐదు సూత్రాలు

- ప్రతి తల్లికి బిడ్డకు సరైన పోషణతో పాటు మంచి ఆరోగ్యం ఉండాలి
- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వికారాబాద్, సెప్టెంబర్ 11, మనం ప్రతినిధి : మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసం సందర్భంగా ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో పోషకాహారము అందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పోషణ మాసంపై ఇంటింటా పోషణ సంబరాలు - పోషణకు ఐదు సూత్రాలు అను పోస్టర్‌ను సంబంధిత శాఖ అధికారులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల రోజుల పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి సరైన పోషణ, పోషకాహారము, త్రాగునీరు, పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ప్రతి ఇళ్ళు, బడి, పల్లె, పట్టణం సరైన పోషణ నినాదాలతో మారుమ్రోగేలా చెయ్యాలని, జన చైత్యన్యం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని ప్రతి తల్లికి బిడ్డకు సరైన పోషణతో పాటు మంచి ఆరోగ్యం ఉండాలని అన్నారు. గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి కాన్పులు అయ్యేవరకు పర్యవేక్షణ సాగిస్తూ పౌష్టికాహారం అందజేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కేతావత్ లలితా కుమారి మాట్లాడుతూ, పోషణ మాసం సెప్టెంబర్ మొదటి వారం నుంచి నెలాఖరు వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 5 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో (కొడంగల్, మర్పల్లి, పరిగి, తాండూరు, వికారాబాద్) నందు 1107 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని మొత్తం ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గర్భిణీలు:7007, బాలింతలు:3896, జీరో టు మూడు సంవత్సరాల పిల్లలు:34586, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల సంఖ్య:21596 లబ్ధి పొందుతున్నారని 'పోషణ్ అభియాన్' కార్యక్రమం ద్వారా మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని. రక్తహీనతను నివారించడానికి ఇనుము అధికంగా ఉండే ఆహారాన్ని అంటే పప్పులు, ఆకుపచ్చ పాలకూర, పండ్లు, పాలు, పెరుగు, పన్నీర్ మరియు మాంసాహారులైతే గుడ్లు, మాంసం మరియు చేపలు తినాలని, నిమ్మకాయ, ఉసిరికాయ, జామకాయ మరియు ఇతర పుల్లటి పదార్థాలను తీసుకోవటం వల్ల శరీరంలోకి ఇనుము బాగా వస్తుందని, విరోచనాలను నివారించడానికి వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటిలో పరిశుభ్రత, ఆహారంలో పరిశుభ్రత పాటించాలని, సురక్షితమైన తాగునీరు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైన్ కలెక్టర్ నారాయన్ అమిత్, డిఆర్డిఓ కృష్ణన్, డిపిఓ తరుణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభానికి జిల్లా రైతులు

వికారాబాద్, సెప్టెంబర్ 11, మనం ప్రతినిధి : ఈనెల 16న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోబోతున్నందున, జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులను తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ముందుగా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా జిల్లాకు దాదాపు 5 లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభ కార్యక్రమానికి జిల్లాకు 134 బస్సులు కేటాయించడం జరిగిందని, ఇట్టి బస్సుల ద్వారా నాలుగు నియోజకవర్గాల నుండి రైతులను పెద్ద ఎత్తున కార్యక్రమానికి సురక్షితంగా తరలించి, తిరిగి తీసుకురావాల్సిన పూర్తి బాధ్యత వ్యవసాయ శాఖ చేపట్టాలన్నారు. ప్రాజెక్టు ద్వారా విడుదల చేసిన కృష్ణా జలాలను కలశాలలో తీసుకువచ్చి మరుసటి రోజు దేవాలయాలలోని విగ్రహాలను నీటితో కడగడం జరుగుతుందన్నారు. అలాగే ఈనెల 15న జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలను వేర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నందున ప్రోటోకాల్ ప్రకారంగా ముఖ్య అతిథులు అందరినీ ఆహ్వానించాలని, అలాగే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈరోజు వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి 177 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రేని కలెక్టర్ నారాయణ అమిత్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ శాఖలో ప్రమాద బీమా ప్రజలకు దీమా

- ఎంపీపీ బాలేశ్వర గుప్తా

యాలాల్, సెప్టెంబర్ 11. మనం న్యూస్ : అతితక్కువ ప్రీమియంతో పది లక్షల ప్రమాద బీమా పాలసీని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. సోమవారం యాలాల మండల కేంద్రంలో పోస్టల్ శాఖ ఏర్పాటు చేసిన ప్రమాద బీమా పాలసీ, బీమా పాలసీలపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పోస్ట్ ఆఫీస్‌లోను బీమా పాలసీలు అందుబాటులో ఉన్నాయన్నారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో టాటా జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. యాలాల మండల కేంద్రంలో ఉన్న ఫోర్ వీలర్ లైసెన్స్ కలిగి ఆటో, కార్లు నడుపుకునే ప్రతి ఒక్కరికి తానే డబ్బులు చెల్లించి పాలసీని అందిస్తున్నానన్నారు. ఫోర్ వీలర్ డ్రైవింగ్ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏడాదికి రూ.399 ప్రీమియం చెల్లిస్తే రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా లభిస్తుందని, అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి లక్ష వరకు ఇన్సూరెన్స్ వస్తుందని ధవఖాన వైద్య ఖర్చులకు బీమా పాలసీ ఉపయోగపడుతుందని అన్నారు. పోస్టల్ శాఖ,టాటా జనరల్ ఇన్సూరెన్స్ సౌజన్యంతో తీసుకొచ్చిన ప్రమాద బీమా పాలసీని గ్రామీణ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెడ్ పోస్ట్ ఆఫీస్ లతోపాటు, గ్రామీణ పోస్ట్ ఆఫీస్‌లో కూడా ప్రమాద బీమా పాలసీని తీసుకోవచ్చని తెలిపారు. అతి తక్కువ రూ.399 ప్రీమియంతో ప్రమాద బీమా రూ.10 లక్షల రూపాయలు ఇచ్చేది ఒక పోస్ట్ ఆఫీస్ ద్వారా టాటా జనరల్ ఇన్సూరెన్స్ ద్వారానే వస్తుందని ప్రజలందరూ దీనిని సద్వినియేగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ సూరజ్ సింగ్ రాజ్ వార్, ఐపిబి మేనేజర్ క్రాంతి, యాలాల ఎస్పిఎం ఫిరోజ్ బాబా, తాండూరు సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ రాములు,తపల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ నుండి లక్ష్మీ ప్రసన్నకు టికెట్ కేటాయించాలి

- ఎంపీ టికెట్ సుధీర్ రెడ్డి కి ఇవ్వాలి
- లేనిపక్షాలో పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేస్తాం
- ఎల్బీనగర్ బిఆర్ఎస్ నాయకుల అల్టిమేటఓ
- కన్నీటి పర్యంతమైన హస్తినాపురం గిరిజన కార్పొరేటర్ సుజాత నాయక్

ఎల్బీనగర్, సెప్టెంబర్ 11. (మనం న్యూస్) : మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని చూస్తున్న తరుణంలో ఎల్బీనగర్ నుండి లక్ష్మీ ప్రసన్నకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ముద్దగొని రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నుండి 2014 2018 లో ఎమ్మెల్యేగా పోటీ చేశానని కొన్ని కారణాలవల్ల ఓటమి పాలయానని ప్రస్తుతం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎల్బీనగర్ నియోజకవర్గం లో అధికార పార్టీల నుండి కాకుండా ప్రజల నుండి పూర్తి గా వ్యతిరేకత ఉన్నదని అధిష్టానం త్వరలో జరగబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డికి బీఫామ్ ఇచ్చినట్లయితే ఓడిపోవడం ఖాయమని ఎల్బీనగర్ నియోజకవర్గఇన్చార్జి ముద్ద గొని రామ్మోహన్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గంలో చేసింది అభివృద్ధి శూన్యమని అతను పార్టీలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో గ్రూపులు ఏర్పాటు చేసి ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ఉద్యమం నాటి నుండి పనిచేసిన వారిని పక్కకు పెట్టి వారిపై భౌతిక దాడులు చేయిస్తున్నాడని రామ్మోహన్ గౌడ్ సుధీర్ రెడ్డి పై అగ్రహం వ్యక్తం చేశారు ఇలాంటి వ్యక్తిని రాబోయే ఎన్నికల్లో మేము ఎలా గెలిపిస్తామని ఒకసారి అధిష్టానం పునరాలోచించి సుధీర్ రెడ్డికి ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి బి ఫామ్ ఇయ్యకుండా లక్ష్మీ ప్రసన్నకు అవకాశం కల్పించాలని అధిష్టానని కోరారు బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వజీర్ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గంలో ఒక నియంతలా వ్యవహరిస్తూ నాయకులను కార్యకర్తలను ఇబ్బందికి గురి చేస్తున్నాడని ఇలాంటి వ్యక్తికి ఎల్బీనగర్ నుండి అవకాశం కల్పించకుండా బీసీ మహిళ అయిన టువంటి లక్ష్మి ప్రసన్నను రాష్ట్ర అధిష్టానం ఎల్బీనగర్ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించాలని ఈ విషయంలో కేటీఆర్ కేసీఆర్ కాళ్లు మొక్కి పాదాభివందనం చేయడానికి మేము సిద్ధంగాగా ఉన్నామని ప్రకాష్ గౌడ్ వెల్లడించారు ఎల్బీనగర్‌లో బిసిలు అధికంగా ఉన్నారని ఈ విషయం పట్ల రాష్ట్ర అధిష్టానం ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు రమణారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నాయకులను టార్గెట్ చేసి వారిపై భౌతికంగా దాడులు చేస్తూ కేసులు పెట్టిస్తున్న ఇలాంటి నాయకుని మేము ఎల్బీనగర్లో ఎలా ప్రచారం చేసి గెలిపించాలని ఆయన ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ నుండి అధికారం కోసం ఆస్తులు కాపాడుకోవడం కోసం బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నాడని రమణారెడ్డి ఆరోపించారు జిన్నారపు విట్టల్ రెడ్డి మాట్లాడుతూ మా డివిజన్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమి లేదని మా కాలనీలలో నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే కనిపిస్తాయని అభివృద్ధి విషయంలో పలుమార్లు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దగ్గరికి వెళ్లి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఎన్నోసార్లు లిఖితపూర్వకంగా దరఖాస్తులు చేసుకున్న ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నా డివిజన్లో చేపట్టలేదని ఇది ఇలా ఉండగా నా కిందిస్థాయి కార్యకర్తలను నాపై ఉసిగొల్పుతూ మమ్ములను ఇబ్బందుల గురి చేస్తున్నాడని ఇలాంటి వ్యక్తికి మేము ఏ విధంగా మద్దతు ఇవ్వాలి అన్నారు. హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో గెలిచి కేటీఆర్ పిలుపు మేరకు అధికార పార్టీలో చేరినప్పటికీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నన్ను పక్కన పెట్టి అభివృద్ధి కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ కు ప్రాధాన్యత ఇస్తూ నన్ను ఇబ్బందులు గురిచేస్తున్నాడని విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ సుజాత నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు ఒక గిరిజన మహిళ కార్పొరేటర్ అయిన నేను నాపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు చేపడుతూ డివిజన్లో ఇబ్బందిలకు గురి చేస్తున్నాడని ఆమె కంటతడి పెట్టారు ఈ విలేకరుల సమావేశంలో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి యాదయ్య గౌడ్ మల్లేష్ గౌడ్ జానీ యాది ముదిరాజ్ కత్తుల రాంబాబు వెంకటకృష్ణ బింగి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పోరాట పటిమ ఉంటేనే ఇండ్లు వస్తాయి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 11. (మనం న్యూస్) : ప్రజల్లో పోరాట పటిమ ఉంటేనే అనుకున్నది సాధిస్తారు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పిలుపునిచ్చారు. నాగోల్ డివిజన్ పరిధిలోని నాంచారమ్మ బస్తీలో స్థానికులకే మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఎరుకల సంగం అధ్యక్షుడు జగన్నాథం గంగయ్య ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన దీక్ష కు మద్దతు తెలిపారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు పేదల భూముల కోసం పోరాటం చేసింది కమ్యూనిస్టులు కాదా అని కొనియాడారు. గత రెండు వారాలుగా దీక్ష లు చేస్తున్న కూడా అధికార యంత్రాంగం,ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరం అయిన విషయం అన్నారు.స్థానికులు చేస్తున్న దీక్షకు మద్దతు లభించేదాక పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాది రెడ్డి, బాత రాజు నర్సింహ, హేమలత, సుధాకర్, నాగయ్య, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో హస్తినాపురం

- అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- జక్కిడి ప్రభాకర్ రెడ్డి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 11. (మనం న్యూస్) : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్లో ప్రతి కాలనీలో చూసిన సమస్యలే రాజ్యమేలుతున్నాయని అధికార పార్టీ ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదని ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్కడి ప్రభాకర్ రెడ్డి అన్నారు సోమవారం హస్తినాపురం డివిజన్లోని అంబేద్కర్ విగ్రహం నుండి షిరిడి సాయి నగర్ డిఆర్డిఎల్ కాలనీ అగ్రికల్చర్ కాలనీ వెంకటేశ్వర కాలనీ ఇంద్రప్రస్థ కాలనీ తుల్జా భవాని నగర్ బాలాజీ నగర్ వెంకటరమణ కాలనీ భూపేష్ గుప్తా నగర్ నందనవనం వరకు జక్కడి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లతో పాదయాత్ర చేపట్టారు ఈ సందర్భంగా జక్కడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి తన అనుచరులు మాత్రం ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు సాగర్ ఎంక్లేవ్ నుండి ఈదులకంటి రామ్ రెడ్డి గార్డెన్స్ వరకు డ్రైనేజీ సమస్య ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్న పట్టించుకోవడంలో ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమైనారని ఆయన ఆరోపించారు హస్తినాపురం డివిజన్లో గంజాయి విక్రయిస్తున్న యువకులు సంఖ్య అధికంగా ఉండడంతో మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గంజాయి విక్రదారులపై కఠినంగా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైనారని ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు తేలికపాటి వర్షాలు పడిన హస్తినాపురం డివిజన్లో పలు కాలనీలు వరద ముప్పుకు గురవుతున్న పరిస్థితి దాపురించిందని అధికార మదంతో ఉన్న సుధీర్ రెడ్డి ఈ వరద ముప్పు కాలనీలు కనిపించడం లేదని ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు ఈ కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు భీమిలి రామకృష్ణారెడ్డి గణేష్ రెడ్డి మెరుగు రమేష్ రెడ్డి హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహ సతీష్ గౌడ్ ఎస్ఎస్ఎల్ కార్యదర్శి మహేష్ షాకీర్ బ్రహ్మ రెడ్డి శేఖర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిరాం రెడ్డి మహిళా నాయకులు కవిత లతా గౌడ్ మైనార్టీ నాయకులు మక్షుత్ అక్రమ్ పాల్గొన్నారు

నిరుపేద క్రిస్టియన్ అమ్మాయి వివాహానికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

ఎల్బీనగర్, సెప్టెంబర్ 11. (మనం న్యూస్) : మెదక్ జిల్లా, నార్సింగ్, తూప్రాన్ గ్రామానికి చెందిన నిరుపేద క్రిస్టియన్ అమ్మాయి రాణి-దానియేలు కూతురు అరుణోదయ వివాహం కోసం నాగోల్ లోని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసానికి వచ్చి కలిసారు. ఈ సందర్భంగా వారికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల ఫౌండేషన్ కో-చైర్ పర్సన్ ఉప్పల స్వప్న శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేశారు. అదేవిధంగా కరీంనగర్‌కు చెందిన పేద విద్యార్థి మోడెం విశాల్ శివ శివాని కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతుండగా పేద విద్యార్థి చదువు కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం నుండి రూ.10 వేల స్కాలర్షిప్ శ్రీనివాస్ గుప్తా స్వప్నలు అందజేసారు. ఈ కార్యక్రమంలో పెళ్లికూతురు, తల్లి రాణి కుటుంబ సభ్యులు, సాయిసంతోష్ తదితరులు ఉన్నారు.

మండల డిప్యూటీ తహసీల్దార్‌గా విజయేందర్

తాండూర్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : తాండూరు మండలం డిప్యూటీ తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన విజయేందర్ నిస్వేరో ఇంటర్నేషనల్ నాయకులు సోమ వారం తన ఛాంబర్‌లో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతారం విజయేందర్, శివ, గోవింద్, మహేందర్, సుధాకర్, సాయి ప్రసాద్, జుంటుపల్లి వెంకట్, మరియు గుంత బాస్ పల్లి సర్పంచ్ జగదీష్ ఉన్నారు.

తాండూరు ప్రజల సుభీక్షం కోసం

- వైభవంగా మృత్యుంజయ మహాయాగం
- ఎమ్మెల్యే నివాసంలో రుద్రాభిషేకం
- భజన సమాప్తి ముగింపులో పూజలు
- పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరు, సెప్టెంబర్ 11 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో నిర్వహించిన మృత్యుంజయ మహాయాగం వైభవంగా జరిగింది. గత 60 రోజులుగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం భజన సమాప్తి సందర్భంగా నివాసంలో రుద్రాభిషేకం, మృత్యుంజయ మహాయాగంను నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, తలిప్రమోదిని రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పండితుల మంత్రోచ్చరణలతో పైలెట్ రోహిత్ రెడ్డి నివాసం మార్మోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గతంలో తాండూరు ప్రజల సుభీక్షం కోసం రాజశ్యామల, అతిరుద్ర యాగాలు నిర్వహించడం జరిగిందన్నారు. హోమం, యాగాలతో అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, ఎమ్మెల్యే తండ్రి విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

తాండూరు/వికారాబాద్, సెప్టెంబర్ 11. మనం న్యూస్ : సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ కోరారు. ఈరోజు వికారాబాద్ పట్టణంలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన చర్యల విషయమై మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, వైద్య అధికారులతో చైర్ పర్సన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వర్షాకాలంలో వీధులలో అక్కడక్కడ వర్షపు నీరు నిలవడంతో దోమలు ఇతర కీటకాలు చేరి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి మున్సిపల్ అధికారులు ఎక్కడ కూడా వర్షపు నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే పట్టణ ప్రజలు సైతం మీమీ ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ కూడా నీరు నిలవకుండా తన జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మెడికల్ ఆఫీసర్ నిఖిల్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మొహీనుద్దీన్, జవాన్లు, మెడికల్ సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా 2వరోజు ముత్యాలమ్మ జాతర

- ముత్యాలమ్మతల్లి- మద్దిరావమ్మతల్లి- అంకమ్మతల్లి పూజలు
- ప్రత్యేక ఆకర్షణగా ప్రభబండ్లు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే ముత్యాలమ్మజాతర రెండవ రోజు సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. చిన్న ముత్యాలమ్మతల్లి- మద్దిరావమ్మతల్లి-అంకమ్మతల్లి లను పట్టువస్త్రాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా స్థానిక బొడ్రాయి సమీపంలో కొబ్బరికాయలు కొట్టి జాతరను ప్రారంభించారు. డప్పుల నృత్యాలతో, సాంప్రదాయ పద్ధతిలో పట్టణంలోని ప్రముఖులు, రైతులు యువకులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా దర్శించుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి తీర్థప్రసాదాలు, మొక్కులు చెల్లించారు. రంగురంగుల కాగితాలతో, పట్టుచీరలతో ఏర్పాటు చేసుకున్న ప్రభలను అందంగా తీర్చిదిద్ది, విద్యుత్‌దీపాలతో అలంకరించి డీజే నృత్య ప్రదర్శనతో అత్యంత ఉత్సాహంగా ముత్యాలమ్మ దేవాలయం చుట్టూ ప్రభబండ్లను తిప్పారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు. ముత్యాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని సోమవారం ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మున్సిపల్ గెల్లి అర్చనరవి దంపతులు, వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్స్, నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, అటూరి హరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు తండు సైదారత్నం, గుండా రమేష్, వేముల నర్సయ్య, కంచర్ల అరవిందరెడ్డి, తండు ప్రసాద్, దొడ్డా నర్సింహరావు, పానుగుపాటి అశోక్, అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక బందోబస్త్. రెండవ రోజు ముత్యాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకునే భక్తులకు, ఆలయం చుట్టు ప్రదర్శనలు చేసే ప్రభబండ్లకు ఎటువంటి అటకం కాలగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు తీసుకున్నారు.

టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

సూర్యాపేట, సెప్టెంబర్ 11, మనం ప్రతినిధి: ఈ నెల 15 నుండి జిల్లాలో నిర్వహించే టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం టెట్ పరీక్ష నిర్వాహణ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లాలోని పేపర్ (1) సూర్యాపేటలో 30, కోదాడ 1, మొత్తం 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 7200 మంది సూర్యాపేట, కోదాడ 197 మంది మొత్తం 7397 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. పేపర్(2) పరీక్షకు సూర్యాపేటలో 28, కోదాడలో 1, మొత్తం 29 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం అభ్యర్థులు 6664 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసున్నారని తెలిపారు. ఉదయం పేపర్ (1) 09:30 నుండి 12:00 వరకు, మద్యాహ్నం పేపర్(2) 02:30 నుండి 05:00 గంటలకు వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు, నిరంతర విద్యుత్, త్రాగునీరు, ఎఎన్ఎమ్‌లతో మెడికల్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని, కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను తప్పక అమలు చేయాలని ఆదేశించారు. 31 మంది చీఫ్ సూపరిండెంట్లు, 123 మంది హాల్ సూపరిండెంట్లు, 309 మంది ఇన్విజిలేటర్స్‌లను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్‌లు ప్రియాంక, వెంకటరెడ్డి, ఎఎస్పీ నాగేశ్వర్రావు, డీఈఓ ఆశోక్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ తప్పనిసరి

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: ఈ నెల 15 నుండి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో క్రయ విక్రయాలు జరిగనున్నట్లు మార్కెట్ కార్యదర్శి ఫసియోద్దిన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ నామ్ పద్ధతిలో రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చే ఉత్పత్తులను అమ్ముకునేందుకు వచ్చే సమయంలోనే ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్‌ఖాత పుస్తకం జిరాక్స్‌తో రావాలని తెలిపారు. రైతులకు చెల్లించే డబ్బు సరాసరి బ్యాంక్ ఖాతలో జమఅయ్యే విధంగా ఆన్ లైన్ చేయబడుతున్నట్లు పేర్కొన్నారు.

గుంటలను పూడ్చడానికి రూ.10వేలు సహాయం

తిరుమలగిరి, సెప్టెంబర్ 11, మనం న్యూస్: పట్టణంలోని 5 వ వార్డు జంగాల కాలనీలో మెయిన్ బజార్ వర్షంతో గుంటలు ఏర్పడి ఇబ్బందులు పడుతున్న తీరు దృష్టిలో పెట్టుకుని, గుంటలను తత్కాలికంగా పూడ్చడానికి మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని సొంతంగా రూ. 10 వేలను కాలనీ వాసులకు సోమవారం అందజేశారు.

11 నుండి 17 వరకు సాయుధ పోరాట ఉత్సవాలు

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: ఈ నెల 11 నుండి 17వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ధర్మబిక్షం భవన్ నుండి కామ్రేడ్ ధర్మబిక్షం విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణలో భూ మి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విమూక్తి కోసం సాగిన విరోచిత పోరాటమే సాయుధపోరాటమని, నాటి పోరాటంలో దాదాపు 4 500 మందిప్రాణ త్యాగాలు చేశారని, సూమారు 10వేల ఎకరాల భూమిని పంచిపెట్టారని పేర్కొన్నారు. నేటి తరాల విద్యార్థులకు పాఠ్యాపుస్తకాలలో సాయుధపోరాట చరిత్రను చేర్చాలని, వారి ఆశయ సాధనకోసం ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మేకల శ్రీనివాస్, లత్తు, ఆశోక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంతో సమస్యలు త్వరితగతిన పరిష్కారం

సూర్యాపేట, సెప్టెంబర్ 11, మనం ప్రతినిధి: ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చే ధరఖాస్తుదారులకు త్వరితగతిన సమస్య పరిష్కారమవుతుందని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం పోలీస్ గ్రీవెన్స్‌డే సందర్భంగా పోలీస్ కార్యాలయంలో ప్రజలనుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ. పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరిండంలో బాధితులకు న్యాయం చేయడం దీనికి వేగంగా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. అలాగే చట్ట వ్యతిరేకంగావ్యవహరిస్తు శాంతి భద్రత ల పరిస్థితులకు భంగం కల్గించే వారిపట్ల, మహిళలపై జరిగే వేధింపుల విష యంలో కఠినంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. నేటి గ్రీవెన్స్ డే కార్యక్రమానికి 14 పిర్యాధులు అందినట్లు పేర్కొన్నారు.

సత్వరమే ఆర్జీలను పరిష్కరించాలి

సూర్యాపేట, సెప్టెంబర్ 11, మనం ప్రతినిధి: ప్రతి సోమవారం జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ధరఖాస్తులను అధికారులు అర్హత మేర సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డేలో భాగంగా ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లాలలోని మండలాల, గ్రామాల పరిధిలో పరిష్కారం కానీ సమస్యలను ప్రజలు సోమవారం నిర్వహించే ప్రజావాణికి తీసుకువస్తారని, ఆ సమస్యలను సంబంధిత జిల్లా అధికారులు వాటి అర్హత మేర పరిష్కారం చూపాలని సూచించారు. ప్రతి నెల ప్రజావాణి ధరఖాస్తులపై రివ్యూ మీటింగ్ నిర్వహించి ఎన్ని సమస్యలకు పరిష్కారం చేశామనేది కూడా చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువగా భూ సమస్యలకు సంబంధించే ధరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి భూ సమస్యలు 36, ఇతర శాఖల సంబంధించి 3, మొత్తం 39 ఆర్జీలు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు ప్రియాంక, వెంకటరెడ్డి, డిఆర్‌డిఎ పిడి కిరణ్, ఎఎస్పీ నాగేశ్వర్రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవి సూపర్‌మార్కెట్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 11, మనంన్యూస్: పట్టణంలోని కోదాడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి సూపర్‌మార్కెట్ ను సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అమ్మాలని యాజమాన్యాన్ని కోరారు. దినదినాభివృద్ధి చెందుతున్న హుజూర్‌నగర్ పట్టణంలో సూపర్‌మార్కెట్లు, షాపింగ్‌మాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి సూపర్‌మార్కెట్ యాజమాన్యం రాచమడుగు వెంకటేశ్వర్లు, రాచమడుగు రాఘవయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, వినియోగదారులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సంక్షేమ పథకాల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

- గద్దరు అన్న యాదిలో సభకు యువత కదం తొక్కాలి

నడిగూడెం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): అక్టోబర్01న కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే గద్దరు అన్న యాదిలో సంస్మరణ సభకు యువత కదం తొక్కాలని ఓయూ జేఏసీ నాయకులు కందుల మధు పిలుపునిచ్చారు. సోమవారం నడిగూడెంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం తొలదశ నుండి మలిదశ వరకు జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాల్లో 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమ కారులను గుర్తించిన రాజకీయపక్షాలకే భవిష్యత్తులో తమ మద్దతు ఉటుందని వెల్లడించారు. ప్రజా సంఘాలు ఉద్యమ కారులను గుర్తించే రాజకీయ పక్షాలు అక్టోబర్1న జరగబోయే గద్దర్ అన్న యాదిలో సభలో భాగస్వాములు కావాలన్నారు. అమరుడుఐన నడిగూడెం విద్యార్థి నాయకుడు కనకరాజు తెలంగాణ ఉద్యమంలో తమతో పోరాటం చేశాడని ఆయన పోరాటానికి చిహ్నంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఓయూ అధ్యక్షులు ఎన్ఎం శ్రీకాంత్‌యాదవ్, మండల కోఆర్డినేటర్లు మోసిన్, మురళి, వినోద్, రావినాయక్, వీరబాబు, నవీన్, గోపి, సాయి, గోపి, క్రాంతికుమార్, సాయి పలువురు ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): రైతులకు అందుబాటులో యూరియా లబిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని గ్రోమోర్, భవ్యశ్రీ ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. జిల్లాలో యూరియా కొరత లేదన్నారు. మంగళవారం మండలానికి 100టన్నుల యూరియా వ స్తుందని కాలావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆ యన వెంట మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి, రైతులు తదిత రులు పాల్గొన్నారు.

బొల్లంపల్లిలో అంగన్‌వాడీ ఆయా పోస్టును భర్తీ చేయాలి

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా పోసును భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కేసాని రాహుల్ అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరారు.

కార్పోరేట్ల కంపెనీలకు లక్షల కోట్లుమాఫీ

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ల కంపెనీలకు లక్షల కోట్లు రుణాలను మాఫి చేస్తు, రైతులకు మాత్రం రుణాలను మాఫీ చేయడంలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధిక ధరలు- నిరుద్యోగాన్ని వ్యతిరేకిస్తు పార్టీ కార్యాలయం నుండి శంకర్ విలాస్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రోజుకురోజు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో గోరంత తగ్గించి ప్రజలను మోసం చేయాలని ప్రయత్నం నడుస్తుందని ఆరోపించారు. దేశాన్ని తాకట్టు పెట్టే పనిలో మోడీ ప్రభుత్వం ఉందని, అన్ని ప్రభుత్వ ఆస్తులను అమ్మి దేశభక్తి చెప్పడం దొంగదొంగా అన్నట్లు ఉందన్నారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో కాలం నడిపిస్తున్నారని, నిత్యవసర ధరలను రాష్ట్రప్రభుత్వం తగ్గించకుండా కాలం వెళ్లదీస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని, పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నెమ్మది వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, మట్టి పెల్లి సైదులు, చెరుకు ఏక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కేసిఆర్‌ది

తుంగతుర్తి, సెప్టెంబర్ 11, మనం న్యూస్: అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సొసైటిలో రుణమాఫి పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... 517 మంది రైతులకు గాను రూ. 1,68 కోట్లు పంపిణి చేసినట్లు, మిగిలిన 252 మంది రైతులకు త్వరలో పంపిణి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోడైరెక్టర్ యాదగిరి, రవీందర్‌రెడ్డి, పెండెం యాదగిరి, సిఈఓ వెంకటేశ్వర్లు తదితరలు పాల్గొన్నారు.

వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం

తిరుమలగిరి, సెప్టెంబర్ 11, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రం ఏర్పాటు కాకముందు సిఎం కేసిఆర్ ముందుచూపుగా విద్య, వైద్య, వ్యవసాయరంగాలను తీర్చిదిద్దాలనే ఒకప్రణాళి రూపొందించారని, అందులో భాగంగానే మనఊరు, మనబడి ద్వారా రూ. 8వేల కోట్లను కేటాయించి, దశలవారిగా పాఠశాలలో మౌళిక వసతులను కల్పించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో 1002 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్‌దేనని, అదేవిధంగా వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్, పంటపెట్టుబడి బీమా కల్పించాలని, గ్రామాలలో మెరుగైన వైద్యం కోసం పల్లె దవఖానాలను తీసుకువచ్చి పేదలకు వైద్యం అందేలా సర్కార్ చర్యలు చేపట్టడం తెలిసిందేనని అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్ములస్నేహలత, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతురాజు రజిని, నాయకులు రఘునందన్‌రెడ్డి, ఎమ్మార్వో రమణారెడ్డి, ఎంఈఓ శాంతయ్య, ఎంపిఓ మారయ్య, యాకయ్య, సురేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చెట్ల పొదల్లో ఆడ శిశువు

ఆత్మకూర్ (ఎస్), సెప్టెంబర్ 11, (మనం న్యూస్): మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో చెట్ల పొదల్లో ఆడ శిశువు సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి వదిలేసి పోయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు గాయాలతో ఉన్న శిశువును సూర్యాపేట హాస్పటల్‌కు వైద్య నిమిత్తం తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

తిమ్మాపూర్ మండల సర్వసభ్య సమావేశం

తిమ్మాపూర్, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): తిమ్మాపూర్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృ ద్ధిపై చర్చించి, తక్షణ ఆర్థిక సహాయం కింద నిధుల ప్రొసీడింగ్ పత్రాల ను ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులకు అందజేశారు. అ నంతరం రసమయి మాట్లా డుతూ జాతీయ స్థాయిలో ఉత్తమ మం డలంగా ప్రతిష్టాత్మక అవార్డు గెలుపొందిన సందర్భంగా ఎంపిపి వనిత తో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలకు అభినందనలు తె లిపారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ సారధ్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యే యంగా కృషి చేస్తూ, గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూ మ్ ఇండ్లు, నివేశన స్థలాల పంపిణీ, గృహలక్ష్మి, రైతుబంధు, రైతు బీ మా, కళ్యాణ లక్ష్మి, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, దళిత, బి సి, మైనార్టీ బందు, వంటి అనేక సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి గ్రామీ ణ ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే విధంగా కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో అన్ని సంక్షేమ పథకాలను గ్రామాల లోని అర్హులైన ల బ్ధిదారులందరికీ అందించే విధంగా కృషి చేస్తానని, ఈ సంక్షేమ పథకాల పంపిణీ నిరంతర ప్రక్రియ అని దశల వారిగా వంద శాతం పూర్తి చేస్తా

మ ని హామీ ఇచ్చారు. గ్రామాలలో అసంపూర్తిగా మిగిలిపోయిన అభి వృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించా రు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బోయిని కొమురయ్య, ఎంపీటీ సీల ఫోరం అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి, మన్నెంపల్లి సర్పంచ్ మేడి అం జయ్యలు మాట్లాడు తూ మానకొండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగా లలో అభివృద్ధి పరిచిన ఎమ్మెల్యే రసమయికి ధన్యవాదాలు తెలిపారు. మరింత అభివృద్ధికై ఆరాటపడుతున్న ఎమ్మెల్యే రసమయిని ప్రజాక్షేత్రం లో మళ్లీ మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటా మని ప్రజాప్రతిని ధులు హామీ ఇచ్చారు. మన్నెంపెల్లి సర్పంచ్ మేడి అంజయ్య మాట్లాడు తూ గ్రామాలలో గతంలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లును చెల్లించే విధంగా కృషి చేయాలని కోరారు. దీనిపై వెంటనే రసమయి స్పందిస్తూ పెండింగ్ బిల్లుల విషయమై సీఎం కేసీఆర్ తో చర్చించినట్లు, త్వరలోనే బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనం తరం ఆయా శాఖల సంబంధిత అధికారులు అభివృద్ధి పనులపై నివే దికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎల్. వీరా రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, తహసిల్దార్ కే. కనకయ్య, సర్పంచులు బోయిని కొమరయ్య, రావుల రమేష్, మేడి అంజయ్య, దుంద్ర నీల మ్మ-రాజయ్య, జక్కాని శ్రీవాణి-రవీందర్, రెడ్డి త్రివేణి-తిరుపతి రెడ్డి, మాదాడి భారతి-నరసింహా రెడ్డి, ఉమారాణి, ఎంపీటీసీలు కొత్త తిరుప తిరెడ్డి, పద్మ లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, త దితరులు పాల్గొన్నారు.

షీటీం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు

కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): ఆసి ఫాబాద్ డివిజన్ షీటీం ఆధ్వర్యంలో రెబ్బెన మండలం తుంగెడ జి ల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం ఇంచార్జి సునీత మాట్లాడుతూబాలికలు ఫేస్‌బుక్, వాట్సాప్, ఇ న్‌స్టాగ్రామ్ వంటి వాటిలో ఎవరు కూడా వ్యక్తిగత ఫొటోలు సమాచా రం ఉంచవద్దని సూచించారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఆప్స్ ద్వా రానే మోసగాళ్లు వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి ఫొటోలు మా ర్ఫిం గ్ చేసి బాలికలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఈ నేపథ్యంలో జాగ్ర త్తగా వ్యవహరించాలని తెలిపారు. మనుషుల అక్రమ రవాణా, చట్ట వ్యతిరేకంగా దత్తత తీసుకోవడం, బాల్యవివాహాలు, కాలపరిమితి వి దించి అక్రమంగా సేవలు పొందడం శ్రమ దోపిడి, వ్యవస్థీకృత బిక్షా టన వంటి సమచారాన్ని పోలీసులకు అందించాలని తెలిపారు. ఆపద సమయాలలో పోలీసుల సహాయం పొందుటకు డయల్ 100 విధా నాన్ని విద్యార్థులకు తెలియజేశారు. బాల్య దశలోని పిల్లలను చట్ట వ్య తిరేకమైన కార్యక్రమాలలో చేర్చినట్లైతే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలు, విద్యార్థి నిలు వేధింపులకు గురైన సమయంలో వెంటనే షీ టీం నెంబర్ 871 26 70564 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ , షీ టీం సభ్యులు శ్రీలత, స్వప్న, పా ఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్
- ఘనంగా అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): అ టవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయం ఆవరణలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతి లో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్ సంస్మరణా ర్థం ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తున్నా రని తెలిపారు. అటవీ అధికారులు తమ ప్రాణాలను లెక్కచేయకుం డా కలప స్మగర్లు, తీవ్ర వాదులతో పోరాటం చేసి, వారు చేసిన దా డులలో ప్రాణాలు కోల్పోయిన అటవీశాఖ అమరవీరుల ఆత్మకు శాం తి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి సేవలను గుర్తు చేశారు. ఇప్ప టివరకు 3 దశాబ్దాలలో దాదాపు 30 మంది అటవీ అధికారులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అధికమంది కలప స్మగ్లింగ్ కాంట్రాక్టర్ల చేతిలో అమరులైననూ కొందరు వన్యప్రాణుల బారి నుంచి, మరికొందరు నక్సలైట్ల దాడులతో ప్రాణాలు వదిలారని తెలిపారు. ఏది ఏమైనా అడవుల సంరక్షణ తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. సిబ్బంది వారిని ఆదర్శంగా తీసుకొని ముం దుకు సాగాలన్నారు. అడవుల సంరక్షణ లో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రేంజ్అధి కారి అప్పలకొండ, కార్యాలయ సిబ్బంది కీర్తిపాల్, జిల్లా, డివిజన్ కు చెందిన అటవి శాఖ సిబ్బంది, ఆసిఫాబాద్ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీవాణి

శంకరపట్నం, సెప్టెంబర్ 11 , (మనం న్యూస్): శంకరపట్నం ఎంపిడివోగా ఎన్.శ్రీవాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపిడివో మహమ్మద్ బషీరుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.

బిఆర్ఎస్‌లో చేరిన తొగరు మల్లారెడ్డి

కొత్తపల్లి, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): మొగ్దంపురు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు తొగురు మల్లారెడ్డి సోమవారం మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మీ సేవా కార్యాలయంలో మంత్రి గంగుల ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిప్పర్తి లక్షమయ్య, మేయర్ సునీల్ రావు, ముగ్దంపూర్ సర్పంచ్ జక్కం నర్సయ్య, ఎంపిటిసి సభ్యులు అంజిరెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ శ్యాంసుందర్ రెడ్డి, దుర్మేడ్ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ గౌడ్, నగునూరు సర్పంచ్ ఉప్పుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బిసి కులాలు సంఘటితంగా పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు
- మంచిర్యాలలో బిసి రాజ్యాధికార సాధన దీక్ష దివస్

మంచిర్యాల, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): బిసి కులాలన్ని ఏకమై సంఘటితంగా పోరాడితేనే రాజ్యాధికారం వస్తుందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు అన్నారు. మంచిర్యాలలో సోమవారం బిసి రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివాస్ రిలే నిరాహార దీక్షకుఆయన ముఖ్య అతిథిగా హాజరై సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తరపున బిసిలకే టికెట్ ఇవ్వాలని కెసిఆర్, కెటిఆర్‌లకు విజ్ఞప్తి చేసారు. ఇప్పటికైనా బిసిలు మోసపోవద్దని తమకు టికెట్లు ఇవ్వాలని పోరాటం సాగించాలన్నారు. ఈ దఫా అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ సారి కేసిఆర్ వెనుకబడిన కులాలైన పద్మశాలి, ముదిరాజ్, యాదవ, పెర్క కులాలకు టికెట్లు కేటాయించలేదని, ముగ్గురు గౌడ కులస్తులకు, ఇంకా మున్నూరు కాపు వారికి ఇచ్చారని తెలిపారు. ఇక ఆయన చేసిన సామాజిక న్యాయం ఎక్కడుందని ప్రశ్నించారు. ఈ నియోజవర్గంలో ఏకులం వారైనా సరే బిసికి టికెట్ ఇస్తే తన భూమిని విక్రయించైనా సరే ఎన్నికల ఖర్చు కోసం 3 కోట్ల రూపాయల సహాయం చేస్తానని ప్రకాష్‌రావు సభాముఖంగా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి, ములాయం సింగ్ యాదవ్, అఖిలేష్ యాదవ్‌లు, బీహార్ లో నితీష్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్ లు వెనుకబడిన కులాల వారు కాదా..? రాజ్యాన్ని ఏలలేదా అని ప్రశ్నించారు. బిసిలు కాకుండాఇక్కడ ప్రేమ్ సాగర్ రావు, దివాకేర్ రావు లలో ఎవరు గెలిచినా ఒకటే

సామాజికవర్గం అని అన్నారు. మిగిలిన నాయకులు, ఆశావహులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇక్కడ నిలబడే బిసి అభ్యర్థిగా ఎవరికీ టికెట్ వచ్చినా కలసి కట్టుగా ఉండాలని తీర్మా నించారు. ఈ నియోజక వర్గం లో పద్మశాలి, గౌడ, పెరిక, మున్నురు కాపు, ముదిరాజ్ కులాల నాయకులు ఒకతాటి పైకి రావాలన్నారు. ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు బిసి లకు టికెట్ ఇయ్యకపోతే ఉద్యమించక తప్పదని, తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. డాక్టర్ చుంచు లక్ష్మణ్ అధ్వర్యంలో జరిగిన బిసి రాజ్యాధికార సాధన దీక్ష దివాస్ రిలే నిరాహార దీక్ష సభలో బిసి కుల సంఘాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కలసి పాల్గొన్నారు. సిపిఐ, బిజెపి, సిపిఎం, బిఎస్పీ, ఆమ్ ఆద్మీ పార్టీలతో పాటు విశ్వబ్రాహ్మణులు, ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల యాజమాన్యాలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో ఎంఎల్ఏ అశావహ అభ్యర్థి గాజుల ముకేష్ గౌడ్, డాక్టర్ రమణ, నీటి శ్రీని వాస్, రాపోలు విష్ణు వర్ధన్, రఘునందన్, ఉదారి చంద్ర మోహన్ గౌడ్, బియ్యాల సత్తయ్య,ఇస్మాయిల్ ,జాగృతి అధ్యక్షుడు శ్రీనివాస్, ఐక్య వేదిక అధ్యక్షుడు రంగు రాజేశం, భవన నిర్మాణ సంఘం పడాల రామన్న, న్యాయవాది కర్రె లచ్చన్న, కటిక సంఘం అధ్యక్షుడు సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి ఆలయ రాజగోపురానికి రసమయి ప్రత్యేక పూజలు

శంకరపట్నం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): శంకరపట్నం మం డలం కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి దేవస్థానం రాజగోపురం నిర్మా ణం సందర్భంగా సోమవారం శాసనసభ్యులు రసమయి బాలకిషన్ ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లిం గంపల్లి శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మలహాల్ రావు, ఎంపిపి ఉ మ్మెత్తల సరోజన, కొత్తగట్టు సర్పంచ్ కిషన్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండ ల అధ్యక్షులు గంట మహిపాల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి గంగుల అవినీతి, అక్రమాలకు చెక్ పెట్టేందుకే ఎన్నికల బరిలో ఉంటా

- బిజెపి రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): కరీంనగర్ అ సెంబ్లీ పరిధిలోని దీర్ఘకాలంగా నెలకొన్న ప్రజా సమస్యలపై పూర్తి అవగా హ నతో అనేక పోరాటాలు చేయడమే కాకుండా జిల్లా మంత్రి గంగుల కమలాకర్ చేస్తున్న అవినీతి, అక్రమాలకు చెక్ పెట్టాలని కార్యకర్తలు, ప్ర జలు కోరుకుంటున్నారని, వారి అభిష్టం మేరకే కరీంనగర్ అసెంబ్లీ నుండి పోటీ చేయనున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి వెల డించారు. ఆదివారం కరీంనగర్ నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలతో వా హనాలలో తరలివెళ్లి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు నల్లు ఇంద్రాసేనా రెడ్డికి దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లో ఆయ న మీడియాతో మాట్లాడుతూ గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ప్ర స్తుతం మంత్రి హోదాలో కొనసాగుతున్న గంగుల కమలాకర్ అభివృద్ధి పేర అక్రమంగా కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ అండదండలతో ఇసుక, గ్రానైట్, వ్యాపారాలే కా కుండా కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ పనులలో పెద్ద ఎత్తున కమీషన్లు తీసు కుంటూ నాణ్యతలేని పనులకు ఆయన కారకులవుతున్నారన్నారు. ఇదే కాకుండా ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జాలకు పాత్రదారుడిగా, సూత్ర దారుడిగా తన అనుచరుల చేత కబ్జాలకు పాల్పడుతూ భూముల స్వాహా కు పాల్పడుతున్నాడని ఆరోపించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో విలీన మైన గ్రామాలలో నేటికి మంచినీటి సమస్య పరిష్కరించలేదని, ప్రజలు

తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అసెంబ్లీ పరిధిలోని గ్రామాలలో రై తులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకపోవడమే కాకుండా వా రికి న్యాయపరంగా రావాల్సిన పంట నష్టపరిహారం నేటికి మంత్రి గంగు ల ఇప్పించలేదని మహేందర్ రెడ్డి విమర్శించారు. అలాగే నేటికి ఆటోనగ ర్‌లో ఉన్న డంప్ యార్డ్ సమస్యను పరిష్కారం చూపకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఆనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఇలా చెప్పుకుంటే పోతే అనేక సమస్యలకు మంత్రి గంగుల కమలాకరే ప్రధాన కారకుడని ప్రజలు గుర్తించారన్నారు. తనకు అవకాశమిస్తే ఈ సమస్యలను పరిష్క రించడమే కాకుండా ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకా లను అసెంబ్లీ పరిధిలో అమలయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

- మూడు వందల మందితో కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎఎంసి చైర్మన్ నరసింహారెడ్డి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్‌కు చెందిన కరీంనగర్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డితో పాటు ఇతర పార్టీ లకు చెందిన దాదాపు మూడు వందల మంది నాయకులు, కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనా రాయణ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డితో పాటు వివిధ పార్టీల

కు చెందిన నాయకులు కాల్వ మల్లేశం, బుదారపు శ్రీనివాస్, దావు రాంరెడ్డి, కొత్త రాజిరెడ్డి, సతీష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పర్శ రాములు, చిన్న కొమురయ్య, శ్యాంసుందర్ రెడ్డి లతో పాటు దాదాపు 300 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రేవంత్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరప ల్లి రమణారెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, తిమ్మాపూర్ మాజీ సర్పం చ్ లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ బండారి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, జిల్లా అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్, గోపు మల్లారెడ్డి, యూత్ అధ్యక్షులు చెన్న బోయిన రవి, సంపత్ రెడ్డి, అజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పెరిక కార్పొరేషన్ సాధన సమితి వైస్ చైర్మన్‌గా మునీందర్

కొత్తపల్లి, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి వైస్ చైర్మన్ గా కరీంనగర్ శాన్వి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునీందర్ ను నియమిస్తున్నట్లు సమితి చైర్మన్ ముత్తినేని వీరయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా మునీందర్ మాట్లాడుతూ పెరిక కుల (పురగిరి క్షత్రియ) ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం, నిరుద్యోగ యువత, విద్యార్థుల భవిష్యత్తు కొరకు పేద వర్గాలకు ఆర్థిక సహాయం అందించేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్పొరేషన్ సాధన కొరకు తాను అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు, తనపై నమ్మకంతో పదవిని అందించిన చైర్మన్, కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధురాలు ఆత్మహత్య

లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): మండలంలోని ఎల్లారం గ్రామానికి చెందిన తులా సరోజన (80) అనే వృద్ధురాలు సోమవారం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎస్.లక్ష్మణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, మృతురాలు గత 5 సంవత్సరాల నుండి షుగర్, కాళ్ళ నొప్పులు, కాళ్ళ మంటలతో అవస్థ పడుతోందన్నారు. పలు ఆసుపత్రులలో చూపించి మందులు వాడిన రోగం తగ్గడం లేదని, గత పది రోజులుగా ఇబ్బందులు తీవ్రం కావడంతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కూతురు పారువెల్లి పుష్పలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పంచాయితీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): పట్టణంలో ని పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సోమవా రం మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పంచా యతీ రాజ్ శాఖ నుంచి మరిన్ని మెరుగైన సేవలు అందిం చడానికే పట్టణంలో కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామ న్నారు. రీ ఆర్గనైజేషన్‌లో భాగంగా పంచా యితీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో మండలాల, పట్టణ పరిధిలో ఎలాంటి సమస్యలు తలెత్తిన సంబంధిత అధికారులు అందు బాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని ఇందులో భాగంగానే పాలనలో పలు సంస్కరణలు తీసుకువచ్చినట్లు వివరించారు. కా ర్యాలయం అందుబాటులోకి రావడం వలన రైతులకు, ప్రజలకు అన్ని రకా ల సేవలు త్వరగా అందుతాయని ఆ శాభావం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ అన్నం మం గ, జడ్పీటీసీ ముత్తే సత్తయ్య, పీ ఆర్ ఎస్ ఈ వెంకట్రావ్, డిప్యూటీ ఆర్ ఈ జాదవ్ ప్రకాష్, డీ ఈ ఈ హరీష్, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఏ ఈలుశృతి, సుబ్బా రెడ్డి, విక్రమ్ రెడ్డి, జె టీ ఓ సాయఉద్దీన్‌తో పాటు జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట్ మండలాల సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, సెప్టెంబర్ 11, (మనం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శాంక ఆ యా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి లోని కా న్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీక రించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం జామాండ్లపల్లి కి చెందిన కాలసాని మంగమ్మ తన భర్త పేరుపై ఉన్న నాలుగు ఎకరాల 17 గుంటల భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయడానికి పెద్దమను షుల సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇవ్వవలసిన నగదు ను ఇవ్వకుండా తన కుమారులు మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తు న్నారని తన పేరుపై అట్టి భూమిని పట్టా కానివ్వడం లేదని తగిన న్యా యం చేసి సమస్య పరిష్కారం చేయాలని కోరారు.మహబూబాబాద్ ప ట్టణానికి చెందిన 25వ వార్డు నందమూరి నగర్ కాలనీ వాసులు కా లనీలో ఉన్న 300 గజాల గ్రీన్ ల్యాండ్ భూమి కబ్జా కాకుండా ఓపెన్ జిమ్ పార్కుకు కేటాయించి ప్రజలకు అందుబాటులో తేవాలని కోరారు. నెల్లికుదురు మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన సిద్దబో యిన గణేష్ వినికిడి లోపంతో బాధపడుతున్నానని బ్రతుకు భారంగా ఉందని ఆసరా పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ప్రజావా ణిలో వచ్చిన 128 దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈఓ రమాదేవి జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

రైతుల రుణాల మంజూరు వేగవంతం చేయాలి

రైతు రుణాల మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరం లో జరిగిన డిసిసి డిఎల్ఆర్‌సి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రుణ మాఫీ జరిగిన ఖాతాదారులకు నూతన రుణం మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మరియు బ్యాంకులు అధికారులు సమన్వయంతో పనిచేసి పంట రుణాలు మంజూరు చేయా లని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం సత్యనారాయణమూర్తి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ బాలరాజు, పి.డి డిఆర్డిఏ సన్యాసయ్య డిటిడిఓ ఎర్ర య్య డిహెచ్ఎస్ఓ సూర్యనారాయణ, డివిహెచ్ఓ సుధాకర్, పరిశ్రమల శాఖ జిఎం ఆర్బిఐ ఎజీఎం, నాబార్డ్ ఏజీఎం తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమెరాల కంట్రోల్ రూం ప్రారంభించిన కలెక్టర్

మహబూబాబాద్, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): సమీ కృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ఐడిఓ సిలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమరాల కంట్రోల్ రూంను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి కలెక్టర్ శాంక ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐడి ఓసిలోని లోపల భాగంలో 34, వెలుపల 5 జడ్పిటిజడ్ సిసి కెమరాలు ఏర్పాటు చేసినట్లు తలెఇపారు. నిరంతరం సిసి కె మరాల పర్యవేక్షణలో జిల్లా కలెక్టరేట్ భవనాల సముదాయం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రమాదేవి, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్అండ్ బి ఏఈ తానెస్వరు, సిపిఓ సుబ్బారావు,ఐడిఓసి సిసి కెమరాల ఇన్చార్జ్ వి. సురేశ్, ఇన్చార్జ్ జిల్లా భూగర్భజల అధికారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం

పెద్దవంగర, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): వాసవి క్లబ్ పెద్దవంగర ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది, సోమ వారం రోజున మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో వాసవి క్లబ్ పెద్దవంగర శాఖ అధ్యక్షులు మంచినీళ్ల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులు గా చంద్రగిరి ప్రభాకర్, శివరాత్రి అంజయ్య లకు మరియు పె ద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ముఖ్య అతిథులు ఎమ్మా ర్వో జనార్దన్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై రాజు చేతు ల మీదుగా బహుమతులను అందించి ఘనంగా సన్మానించా రు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి మాలే మోహన్ రావు, ఉపాధ్యక్షులు గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, కార్య వర్గ సభ్యులు ఇమ్మడి వెంకన్న, కమటాల వెంకన్న, మధు, శ్రీను, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సదానందం, గౌరవ అ. ధ్యక్షులు భద్రయ్య చారి, ప్రధాన కార్యదర్శి బాలాజీ, కోశా. దికారి రామ్మూర్తి, సభ్యులు రాజు, వేణు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా విధులు నిర్వర్తించాలి

● ఎస్పి జీ. చంద్రమోహన్

మహబూబాబాద్, సెప్టెంబర్ 11, (మనం ప్రతినిధి): ప్ర శాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా విధులు నిర్వహిం చాలని జిల్లా ఎస్పీ చంద్రమోహన్ అన్నారు. సోమవారంనాడు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.ఆర్ పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, మరియు హోం గార్డ్ ఆఫీసర్స్ తో ఏ ర్పాటు చేసిన దర్బార్‌లో జిల్లా ఎస్పీ జీ.చంద్రమోహన్ పాల్గొ న్నారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది యొక్క సాధక బాధ కాలు అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే అధికా రుల దృష్టికి తీసుకురావాలి అని అన్నారు.ముఖ్యంగా రాబోయే ఎన్నికలలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుం డా ప్రతిష్టాత్మకంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, ఆర్. ఐలు అనిల్,భాస్కర్,సొమ్మళ్లు,ఆర్.ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

రసాయన ఎరువులు మోతాదుకు మించి వాడరాదు

గార్ల, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): చీడ పురుగుల నియంత్రణ కు రసాయన ఎరువులు మోతాదుకుమించి వాడరాదని గార్ల మండల వ్య వసాయ అధికారి రామారావు అన్నారు. సోమవారం నాడు మండల పరి దిలోని శేరిపురం గ్రామంలో ఏఓ ఆధ్వర్యంలో వరి మిర్చి పత్తి పంటలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ రామారావు రైతుల ను ఉద్దేశించి మాట్లాడుతూ వరి పత్తి మిర్చి పంటలపై తెగుళ్ళు పురుగు లు సూక్ష్మ దాతు లోపాల గురించి పలు సూచనలు చేశారు. రసాయనిక ఎరువులు మోతాదుకుమించి వాడవద్దని పురుగులు తెగుళ్ళ నివారణకు సరియైన మందులు పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం పత్తి పూత దశలో ఉన్నందున ఈ దశలో రసం పీల్చే పురుగుల నివారణకు థయోమిథాక్సిన్ 0.5 గ్రాములు లేదా ఎసిటొమాప్రిడ్ 0.3 గ్రాములు ఒక లీటరు నీటికి 10 గ్రాముల 19:19:19తొ కలిపి పిచికారి చేయాలని సూచించారు. మిర్చి వేరుకుళ్ళు కాడ కుళ్ళు తెగుళ్ళకు కాపర్ ఆల్పక్లోరైడ్‌ను 3 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి మొక్కల మొదలు భాగంలో తడపాలని సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలకు ప్రభుత్వం పోడుభూములకు కూడా సబ్సిడీ అందిస్తున్నదని ఈ పంట రైతులకు లాభదాయకంగా ఉంటుందని రైతు లు లాభదాయక పంటలపై అవగాహన పొందాలని ఏఓ రైతులను కోరా రు. ఈ కార్యక్రమంలో ఏఇఓ ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.

జనం తిరగబడితే అరాచక శక్తులు కంటికి కనపడరు

- కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- బెదిరింపులకు ప్రజలు భయపడరు
- కమీషన్లు తీసుకునే అలవాటు లేదు
- కమీషన్లు తీసుకుంటే రాజకీయంగా చచ్చినట్లే

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11, (మనం ప్రతినిధి) : జనం ము ఖ్యంగా మహిళలు తిరగబడితే బెదిరింపులకు పాల్పడుతున్న అరాచక శక్తు లు కనుచూపుమేరలో లేకుండా పారిపోతారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నిక ల ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పే ర్కొన్నారు. సోమవారం కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు బూడిదగడ్డ ప్రాంతంలో, పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ, కొత్తగూడెంలో అరాచకం సాగిస్తున్న స్థానిక పా లకపక్ష నాయకులు, ప్రజలను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని, భయపెడుతున్నారని, కానీ ప్రజలు తిరగబడితే కంటికి కనపడకుండా పోతారని పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటే ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తామంటూ ప్రజలను బెదిరింపులకు గురి చేస్తు న్న విషయం తన దృష్టికి వచ్చిందని, ఈ అరాచకాలను ప్రజలు ఎంతో కాలం సహించరని పొంగులేటి తెలిపారు.

సంక్షేమ పథకాల డబ్బు కెసిఆర్ సంపాదించింది కాదు...

రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తున్న డబ్బు కేసీఆర్ తండ్రి కానీ కెసిఆర్ కుటుంబం గానీ సంపాదించిన డబ్బు కాదని, ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నుల నుండి వస్తున్న డబ్బేనని, కెసిఆర్ తన జేబులోంచి ఖర్చు చేస్తున్న డబ్బేమీ కాదని ఘాటుగా విమర్శించారు. ఇక కొత్తగూడెం విషయానికొస్తే ప్రతి ఒక్క పనికి కమిషన్లు వసూలు చే స్తున్న విషయం ప్రజలందరికీ తెలుసని, కమిషన్ లేకుండా బీసీ బందు, దళిత బంధు, ఇంటి పట్టాలు, పక్కా ఇండ్లు, గృహలక్ష్మి తదితర పథకాలు ఏవి అసలైన లబ్దిదారులకు అందడం లేదని పొంగులేటి ఘాటుగా విమ ర్శించారు. రాజకీయాల్లో ఉన్న ఏ నాయకుడు వారు సంపాదించిన డబ్బు లు పైసా కూడా ప్రజలకు ఇవ్వట్లేదని అవి కేవలం ప్రజల నుండి కమిషన్ల రూపంలో దండుకున్న డబ్బేనని ఘాటు విమర్శలు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సంక్షేమ పథకాల పేరు చెప్పి వసూల్ రాజాలు పెరిగి పోయారని, ఈ వసూలు సంస్కృతికి త్వరలోనే ఫుల్ స్టాప్ పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పొంగులేటి తెలిపారు.

– కమీషన్లు తీసుకుంటే రాజకీయంగా చచ్చినట్లే...

కమిషన్లు తీసుకునే అలవాటు తనకు లేదని, పథకాల పేరుతో కమి షన్లు తీసుకుంటే రాజకీయంగా చచ్చినట్లేనని పొంగులేటి వ్యాఖ్యానించా రు. తాను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా సంపాదించిన డబ్బునే తన దగ్గ రకు కష్టాలలో వచ్చే పేదలకు సాయం చేస్తానని, అదేవిధంగా ఉమ్మడి ఖ మ్మం జిల్లాలో ప్రజలను, ఆపదలో ఆదుకుంటానని పొంగులేటి స్పష్టం చే శారు. వచ్చే ఎన్నికలలో ప్రజల వద్దకు డబ్బు సంచులతో వచ్చే నాయకు లు, ఆ డబ్బు వారి చెమటోడ్చి సంపాదించింది కాదని, పథకాల కమిషన్ల పేరుతో ప్రజల నుండి పీడించి వసూలు చేసిన డబ్బేనని పొంగులేటి ఘా టుగా విమర్శించారు.

– కాంగ్రెస్ హయాంలోనే కొత్తగూడెంలో సింగరేణి స్థలాల పట్టాలు...

ఇప్పుడున్న బిఆర్ఎస్ నాయకులు చెప్పేవన్నీ అబద్ధాలేనని సింగరేణి స్థలాల్లో చిన్నచిన్న, గుడిసెలు కట్టడాలు నిర్మించుకొని జీవిస్తున్న సుమారు 15 నుండి16 వేల మందికి పట్టాలు ఇచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని పొంగులేటి చురకలు వేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూ పాయలకే మహిళలకు గ్యాస్ సిలిండర్ అందచేస్తామని, పేద ప్రజలకు వా రి సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇస్తామ ని, ఆసరా పెన్షన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి 4 వేల రూపాయలు అందచేస్తా మని, ప్రతి వ్యక్తికి ఐదు లక్షల రూపాయల ఉచిత వైద్యం అందిస్తామని, అధికారంలోకి రాగానే తక్షణమే రెండు లక్షల ఉద్యోగాలు అందజేస్తామని పొంగులేటి తెలిపారు.

ఉచిత కరెంటు ఇచ్చింది వైయస్సార్...

ఉచిత కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్న కెసిఆర్ చరిత్ర మరిచారా? మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎంగా మొట్టమొదట సంతకం చేసింది ఉచి త విద్యుత్ ఫైల్ మీదేనని, కెసిఆర్ ఒకసారి గుర్తు తెచ్చుకోవాలని పొంగు లేటి వాక్యానించారు. ప్రజలను అబద్ధపు ప్రకటనలతో మోసం చేస్తే చూ స్తూ ఊరుకోరని వచ్చే ఎన్నికలలో కెసిఆర్ కి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

జెండా దిమ్మ ధ్వంసంపై పొంగులేటి విమర్శలు..

కొత్తగూడెం మున్సిపాలిటీ రెండవ వార్డు బూడిద గడ్డలో కాంగ్రెస్ నాయకులు తాండ్ర నాగబాబు నేతృత్వంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యా లయం వద్ద నిర్మించిన జెండా దిమ్మను కొందరు కూలగొట్టడంపై పొంగు లేటి మండిపడ్డారు. చిన్న జండా దిమ్మను కూలగొట్టి కాంగ్రెస్ నే కూలగొ ట్టాం అని విర్రవీగడం, అవివేకమని అన్నారు. జండాదిమ్మను కూలగొట్టి నంతమాత్రాన, ప్రజల గుండెల్లో నుంచి తనను, కాంగ్రెస్ పార్టీను ఎవరు విడదీయలేరన్నారు. తాను ఎన్నికల కోసం కొత్తగూడెం రాలేదని తనకు పదవి ఉన్న లేకపోయినా కొత్తగూడెం వస్తూనే ఉన్నానని, తన ఇంట్లో ప్రతి శుభకార్యానికి కొత్తగూడెం ప్రజలు వచ్చి తమ దీవెనలు అంద జేశారని, అలాగే తన కుటుంబంలో ఏదైనా అశుభం జరిగితే కొత్తగూడెం ప్రజలు వచ్చి తనకు అండగా నిలబడతారని , పదవులనేవి వ్యక్తులకు ఏనాడు శాశ్వతం కాదని, డబ్బుతో మనుషులకు విలువ రాదని, కష్టాల లో ఉన్న తోటి మనుషులకు చేతనైనంత సాయం చేయడం వారికి ప్రేమను పంచడంతోనే వారి గుండెల్లో స్థానం సంపాదించుకోగలుగుతా మ్డని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, ఆళ్ళ మురళి, నాగేందర్ త్రివేది, తూము చౌదరి, తాండ్ర నాగబాబు, లింగం పిచ్చి రెడ్డి, గుడ్ల ఉమా, రావూరి వీరభద్రం, మారెడ్ల నరసింహారెడ్డి, బాల ప్రసాద్, పాసి, గుడివాడ రామ లక్ష్మణ్, గౌస్ అయూబ్, సుందర్లాల్ కోరి, నిరం జన్ రెడ్డి, దుర్గ రాశి సతీష్, మున్నా, విజయ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరవధిక సమ్మె ప్రారంభం

గార్ల, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): అంగన్వాడీ టీచర్లకు కనీ స వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యు లు కట్టెబోయిన శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమస్యల ను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జెఏసి తలపెట్టిన నిరవధిక స మ్మె పిలుపులో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్ లో తెలంగాణ అం గన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వ ర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షలను సోమవారం ప్రారంభించి మాట్లా డారు.అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూ టీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు టిటిఎఫ్ రాష్ట్ర నా యకులు యం.శివ, భోజ్య, వీరు, శ్రీను, యూటిఎఫ్ మాజీ నాయ కులు జె.నరసింహారావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు దేవి, ఆశా, రమా, ఉమా, రమణ, కౌసల్య, సుజాత తదితరులు సమ్మెకు సంఘిబావం తెలిపారు. ఈ సమ్మెలో యూనియన్ జిల్లా మండల నా యకులు నిలాదేవి, టి.పద్మ, కె.వసంత, సుజాత, క్రిష్ణ కుమారి, ఎ మ్మెల్య, విక్టోరియా, చంద్రకళ, రుక్కమ్మ,భాగ్యమ్మ,లక్ష్మి ఉన్నారు.

అరెస్టులతో పోరాటాలను ఆపలేరు

గార్ల, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): అక్రమ అరెస్టులతో తమ పోరాటాలను ఆపలేరని రాష్ట్ర ప్రభుత్వం పిరికిపంద చర్యలను మాను కొవాలని గార్ల మండల ఆశా వర్కర్లు హెచ్చరించారు. సోమవారం నాడు ఆశాల డిమాండ్లను పరిష్కరించాలని యూనియన్ నాయకుల పిలుపుమేరకు హైదరాబాద్‌లో జరిగే ఆశాల ధర్నాకు పోకుండ తెల్ల వారు జామునుండే ఆశాలను అరెస్టు చేసి నిర్బంధించడం రాష్ట్ర ప్ర భుత్వ పిరికిపంద చర్యగా వారు అభివర్ణించారు. ఇప్పటికైన ఆశాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఆశాలను అక్రమంగా అరెస్టు చేసినట్లు వారు తెలిపారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు బిజెపి సంఘీభావం

పెద్దవంగర, సెప్టెంబర్ 11; (మనం న్యూస్): అంగన్వాడీల న్యా యమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ జా యింట్ యాక్షన్ కమిటీ చేస్తున్న నిరవధిక సమ్మెకు బిజెపి రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య సంఘీభావం తెలిపారు, సోమ వారం రోజున మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగస్తులు చేస్తున్న నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా సంఘీభావం తెలిపిన పెదగాని సోమయ్య మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు 26 వేల జీతంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లిస్తుందని, కానీ తెలంగాణ రాష్ట్రంలో అది అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు, అంగ న్వాడి ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కింద ఐదు లక్షల రూ పాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు, రాబోయే అసెంబ్లీ ఎన్ని కలలో బిజెపి పార్టీ గెలవగానే అంగన్వాడీల డిమాండ్ లను అన్నిం టినీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షులు రంగు రాము, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, బి జెపి మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, బీజేవైఎం ప్రధా న కార్యదర్శి కుమార్, వరంగల్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు భిక్షం నాయక్, శివ, భాస్కర్, ముకేష్, ఆనంద్ పాల్గొన్నారు.

మండల బీజేవైఎం నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్దవంగర, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): మండలంలో బిజె పి యువజన విభాగం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిం ది. సోమవారం రోజున మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాల యంలో మండల బిజెపి యువమోర్చా అధ్యక్షులుగా కొయ్యడ ముఖే ష్ ప్రధాన కార్యదర్శులుగా అనపురం సుధీర్, కోట కుమారస్వామి లను ఎన్నుకొని నియామక పత్రాలను అందించారు, ఈ సందర్భం గా నూతన అధ్యక్షులు ముఖేష్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సిరికొండ సంపత్, బిజెపి మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రా ము, పూసాల శ్రీమన్, బొమ్మరబోయిన కుమార్ పాల్గొన్నారు.

మున్నేరు వరద బాధితులకు ప్రభుత్వం అండ

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, సెప్టెంబర్ 11, (మనం బ్యూరో): మున్నేరు వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక నయాబజార్ ప్రభుత్వ పాఠశాల అవరణంలో ఏర్పాటు చేసిన సభలో బాధితులకు రూ.1.50 కోట్ల విలువైన చెక్కులను అర్హులైన 1,718 మంది కుటుంబాలకు రెండవ రోజు మంత్రి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్నేరు ముంపు బాధితులకు నిత్యావసరాలు, గృహోపకరణాలు అందించినట్లు తెలిపారు. ఐటీసీ సహకారంతో బాధితులకు రూ. కోటితో స్టీల్ సామన్లు, పరుపులు ఇచ్చినట్లు ఆయన అన్నారు. గృహ అవసరాల కోసం వస్తువులు పంపిణి చేస్తున్నామన్నారు. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రూ. కోటి, తన కోడలు అపర్ణ తాత కంపెనీ నుండి రూ. 50 లక్షలు మొత్తం రూ.1.50 కోట్లు ముంపు బాధితుల సహాయార్థం కలెక్టర్ ఖాతాలో జమచేసినట్లు ఆయన తెలిపారు. అట్టి మొత్తాన్ని బాధితులందరికి సమానంగా పంపిణి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఎంపి బండి పార్థసారథి రెడ్డికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్నేరు వరద ముంపు కుటుంబాలు 1,718 గృహాలకు ఒక్కో కుటుంబానికి దాదాపు 15వేలు అందజేసినట్లు ఆయన అన్నారు. ఇకపై మున్నేరు పరివాహక ప్రాంతంలోని ముంపు బాధితులకు ఇక ఇబ్బందులు రావని, మున్నేరుకు ఇరువైపులా ఆర్సీసి రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం రూ. 690 కోట్లతో నిర్మించనున్న పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయని తెలిపారు. మున్నేరు పై బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి పక్కనే మారో నూతన బ్రిడ్జిని రూ.180 కోట్లతో నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ప్రసంగించారు. కార్యక్రమ అనంతరం మంత్రి, విద్యా శాఖ సమగ్ర శిక్ష అభియాన్, అలిమ్ కో ల అధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కల పిల్లలకు ఉచితంగా పరికరాల పంపిణి చేశారు. మత్యశాఖ అధ్వర్యంలో రూ.8 లక్షలతో కొనుగోలు చేసిన రెండు బోట్‌లను మంత్రి చేతుల మీదగా శాఖకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసి చైర్మన్ దోరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, కార్పొరేటర్‌లు గోవిందమ్మ, మాటేటి లక్ష్మీనాగేశ్వరరావు, నాయకులు ఆర్జేసి కృష్ణ, తోట రామారావు, పగడాల నాగరాజు, రుద్రగాని ఉపేందర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం ప్రసన్న కృష్ణ, మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ధంసలాపురంలో చెక్కులు పంపిణీ

ఖమ్మం మున్నేరు వరద ముంపుకు గురైన నిర్వాసితులకు ఖమ్మం దంసలాపురంలోని కందగట్ల ఫంక్షన్ హాల్ నందు ఆర్థిక సాయం చెక్కులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, నాయకులు ఆళ్ళ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ డివిజన్ కార్యాలయం ప్రారంభం

ఖమ్మం జెడ్పీ కార్యాలయ ప్రాంగణంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం కార్యనిర్వహక ఇంజనీర్, విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ డివిజన్ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ ఈఈ శ్రీనివాస్‌కి మంత్రి అభినందనలు తెలిపారు. జిల్లాకు మెరుగైన సేవాలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జెడ్పి సిఇఓ అప్పారావు, పంచాయతీ రాజ్ ఎస్ఈ రాంచంద్ర మౌళి, ఈఈ కెవికె శ్రీనివాస్ రావు, డిఈ కోటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బివికెలో కంప్యూటర్ శిక్షణా కేంద్రం ప్రారంభం

- శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బివికె) ఆధ్వర్యంలో ఖమ్మం సుందరయ్య భవనంలో ''వాసిరెడ్డి శేషమ్మ-మంగయ్య మెమోరియల్'' వారి సౌజన్యంతో ''కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం ప్రారంభించారు. స్కూలు విద్యను అభ్యసించే పిల్లలకు చిన్నతనంలోనే కంప్యూటర్ శిక్షణలో మెళకువలు నేర్పించేందుకు, వారి భవిష్యత్ చదువులలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు ఈ కేందాన్ని ప్రారంభించినట్లు తమ్మినేని పేర్కొన్నారు. బివికె జనరల్ మేనేజర్ వై.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అనేక సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో కోవిడ్ 2 సమయంలో రోగులకు ఐసోలేషన్ సెంటర్ నిర్వహించినట్లు, రోగులకు, కుటుంబ సభ్యులకు ఉచిత భోజనాలు అందించటం, విద్యార్థుల సౌకర్యార్థం లైబ్రరీ నడపటం, ప్రతి నెల ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల కొనసాగింపులో భాగంగానే ఈ శిక్షణా కేంద్రం కూడా ప్రారంభించినట్లు తెలిపారు. బివికె ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ముఖ్యంగా ఈ కంప్యూటర్ శిక్షణా కేంద్రానికే కాకుండా ఇతర అన్ని కార్యక్రమాలకు సహకరిస్తున్న వాసిరెడ్డి దయానంద్ గారికి, వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కేంద్రాన్ని వినియోగించుకోవల్సిందిగా ఆయన విద్యార్థులను కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు మాట్లాడారు. అనంతరం అమెరికాలో స్థిరపడిన నిశాంత్ ఇంజం ను, బివికె కార్యక్రమాలకు సహకరిస్తున్న వాసిరెడ్డి దయానంద్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం సుబ్బారావు, బండి రమేష్, వై. విక్రమ్, బండి పద్మ, నందిపాటి మనోహర్, ఎర్ర శ్రీనివాసరావు, జబ్బార్, ఆర్.ప్రకాష్, నవీన్ రెడ్డి, యస్.కె.బషీరుద్దీన్, బోడపట్ల సుదర్శన్, మీరా, కళ్యాణం నాగేశ్వరరావు, పగడాల నాగేశ్వరరావు, చింత కోండల్ రావు, బి వి కె బాధ్యులు శివన్నారాయణ ఎస్.కె.అష్టల్, నన్నక గోవిందరావు, తుమ్మల వెంకట్రావు, వాసిరెడ్డి వీరభద్రం, నెల్లూరి వీరబాబు, ఆల్ పెన్షనర్స్ బ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ బాధ్యులు, బివికె విద్యార్థులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లకు కేరాఫ్ పువ్వాడ

- ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలకు ఫిర్యాదు
- కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు
- 42వ డివిజన్, రాంక్యా తండాలో గడప గడపకు కాంగ్రెస్

రఘునాథపాలెం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : బోగస్ ఓట్లకు కేరాఫ్ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని 42వ డివిజన్‌లో, రఘునాథపాలెం మండలం రాంక్యా తండాలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం సోమవారం జరిగింది. గడపకు గడపకు మువ్వా తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు దొంగ ఓట్లతోనే పువ్వాడ ఎమ్మెల్యేగా గెలి చారన్నారు. మూడవ సారి అదేవిధంగా గెలవాలని చూస్తున్న పువ్వాడ గెలుపును ఖచ్చితంగా అడ్డుకుంటామన్నారు. ఈ విషయమై ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలకు పువ్వాడ అజయ్ కుమార్ దొంగ ఓట్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నేడో రేపో ఓటర్ల సమగ్ర జాబితా రానుందని వాటి వివరాలు పూర్తిగా పరిశీలిస్తామని అయినప్పటికీ పువ్వాడకు చెందిన దొంగ ఓట్లు ఉన్నట్లు ఆ జాబితాలో తేలితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మలీదు జగన్, ఎం.డీ. ముస్తాఫా, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, దుంపల రవి కుమార్, బోడా శ్రావణ్ కుమార్, చింతమళ్ల గురుమూర్తి, కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, నరసింహారావు, కాంపాటి వెంకన్న, రాము తదితరులు ఉన్నారు.

మండల పార్టీ అధ్యక్షుడిగా న్యాయం చేస్తా

యాలాల, సెప్టెంబర్ 11, మనం న్యూస్ ; యాలాల మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించిన కాంగ్రెస్ అధిష్టాన నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పదవికి పూర్తి న్యాయం చేస్తానని మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండల కాంగ్రెస్ కుటుంబ సభ్యులను అందర్నీ కలుపుకుంటూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు మండల పరంగా పార్టీని బలోపేతం చేస్తున్నానన్నారు. తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్కు ఎక్కువ ఓటు బ్యాంకు ఉందన్నారు. యాలాల మండలంలో కాంగ్రెస్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉండడం వల్ల రాబోయే ఎన్నికల్లో యాలాల మండలం కాంగ్రెస్ అభ్యర్థికి ఎక్కువ మెజార్టీ ఇవ్వడంలో ప్రధాన పాత్ర పోషించనుందన్నారు.

అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, సెప్టెంబరు11, (మనం న్యూస్): అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డేలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వైరా మండలం కొండవనమాల గ్రామంకు చెందిన దుంపల నిరోష, తనకు 14 సంవత్సరముల నుండి ఫిట్స్ రావడం పనికి వెల్లిన చోట పడిపోవడం జరుగుతున్నదని, తాను సదరం క్యాంపుకు వెళ్లడం జరిగినదని, సర్టిఫికే జారీచేయబడలేదని సమర్పించిన దరఖాస్తును, తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామంకు చెందిన బోడ వెంకటేశ్ తన చిన్నతనంలోనే తల్లిదండ్రు చనిపోయినారని, మతిస్థిమితం లేకుండా జీవితం గడుపుచున్నానని, సదరం క్యాంపులో వందశాతం వైకల్యంతో సదరం సర్టిఫికేట్ ఇవ్వడం జరిగినదని, అట్టి సర్టిఫికేట్ రెన్యువల్ నిమిత్తం మీసేవా సెంటర్కు వెలితే రిజెక్టు అవుతున్నదని అట్టి సర్టిఫికేట్ను రెన్యువల్ చేయించి పింఛను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తులను జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ను ఆదేశించారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ భూనిర్వాసితులు తాము సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు నిమిత్తం సర్వేనెం.548/142, 548/95 కోల్పోయి ఉన్నామని అట్టి భూమికి సంబంధించి ల్యాండ్ లూసర్ సర్టిఫికేట్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆదేశించారు. మధిర మండలం మాటూరు గ్రామంకు చెందిన ఉమాసరస్వతి మాటూరు గ్రామం రెవెన్యూ సర్వేనెం.35/ఆ/అలో 0.60 సెంట్లు భూమిని పెద్దనాన్న వద్ద 2015 సంవత్సరంలో క్రయం పొందినానని,అట్టి భూమి ధరణిలో మిస్ అయినదని అట్టి భూమిని ధరణిలో చేర్చి పాసుపుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును, దానబోయిన చలపతిరావు తనకు మాటూరు రెవెన్యూ సర్వేనెం.35/ఆ/అలో 0.571/2 సెంట్లను తన అన్న వద్ద నుండి క్రయం పొందినానని, అట్టి భూమిని ధరణిలో ఆన్లైన్ చేసి నెంబర్ ఎక్కించగలరని సమర్పించిన దరకాస్తును కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామంకు చెందిన యస్.సైదులు తాను తుమ్మలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెం.0.1875 ఎకరంపై గల భూమిని దేరంగుల నాగేంద్ర వద్ద కొనుగోలు చేయడం జరిగినదని అట్టి భూమిని సాధాబైనామాలో రిజిస్ట్రేషన్ పాసుపుస్తకంకు అప్లై చేయడం జరిగిదని, 13ఖూమి ఫాం వచ్చినదని, దానికి సంబంధించిన పాసుపుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కలెక్టరేట్ ధరణి సూపరింటెండెంట్ను ఆదేశించారు. ఏన్కూరు మండలం రాజలింగాల గ్రామంకు చెందిన బండి యాదగిరి తనకు ఫించను మంజూరు అయినదని అట్టి ఫించను తన ఖాతాలో జమ కాలేదని తాను అనారోగ్యంతో బాదపడుచున్నానని పింఛను ఇప్పించి ఆదుకోగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిపిఎంను, మండల అభివృద్ధి అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టరు డి.మధుసూదన్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా స్థాయి అధికారులు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి రానున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్

- ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్

ఖమ్మం, సెప్టెంబర్ 11, (మనం బ్యూరో) : విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు నిర్మిస్తున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్త్వరలో అందుబాటులోకి రానున్నదని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణ పనులను పోలీస్ కమిషనర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్, నిబంధనలకు సంబందించిన చిత్రాలు, ఆట స్థలంతో పాటు ద్విచక్ర వాహనం ఎలా నడపాలో వివరించేందుకు సిమిలేటర్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా సౌకర్యాలు ఉంటాయన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమవుతున్న వారికి రోడ్డు ప్రమాదాల వీడియోలు ప్రదర్శించి అవగాహన పెంపొందించే విధంగా కౌన్సిలింగ్ సెంటర్ను, సెమినార్ హాల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలతో సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సెంటర్ ద్వారా ప్రజలకు అవగాహనతో పాటు మెరుగైన సేవలందించి రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని పెర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి, సీఐ అశోక్, ట్రాఫిక్ ఏఎస్సై నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై విచారణ జరపాలి : సిపి

ఫిర్యాదులను విచారణ జరిపి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమస్యను పరిష్కారించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే గ్రివేన్స్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి మొత్తం 25 ఫిర్యాదుదారులు వచ్చి ఫిర్యాదు చేశారు. వాటన్నింటిపై సత్వరమే చట్ట ప్రకారం విచారణ చేసి సమస్య త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను సీపీ ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో ఎక్కువగా వరకట్న వేధింపు కేసులు, కుటుంబ తగాదాలు, భూమి వివాదాలపై ఫిర్యాదులు అందాయి. వీటిని చట్టపరిధిలో పరిష్కారానికి సంబంధిత అధికారులకు సీపీ ఆదేశించారు.

మాజీ మంత్రి తుమ్మలను కలిసిన డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య

దమ్మపేట, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, భద్రాచలం ఎంఎల్ఏ పొదెం వీరయ్య సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని గండుగులపల్లి కి పొదెం వీరయ్య కార్ల ర్యాలీతో వచ్చి తుమ్మలను కలిశారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ లోకి తుమ్మలను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి, టిపిసిసి సభ్యులు సున్నం నాగమణి, దమ్మపేట మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరాల రవికుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఖాన్, టిపిసిసి సభ్యులు ఎడవల్లి కృష్ణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

బిల్లు చేసేందుకు కాలయాపన

- సహనం నశించిన బాధిత కాంట్రాక్టర్
- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11, (మనం ప్రతినిధి) : టెండర్‌లో దక్కించుకున్న పని నిర్మాణం పూర్తయి ఏడాదికావస్తున్నా, బిల్లు చేయకుండా కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్న ఏ ఈపై బాధిత కాంట్రాక్టర్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఏఈ పై ఫిర్యాదు చేశారు. లక్ష్మిదేవిపల్లి మండలం, మైలారం గ్రామ పంచాయితీలో (టీఎస్ఈడబ్లుఐడిసి) ద్వారా జడ్పీహెచ్ఎస్ మైలారంలో అదనపు క్లాస్ రూమ్స్ నిర్మాణ పనులను టెండర్ ద్వారా కాంట్రాక్టర్ సకినాల వెంకటేశ్వరరావు పనిని దక్కించుకున్నారు. టీఎస్ఇ డబ్ల్యు ఐడిసి పనులు పర్యవేక్షించేందుకు ఏఈ గా రాజగోపాల్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బాధిత కాంట్రాక్టర్ సకినాల వెంకటేశ్వరరావు మైలారం జడ్పీహెచ్ఎస్ అదనపు గదిలో నిర్మాణాన్ని 2022 సెప్టెంబర్‌లో పూర్తిచేసారు. పూర్తయిన అదనపు గదులను స్కూల్ హెడ్ మాస్టర్‌కు అప్పగించి ఆయన ద్వారా హ్యాండ్ ఓవర్ లెటర్ ఎఈ రాజ్ గోపాల్‌కు అప్పగించాడు. సంవత్సర కాలం పూర్తైనా, ఎఇ తన బిల్లు చేయకపోవడంతోఈ విషయంపై ఈఈకి చెప్పినగా ప్రయోజనం లేకుండా పోయింది. ఈఈ చెప్పి ఇప్పటికి రెండు నెలలు పూర్తి అవుతున్నప్పటికీ, బిల్లు విషయంలో ఎలాంటి కదలిక లేదని బాధిత కాంట్రాక్టర్ వాపోయాడు. ఎఇ నిర్లక్ష్య ధోరణి వలన తనలాంటి కాంట్రాక్టర్లు చాల మంది ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఎఇ, ఈఈలను విచారించి, తన బిల్లులు ఇప్పించి, ఎఇపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు సకాలంలో వైద్య సేవలు అందించాలి

- ఐటీడీఏ పీవో

భద్రాచలం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్): ఆదివాసి గిరిజన గ్రామాలలో డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్నందున ఆశ్రమపాఠశాలలో చదివే గిరిజన విద్యార్థిని,విద్యార్థుల పట్ల ప్రదానోపాధ్యాయులు, వార్డెన్లు, ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం గిరిజన దర్బార్లో ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలపై వచ్చాయి. పట్టా భూములకు రైతుబంధు రుణాలు, ఆన్లైన్ చేయించుట కోసం భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గురుకుల పాఠశాల, ఈఎంఆర్ఎస్ పాఠ శాలల్లో సీట్ల కోసం ప్రభుత్వ ప్రైవేటురంగాలలో జీవన భృతి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కోసం, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటార్ల కోసం, పింఛన్ల కోసం దరఖాస్తులు వచ్చాయి. అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా తప్పనిసరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధి కారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్.ఓ సురేష్ బాబు, డిటిఆర్ఓఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్ పాషా, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఉద్యానవనాధికారి అశోక్ కుమార్, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, మరి యు ఇతర శాఖల సిబ్బంది వరలక్ష్మి, సుగుణ, వెంకటేశ్వర్లు, స్వాతి, మణికుమారి, విజయ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సజన అదేశించారు. సోమవరం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ''ఆరోగ్య సురక్ష'' కి సంబంధించిన షెడ్యూల్ ప్రణాళికను వెంటనే ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించడం, గ్రామాలలో క్యాంపులు ఏర్పాటు చేసినప్పుడు అవసరమైన వారికి వైద్యం అందించడమే లక్ష్యంగా ఆరోగ్య సురక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 15 నుండి వాలంటీర్లు, ఎఎన్ఎమ్‌లు తమ పరిధిలోని గహాలను సందర్శించి ప్రజలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో పాటు, ఇంట్లో ఉన్న వారి అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి కావలసిన వైద్య సదుపాయాల వివరాలు సేకరించి యాప్‌లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ గ్రామానికి ''జగనన్న ఆరోగ్య సురక్ష '' టీం ఎపుడు వస్తారు అనే విషయాన్ని కూడా వారికి తెలియచేసి శిబిరానికి వారు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 30 నుండి అక్టోబరు 30 వరకు క్యాంప్‌లు నిర్వహించాలని తెలిపారు. మండలంలో రెండు గ్రూప్‌లుగా చేసుకొని తహసీల్దార్ మరియు ఎంపిడిఓ గ్రామములోని ప్రజలకు దగ్గరలో అనుకూలంగా ఉన్న ప్రదేశాన్ని నిర్ణయం చేసుకొని క్యాంప్ కు కావలసిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి క్యాంపుకు నలుగురు డాక్టర్లు ఉంటారని, అందులో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు ఉంటారని, మరో ఇద్దరు ఎంబీబీఎస్ డాక్టర్లు ఉంటారన్నారు. హౌసింగ్‌కు సంబంధించి గ్రౌండింగ్ శాతాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కల్లూరు మండలంలో మెరుగైన పురోగతి ఉంటే హాలహార్వి, చిప్పగిరి, కౌతాళం మండలాల్లో గ్రౌండింగ్ తక్కువగా అయ్యిందని, స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ సిబ్బంది ప్రత్యేక దష్టి సారించి గ్రౌండింగ్ శాతాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి కౌతాళం, వెల్దుర్తి, ఓర్వకల్లు, ఎమ్మిగనూరు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సచివాలయాల వారీగా స్టేజ్ కన్వర్షన్‌లో పురోగతి లేని ఓర్వకల్లు, నన్నూరు-1, కౌతాళం, కొసిగిలో వచ్చే వారం నాటికి జీరో స్టేజ్ కన్వర్షన్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నన్నూరు-1 లో ఎక్కువ ఇళ్లు ఉండి స్టేజ్ కన్వర్షన్‌లో పురోగతి సాధించని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఆప్షన్-1, ఆప్షన్-2, థర్డ్ పార్టీకు సంబంధించి పురోగతి సాధించని వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు మ్యాజిక్ సోక్ పిట్స్‌ను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి సెప్టెంబర్ 30 వ తేది నాటికి రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, సచివాలయం భవనల నిర్మాణాలు పూర్తి చేసి సంబంధిత అధికారులకు హ్యాండ్ ఓవర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏ విధంగా పూర్తి చేయాలని అనే దాని మీద ఒక ప్రణాళిక రూపొందించుకొని పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్స్ కూడా ఆన్లైన్‌లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి సెప్టెంబరు 15వ తేది నాటికి పెండింగ్‌లో ఉన్న 1.39లక్షల ఫార్మ్స్ డిస్పోజల్ చేయాల్సి ఉండగా, ఏఈఆర్‌ఓలు ఫార్మ్స్ డిస్పోజల్స్ చేయడంలో తక్కువగా పురోగతి సాధించారని ముఖ్యంగా కర్నూలు (అర్బన్), గొనేగండ్ల, చిప్పగిరి మండలాలలో ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని రేపు ఉదయం నాటికి పురోగతి సాధించకుంటే సంబంధిత తహసిల్దార్ల మీద చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి పరిష్కరించిన అర్జీలకు సంబంధించి అర్జీదారుల నుంచి తీసుకునే ఈ-కెవైసి బుధవారం నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో బుధవారం/శనివారం నిర్వహించే కో ఆర్డినేషన్ సమావేశాలకు సంబందించిన మినిట్స్ శనివారం సాయంత్రం నాటికి ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్‌కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నాటికి ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా ఆదోని, కర్నూలు తక్కువ పురోగతి సాధించారని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేసిన తర్వాత విఆర్ఓల లాగిన్‌కి రాగానే వెంటనే ఈ కెవైసి చేయాలని కాని విఆర్ఓలు చాలా తక్కువ పురోగతి సాధిస్తున్నారని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత తహశిల్దర్‌లను అదేశించారు. పిఎం కిసాన్ కి సంబంధించి ఆన్లైన్ పోర్టల్ నందు వ్యవసాయ శాఖ అధికారులు వారి లాగిన్లో సంబంధిత దరఖాస్తులను అనర్హులు కింద పెట్టిన ప్రతి యొక్క దరఖాస్తుకి సంబందించిన నివేదికలు పంపాలని మండల వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఆధార్ సీడింగ్, మ్యూటేషన్ పనులు కూడా సంబందిత తహశీల్దార్‌లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సంవత్సరం జిల్లా అప్రైజ్మెంట్ రివ్యూ కమిటీ కొత్తగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల యొక్క వివరాలను కూడా ఆన్లైన్లో ఎక్కించడంలో చాలా తక్కువ పురోగతి సాధిస్తున్నారు, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రీ సర్వేకి సంబంధించి నిర్దేశించిన గడువులోపు స్టోన్ ప్లాంటేషన్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష స్టేట్ నోడల్ ఆఫీసర్ రవీంద్ర రెడ్డి, డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేని పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

పత్తికొండ సెప్టెంబర్ 11, మనం న్యూస్ : ఇల్లు లేని పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూ రు చేయాలని సోమవారం స్పందన కార్య క్రమంలో తాసిల్దార్ విష్ణు ప్రసాద్ కు పాత్రికే యులు వినతిప త్రం సమర్పించారు గత కొన్ని సంవత్సరాలుగా పత్తికొండ నియోజ కవర్గంలో విలేకరులుగా పనిచేస్తున్నప్పటికీ పాత్రికేయులకు ఇంతవర కు ఇండ్ల స్థలాలు ఎక్కడ మంజూరు చేయలేదని ఇల్లు లేని పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వారు కోరారు అలాగే విలేకరుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్య అందించాలని ఉచితంగా వైద్య సదుపా యం కల్పించాలని వారుకోరారు విలేకరు లు ఎటువంటి జీతభత్యాలు లేకుండా పని చేస్తున్నామని సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను వెలికితీస్తూ నిరంతరం ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తు న్నామని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అక్షర రూపంలో ప్రతి విష యాన్ని ప్రజలకు చేరవేస్తున్నామని తెలిపారు పాత్రికేయులు సమాజంలో నేటికీ కష్ట నష్టాలు ఎదుర్కొంటూ అనేక ఇబ్బందులకు గురువుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాధికారులు పాత్రికేయుల ను గుర్తించి ఇల్లు లేని వారందరికీ ఇంటి స్థ లాలు మంజూరు చేయాలని పాత్రికేయులు కోరారు ఈ కార్యక్రమంలో సూర్య విలే ఖరి మధు బాబు ఆంధ్రప్రభ విలేకరి హను మంతు విశాలాంధ్ర విలేఖరి నాగ రాజు, మనం విలేఖరి, గిడ్డయ్య, న్యాయం విలేఖరి, రవిచంద్ర, ఉదయం, విలేఖరి, నూరు, ప్రజాశక్తివిలేఖరి, కౌలుట్లయ్య, తాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మఠంలో ద్వాదశి పూజలు

మంత్రాలయం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో సోమవారం ద్వాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో,ద్వాదశి కావడంతో శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనానికి వేకువ జామునే విశేష పంచామతాభిషేకం, తులసి అర్చన, ఉత్సవ రాయల పాద పూజ, నిత్య నిర్మల్య అభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేశారు.సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ, దిగ్విజయ రామ, జయ రామ, సంతాన గోపాలకష్ణ, నరసింహ స్వామి ప్రతిమలకు విశేష అభిషేకాలు చేసి హారతి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనానికి స్వర్ణ కవచాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రత్యేక హారతి ఇచ్చారు. భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మత్తిక బందావనాన్ని స్వర్ణ పల్లకిలో భక్తులు పాల్గొన్నారు. రాత్రి ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను స్వర్ణ పల్లకి, గజ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. ఉత్సవ మూర్తికి ఉయ్యాల సేవ చేసి హారతి ఇచ్చారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు భక్తులకు ఫల, పుష్ప మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. స్వామి దర్శనార్థం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి దర్శించుకున్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరు

ప్యాపిలి , సెప్టెంబర్ 11, మనం న్యూస్ : టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన ప్యాపిలిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తెలుగుదేశం పార్టీ మండల నాయకులను, ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నందు వారి సిబ్బందితో కలిసి ముందస్తు అరెస్టు చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బందు పిలుపులో భాగంగా మండలంలోని ప్రైవేటు పాఠశాలలు, బంద్ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి మా జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను పెట్టి పక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరికాదని,నిరసిస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తూ ఉంటే మా పార్టీ నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరన్నారు. మా నాయకులు నారా చంద్రబాబునాయుడుకి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం అన్నారు . ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య,పట్టణ అధ్యక్షుడు చిన్న సుంకయ్య, గొల్ల రామ్మామోహన్,గడ్డం అంకిరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రసాద్ రెడ్డి,చల్లా వీర,నాగేంద్ర, ప్రిన్సిపాల్ మధు,కొంగనపల్లె మధు, గండికోట పెద్ద రామాంజినేయులు, పూజారి శివ కిషోర్, కలచట్ల ప్రసాదు రామాంజనేయులు, రామచంద్రుడు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల్లో సానుభూతి కోసం చంద్రబాబు ఆడిన నాటకాలు

- ఇకనైనా కట్టి పెట్టాలని, చట్టానికి ఎవరూ అతీతులు కాదు
- ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబరు 11. మనం న్యూస్ : స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ చేసేందుకు నంద్యాలకు వచ్చిన సీఐడీ అధికారుల ముందు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆడిన నాటకాలు అంతా ఇంతాకావని, ఆడినాటకాలు ఇక నుండైనా కట్టిపెట్టాలని, చట్టానికి ఎవరూ అతీతులు కాదని నిరూపితం అయ్యిందని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబును అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టుకు తరలించే క్రమంలో అధికారులు చంద్రబాబును హెలికాప్టర్ ద్వారా తీసుకెళ్తామని చెప్పినా ససేమిరా అంటూ రోడ్డు మార్గంలోనే వస్తానని చంద్రబాబు పట్టుబట్టడంలో అంతర్యం గ్రహించాలని ఎమ్మెల్యే నంద్యాల వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో అన్నారు. ఇందంతా చూస్తుంటే చంద్రబాబుపై ప్రజల్లో సానుభూతి వస్తుందన్న దురుద్ధేశంతో చేసిన పన్నాగం అని, అయితే ఆయన అవినీతి, అక్రమాల గురించి తెలిసిన ప్రజలు ఎక్కడా చంద్రబాబు అరెస్టు అడ్డుకొనే ప్రయత్రం చేయలేదన్నారు. సోమవారం నంద్యాల పద్మావతినగర్ వైఎస్సార్సీపీ కార్యాలయంలో శిల్పాచక్రపాణిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించి చంద్రబాబు అరెస్టై హాట్ కామెంట్స్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో సూట్ కేసు కంపెనీలను సష్టించి 371కోట్ల ప్రజాధనాన్ని దోచేశారన్నారు. ఈ కేసులో సీఐడీ అధికారులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును నంద్యాలలో అరెస్ట్ చేసేందుకు వచ్చిన సందర్భంగా ఆయన చేసిన నాటకాలు ఎంతగానో రక్తి కట్టించాయని ఎద్దేవా చేశారు. ఇలాంటి నాటకాలు ఇకనైనా కట్టిపెట్టాలని హితవు పలికారు. నాడు ఓటుకు నోటుకేసులో తప్పించుకొని దాక్కున్నాడని, అలాగే పత్తికొండలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు తనతో బస్సులో చంద్రబాబు బేరసారాలు ఆడాడని దానికి తానే సాక్ష్యం అని చెప్పారు. చంద్రబాబు రిమాండుకు నిరసనగా రాష్ట్రంలో బంద్కు పిలుపునిస్తే ఎక్కడా బంద్ జరిగిన దాఖలాలు కనిపించలేదన్నారు. అవినీతి చేస్తే బంద్లు చేయడం ఎంతవరకు సమంజనమో టీడీపీ నేతలు చెప్పాలన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంలో కోట్లాది రూపాయలను దోచుకొనా రని, అనేక కేసుల్లో విచారణ జరుపకుండా కాలయాపన చేస్తూ న్యాయ స్థానాల్లో స్టేలు తీసుకురావడం చంద్రబాబుకు పరిపాటిగా మారిందన్నారు. అన్నీ కేసుల్లో విచారణ జరపాల్సిందేనని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. రానున్న రోజుల్లో వాస్తవాలు వెలికివస్తాయని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని తెలిపారు. ముఖ్యమంత్రి.. జగన్మోహన్రెడ్డి కక్షతో చంద్రబాబును అరెస్ట్ చేయించారన్న దానిలో వాస్తవం లేదని, ఆయన చేసిన అవినీతి, అక్రమాలతోనే జైలుకు వెళ్ళాడన్నది బహిరంగ రహస్యం అన్నారు. ఇక చంద్రబాబు నాయుడి పని అయిపోయిందని, అలాగే టీడీపీ నాయకుల పనికూడా అయిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త శిల్పాభువనేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు తిరుపంరెడ్డి, బుగ్గారెడ్డి, జెడ్పీటీసీ మహేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మోత్కూరు నాగేశ్వరరెడ్డి, ప్రవీణ్ తేజ, పుల్లయ్య, సుబ్బరామయ్య, పుల్లారెడ్డి, షభారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

అధికార దాహంతో ఉదయించే సూర్యున్ని అడ్డుకోలేరు

- తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా బీసీ సెల్ నాయకులు మహేష్
- చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా బందు విజయవంతం

నందికొట్కూరు ప్రతినిధి, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : వైకాపా పార్టికి రోజులు దగ్గర పడ్డాయని రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం పార్టీ అని ఉదయించే సూర్యున్ని అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డుకోలేరని ఉదయించే సూర్యుడు ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు అని నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం బీసీ సెల్ నేత మహేష్ నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపు మేరకు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో బంద్ తెదేపా నాయకుల ఆధ్వర్యంలో సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో పాక్షికంగా బంధు నిర్వహించారు. మండలాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించకుండా ముందస్తుగానే పోలీసులు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా పాములపాడు కొత్తపల్లి పగిడాల మిడుతూరు నందికొట్కూరు మండలాల్లో ప్రైవేటు , ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలు వ్యాపార సంస్థలు పూర్తిగా బందుకు మద్దతు ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించారు. నందికొట్కూరు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ నాయకులు మహేష్ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలతో 74 ఏళ్ల వయసు కలిగిన, 45 ఏళ్ల రాజకీయ కురువద్ధుని వైయస్ జగన్ కరడు కట్టిన నేరస్తులు లాగా పగబట్టి మరి జైలుకు పంపారని ఇది సమంజసం కాదని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు . మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాను ముఖ్యమంత్రిగా పనిచేసిన అన్ని రోజులు తెలుగు రాష్ట్రాల అభివద్ధి ధ్యేయంగా పనిచేశారన్నారు. రాష్ట్రంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని పోలీసులను జడ్జీలను ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆయన కనుసన్నల్లో నడిపించుకుని నారా చంద్రబాబు నాయుడు జైలుకు పంపించారన్నారు తెలుగుదేశం పార్టీ 2024 లో అధికారం చేపట్టబోతుందని ఎవరిని కూడా వదిలే ప్రసక్తేలేదని హెచ్చరించారు. నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో ఐటీ అవద్ధికి బాబు చేసిన కషిని యువత గుర్తు చేసుకుంటూ తమ మద్దతును తెలియజేస్తున్నారన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పటేల్ సెంటర్ మీదుగా బంధు నిర్వహించేందుకు వస్తూ పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు నశించాలి అంటూ నినాదాలు చేశారు. పటేల్ సెంటర్ వద్ద వద్ద తమ అభిమాన నేతకు మద్దతుగా నినాదాలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుగని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ముందే విద్యార్థులతో పని చేయిస్తున్న ఉపాధ్యాయులు

జూపాడు బంగ్ల, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు విచిత్రమైన పనులు నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదిలో మూలన పడిఉన్న గోనె సంచులను ఇదిలించుకుంటూ సంచుల్లో విష పురుగులు ఉంటే ఎలా అంతేకాకుండా విద్యార్థులు గోనెసంచులను పట్టుకుని తల్లిదండ్రుల కళ్ళ ఎదుట చెత్తాచెదారాన్ని సంచుల్లో వేస్తూ ఉండడం చూసి తల్లిదండ్రులు అవక్కయ్యారు ఐదు ఆరు తరగతి విద్యార్థులతో పనులు చేయిస్తే వారికి విషపురుగుల నుంచి హాని జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు అంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

ఎస్‌సిల వర్గీకరణను అమలు చేయండి

గోనెగండ్ల, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : మండల కేంద్రమైన గోనెగండ్లలోని వైయస్సార్ సర్కిల్‌లో మాదిగల నిరసన దీక్ష లు ప్రారంభించిన ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహాదేవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ లో ఎస్‌సి వర్గీకరణ బిల్లును పెట్టి చట్ట బద్ధత కల్పించక పోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.ఎం ఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకష్ణ మాదిగ ఆదేశానుసారం ఈ నిరసన దీక్షలను ప్రారంభించామని బిసిలలో ఏబిసిడి వర్గీకరణ ఉన్నప్పుడు ఎస్సీ59 ఉపకులాలలో వర్గీకరణ ఎందుకు అమలు చేయకూడదని ప్రశ్నించారు. మేము గెలిచిన వంద రోజులలోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం గెలిచి పది సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు వర్గీకరణ ఉసేలేదని మాదిగల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వర్గీకరణ గురించి పట్టించుకోక పోవడం చాలా దుర్మార్గం అనిఅన్నారు వచ్చే శీతాకాల సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని లేదంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుశ్యామేల్ రాజశేఖర్ యల్లప్ప రంగన్న పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు

హొళగుంద, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి 14 రోజుల రిమాండ్ విధించడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా బందుకు పిలుపు ఇవ్వడంతోహొళగుంద మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులను ఎస్ఐ శ్రీనివాసులు ముందస్తు అరెస్టు చేశారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదంలతో పాటు సిబిఎన్ ఆర్మీ మెయిన్, నాయకులు గాదిలింగప్పా, తిక్క స్వామి తదితరులను ముందస్తు అరెస్టు చేసినట్లు తెలుగుదేశం పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందం గా బంద్ పాటించడం జరుగుతుందని, కేవలం రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు.

బంద్ విజయవంతం.. ప్రజలు గెలిచారు

- సైకో సియం జగన్ ఓడారు
- టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు బి.టి.నాయుడు

కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారిని సి.ఐ.డి. డి.ఐ.జి. సుమారు 500 మంది పోలీసులతో కలిసి వచ్చి అరెస్టు చేయడానికి 9వ తేదీన రాత్రి 11 గంటల నుండి మరునాడు ఈ దయం 6 గంటల వరకు ఎన్నో రకాల ఇబ్బందులకు గురిచేస్తూ అరెస్టుకు రంగం సిద్ధంచేసుకోగా ఆనాటి నుండి ఈ రోజు బందు కార్యక్రమాన్ని విజయవంతం చేసే వరకు ఎన్నో ఇబ్బందులను పోలీస్ వారు సష్టించినా బెదరకుండా పార్టీ పిలుపును అందుకొని చంద్రబాబు అరెస్టును అడ్డుకోవడంలోను, అరెస్టు తర్వాత సాయింత్రం నిర్వహించిన కాగడాల ప్రదర్శన, నేటి రాష్ట్ర బంద్లో భాగంగా జిల్లా బందును విజయవంతం చేసిన పార్టీ ఇన్చార్జీలు కోట్ల జయసూర్యప్రకాష్రెడ్డికి, కె.యి. ప్రభాకర్కి, కోట్ల సుజాతమ్మ కె. మీనాక్షీనా యుడు పి. తిక్కారెడ్డి, బి.వి. జయనాగేవ్వరరెడ్డి కె.యి. శ్యామ్ కుమార్ అకెపోగు ప్రభాకర్కు, స్థానికంగా లేకపోయినా టి.జి. భరత్ తన క్యాడర్ మొత్తాన్ని ఈ కార్యక్రమాలలో పాలుపంచుకొనేలా ఆ దేశించారనీ, వారందరికి, అలాగే పార్టీ, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీలు, నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయి నాయకులకు కార్యకర్తలకు ప్రజానీకానికి అందరికి పేరుపేరునా కతజ్ఞతలు తెలియజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు, యం.యల్.సి. బి.టి.నాయుడుఈ సందర్భంగా వారు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోడుమూరు ఇన్చార్జీ ఆకెపోగు ప్రభాకర్తో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ సైకో జగన్మోహన్రెడ్డి తను అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగవకాశాలు కల్పిస్తానని యువతను మోసగించారు. యువత పోరాటాలకు దిగితే వారిపై కేసులు పెట్టడం, పి.ఆర్.సి. ఇస్తాననీ ఉద్యోగులకు హామీ ఇచ్చి అమలు చేయక

పోవడంతో వారు పోరాటం చేసేందుకు సిద్ధపడగా వారిని అరెస్టులు చేయడం, హింసించడం వంటి వాటిని చేయించారు. అలాగే సామాన్య ప్రజానీకంపై బస్సు చార్జీలు, కరెంట్ చార్జీలు పెంచడ, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి వారిని నాదలకు గురిచేసిన జగన్ని నిలదీస్తూ. కర్మ మనరాష్ట్రానికి అని పోరాటానికి చంద్రబాబు పూనుకొని ప్రజల పక్షాన పోరాడారు. అలాగే భవిష్యత్ శూన్యమైనీ నీరాశ నిస్పహలో ఉన్నటువంటి ప్రజలకు నేనున్నాననీ బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటి అంటూ ప్రజలకు మనోదైర్యాన్ని నింపేందుకు ముందుక వచ్చిన చంద్రబాబునాయుడుని అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి క్షణికానందం పొందుతున్న జగన్కు తగిన బుద్ధి చెప్పే సమయం అసన్నమైందనీ, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి రానున్న ఎన్నికల్లో సైకో జగన్ ను రాష్ట్ర సరిహద్దులు దాటిపోయే దాకా విశ్రమించకుండా పోరాడుతున్న చంద్రబాబుకి అండగా నిలువాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే పార్టీ శ్రేణులు కూడా అలుపెరుగని పోరాటం చేస్తున్న.దుకు ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాల సందర్భంగా ఎంతో మంది కార్టకర్తలను పోలీసులు అరెస్టు చేయడం జరిగిందనీ, అయితే వారిని కలుసుకొనేందుకు స్టేషన్లకు వెళ్లానీ ప్రయత్నం చేస్తే తెల్లవారు జామునుండి ముఖ్యనాయకులందరిని గహనిర్బంలో ఉంచారనీ, ఎమర్జెన్సినీ కూడా మరిపించారనీ, అందువల్లనే వారిని కలువలేకపోయామనీ, ఇందుకు ద్వితీయ, తతీయ స్థాయి నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో షేక్షావలి, శివశంకర్నాయుడు, పాల్గొన్నారు.అనంతరం చంద్రబాబు అరెస్టు కారణంగా జోన్ నియోజకవర్గం అంమిరెడ్డిడ పల్లెకు చెందిన గోవిందునాయుడు. హార్ట్ అట్యాక్ వచ్చిన గొరిగెపాల్ సాస్పటల్ చికిత్సపొందుతున్నందున వారి ఆరోగ్యపరిస్థితి గురించి హాస్పటలు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, వై. నాగేవ్వరరావుయాదవ్, ఆకెపోగు ప్రభాకర్ తో పాటు వెళ్లి పరమార్షించడం జరిగింది.

టీడీపీ రాష్ట్ర బంద్‌కు ఎమ్మార్పిఎస్ సంపూర్ణ మద్దతు

కర్నూలు సెప్టెంబర్ 11,మనం న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య శ్రీ మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు కర్నూల్ పట్టణంలోని టీడీపీ వారు చేపట్టిన బంద్ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ ఎఫ్ ఎంఎస్పి శ్రేణులు సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. కర్నూల్ పట్టణంలో రోడ్ల దిగ్బదంలో పాల్గొన్నాము ముందుగానే టీడీపీ కార్యకర్తలను నాయకులను అరెస్ట్ చేశారు అయిన ప్పటికి ఎమ్మార్పిస్ శ్రేణులు వాహనాల పై పట్టణంలో ఊరేగింపు చేస్తూ పట్టణంలో బంద్‌కు సంపూర్ణముగా మద్దతు తెలియ చేస్తూ ఊరేగింపుగా మాధవ నగర్‌లో గౌరు వెంకటరెడ్డి నివాసానికి వెళ్ళి గహనిర్భందంలో ఉన్న గౌరు దంపతులకు ఎమ్మార్పిస్ శ్రేణులు సంపూర్ణమైనా మద్దతు ఇవ్వడమైనది. ఈ బంద్‌లో ఎమ్మెస్పి కో-కన్వీనర్ రాచపూడి ఆనంద్ మాదిగ, ఎమ్మార్పిస్ కల్లూరు సీనియర్ నాయకులు పాముల కుమార్ మాదిగ, కాశాపోగు సూరి మాదిగ, ఎమ్మార్పిస్ జిల్లా కన్వీనర్ ఆశపోగు పరమేష్ మాదిగ, ఎమ్మార్పిస్ కో కన్వీనర్ రెడ్డిపోగు భాస్కర్ మాదిగ, టౌన్ నాయకులు మల్లెపోగు చందు మాదిగ, నాగరాజు మాదిగ, సిద్దయ్య మాదిగ, సురేంద్ర మాదిగ, పెద్దరాయుడు మాదిగ, నాగమద్దయ్య మాదిగ, శేఖర్ మాదిగ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

15వ తేదీలోపు రైతులు పంట నమోదు చేసుకోవాలి

- మండల వ్యవసాయ శాఖ అధికారి కిరణ్ కుమార్

బేతంచర్ల, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : బేతంచర్ల మనం న్యూస్ ఈ ఖరీఫ్ సీజన్లోలో వేసిన పంటను ఈనెల 15వ తేదీ లోపు పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు వారు మాట్లాడుతూ మండలంలో పంట సాగుచేసిన ప్రతి రైతు వారికి సంబంధించిన రైతు భరోసా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు మీరు వేసిన పంటను సాగును నమోదు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పంట బీమా పంట నష్ట పరికారం 0 వడ్డీ పంట రుణాలు మద్దతు ధరకు పంటను అమ్ము కోవడానికి రైతులు వీటిని లబ్ధి పొందాలంటే రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు తప్పనిసరి అని తెలిపారు.

నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం

- అడివప్ప గౌడ్, చెన్న బసప్ప, వెంకటపతి రాజు

కౌతాళం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : కక్ష సాధింపు చర్యలో భాగంగా వైకాపా వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్య కూనిలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు ప్రజాదరణను ఓర్వలేక అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ తిక్కా రెడ్డి ఆధ్వర్యంలో బందుకు పిలుపును ఇవ్వడం జరిగింది. కౌతాళం మండలంలో అన్ని ప్రైవేటు,ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, దుకాణాలు బందు చేయడం జరిగింది. ప్రజలు కూడా ఈ వికతకాండను వ్యతిరేకిస్తూ ప్రజలు కూడా స్వచ్ఛందంగా బంద్ చేసి సహకరించడం జరిగింది. వైకాపా ఎన్ని వికత చేష్టలు చేసిన అంతకు రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు ప్రజల మన్ననలు పొందుతూ రానున్న రోజుల్లో పార్టీ అధికారంలో రావడానికి కషి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, కొట్రేష్ గౌడ్, టిప్పు సుల్తాన్, రమేష్ గౌడ్, మూలంటి ఈరన్న,మంజునాథ్,రాజబాబు, రసూలు, భూత్ ఇన్చార్జీలు, ఐటిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో ఉత్సాహంగా సాగిన గ్రామీణ క్రీడలు

కోసిగి, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : కోసిగి మండలం పరిధిలోని కందుకూరు గ్రామంలో సోమవారం నాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలు ఘనంగా నిర్వహించారు.శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నాలుగో సోమవారం నాడు శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకి మెత్సవం సందర్భంగా గ్రామీణ క్రీడలు నిర్వహించారు.ఈ సందర్భంగా 210 కేజీల ఇసుక సంచిని, 170 కేజీల రాత్రి గుండును కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా, షాపూర్ తాలూకా, శారదా హళ్లి గ్రామానికి చెందిన మరియప్ప నాయక్ ఎత్తి మొదటి బహుమతులు గెలుచుకున్నారు.అలాగే 190 కేజీల ఇసుక సంచిని ,150 కేజీల రాతి గుండును ఎత్తి కర్ణాటక యాదగిరి జిల్లా, మదినహాల్ గ్రామ, వాసి అయిన ఎల్లలింగా ద్వితీయ బహుబతి గెలుచుకున్నారు. అలాగే పరుగు పందెంలో పెద్దతుంబలం దొడ్డయ్య మొదటి బహు మృతి గెలుపొందారు.గెలుపొందిన వారికి శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం చైర్మన్ నాగరాజు గౌడ్, గ్రామ పెద్ద బెట్టప్ప గౌడ్, ఎంపిపి లవకుశ ఈరన్న, నాడిగేని నాగరాజు, జగదీష్ స్వామి ఉరుకుంద దేవాలయం కమిటీ సభ్యులు బుల్లి నరసింహులు, మల్లికార్జున గౌడ్, కమిటీ సభ్యులు నగదు బహుమతులను విజేతలకు అందజేశారు.

చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలి

నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్11, (మనం న్యూస్) : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసి కోర్టు తీర్పు రిమాండ్ నేపథ్యంలో రాష్ట్ర టిడిపి పార్టీ బంద్ పిలుపుమేరకు ఎలాంటి ఆలోచనయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ పోలీస్ సిఐ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు జయ సూర్య, ఖాతా రమేష్ రెడ్డి, షకీల్ అహ్మద్, లాయర్ జాకీర్ హుస్సేన్, మూర్తు జావలి,సురేంద్ర,పాణ్యం వేణు, నిమ్మకాయల రాజు, కళాకర్, బుల్లెద్దుల రాజన్న తదితరులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రిమాండ్ నేపథ్యంలో టిడిపి పార్టీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలవుతున్న పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో పోలీసులు పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పట్టణ ఎస్ఐ ఎన్వి రమణ, బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ ఓబులేష్ తమ సిబ్బందితో వాహన రాకపోకలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో వాహన రాకపోకలు, వ్యాపార సముదాయాలు కొనసాగాయి. ఎక్కడ టిడిపి నాయకులు రోడ్డు ఎక్కిన నిరసనలు తెలిపిన పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. అరెస్టుల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసుల కంటపడకుండా నియోజవర్గ టిడిపి నాయకులు అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకొని మహనీయునికి పూలమాలవేసి రాజారెడ్డి రాజ్యాంగం నశించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం వర్ధిల్లాలి నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు వెంటనే రిలీజ్ చేయాలని అంబేద్కర్ సెంటర్ సర్కిల్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని వారు ఖండించారు. నిరసన స్థలానికి పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని ఎస్సై ఓబులేష్ తన సిబ్బందితో టీడీపీ నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, సంపత్‌లను అదుపులోకి తీసుకొని తరలించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులకు, పోలీసులకు మధ్య కొంత వాగ్వాదం చోటుచేసుకుంది. పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసుల అదుపులో నాయకులు తమ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను ముక్తకంఠంతో ఖండించారు.

శాంతియుతంగా బంద్ నిర్వహిస్తున్న టిడిపి నేతల అక్రమ అరెస్టులు

- కేఈ శ్యాం కుమార్

పత్తికొండ సెప్టెంబర్ 11, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి ప్రజా స్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనగా చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బంద్‌లో బాగంగా టీడీపీ అ ధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాలు మేర కు పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జి కె శ్యామ్ కుమార్ పిలుపు మేరకు సోమవారం ప త్తికొండ నియోజకవర్గం లో ఉన్న అన్ని మం డల కేంద్రాలలో శాంతి యతంగా బంద్ చేస్తున్న టిడిపి నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు ఎక్కడికక్కడే అరెస్టు చేయ డం ఎం తవరకు సమంజసం అని ఆయన అన్నారు ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ శ్యాం కుమార్ ,తెలుగుదేశం నాయకులు సాంబశివారెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంతిరుపాల్,బత్తిన

వెంకట రాముడు, రామానాయుడు ,తిమ్మయ్య చౌదరి,వెంకటపతి, గురుస్వామి,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సోమల నాయక్, గుడిసె నరసింహులు, కొట్టాల రవి, బత్తిన లోకనాథ్, తదితర టిడిపి ముఖ్య నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టుల వల్ల ప్రజా చైతన్యాన్ని ఆపలేరని ప్రజలు చైతన్య వంతమయ్యారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్పడానికి సం సిద్ధమై ఉన్నారని ఇలాంటి అక్రమ అరెస్టుల వల్ల ప్రజా ఉద్యమాలను ఎంతవరకు అడ్డు కట్ట వేయలేరని ఇలాంటి అక్రమ అరెస్టులు గతంలో ఏ ముఖ్యమంత్రి చేయించలేదని అలాంటి ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కే దక్కుతుందని ఏ ఉద్యమం చేసిన ఎక్కడకక్కడ అనగదొక్కాలని ఉద్దేశంతో అక్రమ అరెస్టులు చేయడం తగదని వారు తెలిపారు టిడిపి బందు సందర్భంగా పత్తికొండ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డిఎస్పి తన పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పా టు చేశారు.

కర్నూల్ ఐటీడీపీ ఆధ్వరంలో నేషనల్ హైవే నిర్బంధం

కర్నూలు సెప్టెంబర్ 11 మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ని ఖండిస్తూ ఈరొజు తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఐటీడీపీ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు గట్టు తిలక్ ఆధ్వరంలో ఐటీడీపీ సభ్యులు, పార్టీ నేతలతో 44. వ జాతీయ రహదారిని దిగ్బంధం చేసి దాదాపు గంట పైన వాహనాలను నిలిపివేసి రోడ్డుపైన టైర్లకు నిప్పటించి రోడ్ పైన బయటాయించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది, ఎన్నో కేసుల్లో ఎ1గా ఉన్న ముద్దాయి జగన్ మోహన్ రెడ్డి విచ్చల విడిగా విదేశాలు పట్టుకుని తిరుగుతున్నాడు అని ప్రజల కోసం ఎన్నో అభివద్ధి చేసిన ఒక గొప్ప నాయకుడైన నారా చంద్రబాబు నాయుడు చెయ్యని తప్పుకు కక్షపూరితంగా రిమాండ్ కు పంపించడం చాలా దారుణమైన విషయం అని రాష్ట్ర రాజకీయాల్లో ఇంతకన్నా గోరమైన రోజు మరొకటి ఉండదు అని తిలక్ గట్టు ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా వైసీపీ ప్రభుత్వం అక్రమ చర్యలు అర్థం అవుతున్నయి అని ఆయన తెలియచేసారు, నిరసన చేపడుతున్న సమయంలో స్థానిక నాల్గొవ పట్టణ పోలీసులు అక్కడికి చేరుకొని దౌర్జన్యంగా అరెస్ట్ చేసి నాల్గొవ పట్టణ స్టేషన్‌కి తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐటీడీపీ జిలా అధ్యక్షులు తిలక్ గట్టు , ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు మంద అఖిల్, ఐటీడీపీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆనంద్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు రాజు యాదవ్, సంజీవ లక్ష్మి, ఎస్సి సెల్ నాయకులు ఏసన్న, బజారన్న, రాజశేఖర్ రెడ్డి,ఐటీడీపీ కర్నూల్ సభ్యులు రఫీక్, మురళి, అజయ్ , హేమకాంత్,తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగ ప్రతిష్ట

ప్యాపిలి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : పట్టణంలో వెంగన్న బావి వద్ద అభయాంజనేయ స్వామి ఆలయం లో సోమవారం నాగవిగ్రహ ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమం ఆలయ పూజారి వీరబ్రహ్మయ్య, కమిటి సభ్యులు పరమేశ్వరయ్య, సుదాకర్ రెడ్డి, నారాయణల ఆధ్వరంలో నిర్వహించారు. అంతకు ముందు గణపతిపూజ, పుణ్యహవాచకం, నవ గ్రహ పూజ, వాస్తుపూజలు, ప్రధాన కలశ ప్రతిష్ట, మేం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు చింతలకొండ సంకన్న పాల హరి, ఎరుకల శీను, మన్నెపు వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో ప్రభుత్వ కార్యాలయాలు విద్యా సంస్థలు బంద్

- ముందస్తు అరెస్టులో టిడిపి నాయకులు

నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 11, మనం న్యూస్: చంద్రబాబు నాయుడు ప్రజాదరణను ఓర్వలేక అక్రమ అరెస్టును ఖండిస్తూ,రాష్ట్ర పార్టీ ఆదేశాలతో నియోజకవర్గ ఆదేశాల మేరకు నంద్యాల టిడిపి ఇన్చార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి , మంత్రి ఫరూక్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన, బంద్ నిర్వహించారు. సోమవారం నంద్యాలలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ ను నిరసిస్తూ వైయస్సార్ సర్కిల్ ఆర్టీసీ బస్టాండ్ నందు నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వారిని అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి ఫరూఖ్ ను హౌస్ అరెస్ట్ చేశారు. కార్యకర్తలు పలుచోట్ల రాస్తారోకోలు నిర్వహించారు. అన్ని ప్రైవేటు,ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, దుకాణాలు బందు బందు చేయించారు.ప్రజలు కూడా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ స్వచ్ఛందంగా బంద్ చేసి సహకరించారని వారు తెలిపారు.వైసిపి ప్రభుత్వం చేస్తున్న ఆకత్యాలను ప్రజలు చూస్తూ ఉన్నారని, మా నాయకులను ఎంత హింసించిన అంతకు రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు ప్రజల మన్ననలు పొందుతూ రానున్న రోజుల్లో పార్టీ అధికారంలో రావడానికి షి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాక్‌పై భారత్ ఘన విజయం

కొలంబో: ఆసియాకప్ 2023లో టీమిండియా తన జోరును కొనసాగిస్తోంది. వరుసగా రెండో మ్యాచ్లోనూ విజయం సాధించింది. పాకిస్థాన్తో జరిగిన సూపర్ 4 మ్యాచ్లో సమష్టిగా రాణించిన టీమిండియా 229 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. వర్షం అంతరాయం కలిగించినా.. రిజర్వ్ డే సాయంతో పూర్తి మ్యాచ్ సాధ్యం కాగా.. భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. భారత టాప్-4 బ్యాటర్లు దుమ్మురేపడంతో పాకిస్థాన్ కనీస పోరాటం చేయలేకపోయింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్లకు 356 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(106 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లతో 111 నాటౌట్), విరాట్ కోహ్లీ(94 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 122 నాటౌట్) అజేయ సెంచరీలతో చెలరేగగా.. ఓపెనర్లు రోహిత్ శర్మ(49 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 56), శుభ్మన్ గిల్(52 బంతుల్లో 10 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది, షాదాబ్ ఖాన్ తలో వికెట్ తీసారు. అనం తరం లక్ష్యచేధనకు దిగిన పాకిస్థాన్ 32 ఓవర్లలో 8 వికెట్లకు 128 పరుగులు చేసి ఓటమికి అంగీకరించింది. నసీమ్ షా, హ్యారీస్ రౌఫ్ గాయపడటంతో బ్యాటింగ్కు రాలేదు. దాంతో భారత్ విజయం లాంఛనమైంది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(5/25) ఐదు వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించగా.. జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యచేధనకు దిగిన పాకిస్థాన్.. భారత బౌలర్ల ధాటికి విల విలలాడింది. ఇమామ్ ఉల్ హక్(9), బాబర్ ఆజామ్(10), మహమ్మద్ రిజ్వాన్(2), ఫకార్ జమాన్(27), అఘా సల్మాన్(23), షాదాబ్ ఖాన్ (6), ఇఫ్తికర్ అహ్మద్(23), ఫహీమ్(4) దారుణంగా విఫల మయ్యారు.

షాహిన్ షా అఫ్రిది (7 నాటౌట్) అజేయంగా నిలవగా.. నసీమ్ షా, హ్యారీస్ రౌఫ్ బ్యాటింగ్కు రాలేదు. భారత ఇన్నింగ్స్ సందర్భంగా బౌలింగ్ చేస్తుండగా ఈ ఇద్దరూ గాయపడ్డారు. ముందస్తు చర్యల్లో భాగంగా బ్యాటింగ్ చేయలేదు. దాంతో భారత విజయం లాంఛనమైంది.

హార్దిక్ పాండ్యా స్టన్నింగ్ డెలివరీ..

కొలంబో: టీమిండియా ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా సంచలన బౌలింగ్తో సత్తా చాటాడు. ఆసియాకప్ 2023లో భాగంగా పాకిస్థాన్తో జరుగుతున్న మ్యాచ్లో హార్దిక్ కీలక వికెట్ తీసాడు. స్టన్నింగ్ డెలివరీతో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ను క్లీన్ బౌల్ చేశాడు. ఈ వికెట్కు బాబర్ ఆజామ్ బిత్తరపోయాడు. ఇన్నింగ్స్ 11వ ఓవర్లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ నాలుగో బంతిని స్వింగ్ చేయగా.. పంచ్ షాట్ ఆడబోయి కట్ బౌల్ అయ్యాడు. ప్రస్తుతం ఈ వికెట్కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. అంతకుముందు ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్(9)ను బుమ్రా స్లిప్ క్యాచ్గా పెవిలియన్ చేర్చాడు. దాంతో పాకిస్థాన్ 43 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. బాబర్ ఆజామ్ ఔటైన వెంటనే వర్షం రావడంతో అంపైర్లు ఆటను నిలిపేసారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్లకు 356 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(106 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లతో 111 నాటౌట్), విరాట్ కోహ్లీ(94 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 122 నాటౌట్) అజేయ సెంచరీలతో చెలరేగగా.. ఓపెనర్లు రోహిత్ శర్మ(49 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 56), శుభ్మన్ గిల్(52 బంతుల్లో 10 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ మ్యాచ్లో భారత టాప్-4 బ్యాటర్లు రాణించడం విశేషం. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది, షాదాబ్ ఖాన్ తలో వికెట్ తీసారు. వర్షం కారణంగా మ్యాచ్ ఆగిపోవడంతో పాకిస్థాన్ లక్ష్యాన్ని కుదించే అవకాశం ఉంది. 26 ఓవర్ల ఆట సాధ్యమైతే 244 పరుగులు.. 24 ఓవర్లకు కుదిస్తే 230 రన్స్, 22 ఓవర్లు అయితే 216 పరుగులు, 20 ఓవర్లు అయితే 200 పరుగులు పాకిస్థాన్ చేయాల్సి ఉంది. పాకిస్థాన్ ఇన్నింగ్స్లో 11 ఓవర్లు పూర్తవ్వగా.. మరో 9 ఓవర్ల ఆట జరిగితే డక్ వర్త్ లూయిస్ ప్రకారం ఫలితం తేల్చుతారు. లేకుంటే మ్యాచ్ను రద్దు చేస్తారు. ప్రస్తుతం వర్షం ఆగిపోగా.. మైదాన సిబ్బంది గ్రౌండ్ను రెడీ చేసేందుకు శ్రమిస్తున్నారు.

శతక్కొట్టిన రాహుల్, కోహ్లీ..

పాక్ ముందు దిమ్మతిరిగే లక్ష్యం!

కొలంబో: ఆసియా కప్ 2023లో భాగంగా పాకిస్థాన్తో జరుగుతున్న సూపర్ 4 మ్యాచ్లో భారత బ్యాటర్లు దుమ్ము రేపారు. వరల్ బెస్ట్ పేస్ అటాక్ను సెంచరీలతో చీల్చి చెండాడారు. దాంతో పాక్ ముందు భారత్ 357 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. కేఎల్ రాహుల్(106 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లతో 111 నాటౌట్), విరాట్ కోహ్లీ(94 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 122 నాటౌట్) అజేయ సెంచరీలతో చెలరేగడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్లకు 356 పరుగులు చేసింది. ఈ ఇద్దరికి తోడుగా ఓపెనర్లు రోహిత్ శర్మ(49 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 56), శుభ్మన్ గిల్(52 బంతుల్లో 10 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ మ్యాచ్లో భారత టాప్-4 బ్యాటర్లు రాణించడం విశేషం. రాహుల్, కోహ్లీ మూడో వికెట్కు 233 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని అందించారు.

అదిరిపోయే ఆరంభం..

టాస్ ఓడి బ్యాటింగుకు దిగిన టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. పాకిస్థాన్ బౌలర్లపై అటాకింగ్ గేమ్ ఆడిన ఈ జోడీ పవర్ ప్లేలో 61 పరుగులు చేసింది. అనంతరం ఇదే జోరు కొనసాగించగా.. 37 బంతుల్లో శుభ్మన్ గిల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ వెంటనే రోహిత్ శర్మ కూడా 42 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకు న్నాడు. 121 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకు పోయిన ఈ జోడీని షాదాబ్ ఖాన్ విడదీసాడు. రోహిత్ శర్మను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు.

వర్షం ఇబ్బంది పెట్టినా..

ఆ మరుసటి ఓవర్లోనే శుభ్మన్ గిల్ను షాహిన్ అఫ్రిది ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ ఆచితూచి ఆడారు. ఈ క్రమంలో మ్యాచ్కు వర్షం అంతరాయం కలిగించడంతో రిజర్వేకు వాయిదా వేసారు. 147/2 స్కోర్తో రిజర్వ్డే ఆటను కొనసాగించిన భారత్.. అదే జోరును కొనసాగించింది. ఓవ్నట్ బ్యాటర్లు కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ సూపర్బ్ బ్యాటింగ్ చేశారు. ఆరం భంలో కాస్త సమయం తీసుకున్నా.. ఆ తర్వాత చూడచక్కని షాట్లతో పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో 60 బంతుల్లో రాహుల్ హాఫ్ సెంచరీ చేయగా.. విరాట్ కోహ్లీ 55 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకు న్నాడు. అనంతరం మరింత ధాటిగా ఆడిన ఈ జోడీ పోటా పడి బౌండరీలు బాదింది.

శతక్కొట్టిన రాహుల్, కోహ్లీ

నసీమ్ షా వేసిన 46వ ఓవర్లో క్విక్ డబుల్తో రాహుల్ 100 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సుమారు 5 నెలల తర్వాత ఆడిన తొలి మ్యాచ్లోనే రాహుల్ శతక్కొట్టి తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. తన ఆటతోనే విమర్శకుల నోరు మూయించాడు. షాహిన్ అఫ్రిది వేసిన 48వ ఓవర్లో విరాట్ కోహ్లీ క్విక్ డబుల్ తీసి వన్డేల్లో 13వేల పరుగుల మైలు రాయి అందుకున్నాడు. ఆ వెంటనే సింగిల్తో వన్డేల్లో 47వ శతకాన్ని అందుకున్నాడు. ఫహీమ్ వేసిన ఆఖరి ఓవర్లో కోహ్లీ వినూత్న షాట్తో బౌండరీ రాబట్టాడు. అయితే ఈ బంతి నోబాల్ కావడంతో ఫ్రీహిట్ లభించింది. ఈ బంతిని కూడా కోహ్లీ బౌండరీ బాదాడు. ఆఖరి బంతిని సిక్సర్గా మలిచి భారత ఇన్నింగ్సను ముగించాడు.

మనం సినిమా

manamcinema

స్వయంభు ప్రిన్సెస్ లుక్ అదిరింది..!

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం స్వయంభు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. నిఖిల్ 20గా వస్తున్న ఈ చిత్రంలో మలయాళ భామ సంయుక్తా మీనన్ ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోందని తెలిసిందే. ఈ బ్యూటీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేస్తూ.. సినిమా లుక్ ఒకటి షేర్ చేశారు మేకర్స్.

ముంబైలో 'డబుల్ ఇస్మార్ట్' లేటెస్ట్ షూట్

యువ నటుడు రామ్ పోతినేని హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ యాక్షన్ తో కూడిన మాస్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ మూవీ స్కంద సెప్టెంబర్ 28న గ్రాండ్గా పలు భాషల ఆడియన్స్ ముందుకి రానుంది. శ్రీలీల హీరోయిన్గా నటించిన ఈ మూవీకి థమన్ సంగీతం అందించారు. అయితే ఇటీవల డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్తో రామ్ చేసిన ఇస్మార్ట్ శంకర్ మూవీ పెద్ద సక్సెస్ అందుకున్న విషయం తెలిసిందే. కాగా దానికి సీక్వెల్ గా ప్రస్తుతం డబుల్ ఇస్మార్ట్ మూవీ తెరకెక్కుతోంది. ఈ మూవీపై అందరిలో మంచి అంచనాలు ఉన్నాయి. పూరి కనెక్ట్స్ సంస్థపై పూరి జగన్నాథ్తో కలిసి ఛార్మి ఈ మూవీని నిర్మిస్తున్నారు. అయితే లేటెస్ట్ అప్డేట్ ఏమిటంటే, ఈ మూవీకి సంబంధించి ప్రస్తుతం కీలక సన్నివేశాలను ముంబైలో గ్రాండ్గా చిత్రీకరిస్తోందట యూనిట్. మంచి యాక్షన్తో పాటు పవర్ఫుల్ మాస్ అంశాలతో పూరి జగన్నాథ్ తెరకెక్కిస్తున్న డబుల్ ఇస్మార్ట్ మూవీ 2024 సమ్మర్ కానుకగా మార్చి 8న గ్రాండ్ గా విడుదల కానుంది.



అలాగే చేస్తానంటే కుదరదు

తెలుగు కథానాయిక శోభిత ధూళిపాళ తాజాగా తన సినిమాల పై మాట్లాడారు. ఇంతకీ, శోభిత ధూళిపాళ ఏం కామెంట్స్ చేసిందంటే.. 'ఒక నటి అన్నాక ఫలానా పాత్రలే చేస్తానంటే ఇండస్ట్రీలో కుదరదు. నా విషయానికి వస్తే.. నాకొచ్చిన అవకాశాల్లోంచే మంచి పాత్రల్ని ఎంచుకుంటున్నాను. ఆ పాత్రల కోసం నేను వందశాతం మనసు పెట్టి పని చేస్తున్నాను' అందుకే, నాకు నటిగా మంచి గుర్తింపు వస్తోంది అంటోంది శోభిత ధూళిపాళ. శోభిత ధూళిపాళ 'మేడ్ ఇన్ హెవెన్ 2'లో తార పాత్రతో అలరించింది. కమర్షియల్గా విజయవంతమైన దర్శకురాలు జోయా అక్తర్ 'మేడ్ ఇన్ హెవెన్ 2'లో ప్రధాన పాత్ర నాకివ్వడం ఇప్పటికీ తాను నమ్మలేకపోతున్నా అంటూ శోభిత ధూళిపాళ చెప్పుకొచ్చింది. అలాగే, ఆమె ఇంకా మాట్లాడుతూ.. 'మూడేళ్లుగా నేను తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో భిన్నమైన పాత్రలు పోషించాను. నా పనితీరు దర్శకనిర్మాతలతో పాటు ప్రేక్షకులకు నచ్చిందనే భావిస్తున్నాను. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. నా సినీ జర్నీ ఇప్పుడు చాలా బాగుంది' అంటూ శోభిత ధూళిపాళ కామెంట్స్ చేసింది.

పుష్ప - 2 రిలీజ్ డేట్ ఫిక్స్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్గా సుకుమార్ దర్శకత్వంలో గ్రాండ్గా తెరకెక్కుతున్న లేటెస్ట్ పాన్ ఇండియన్ మూవీ పుష్ప 2 (ది రూల్). ఈ మూవీ పై అల్లు అర్జున్ ఫ్యాన్స్ తో పాటు దేశవ్యాప్తంగా అన్ని భాషల ఆడియన్స్లో కూడా ఎంతో భారీ అంచనాలు ఉన్నాయి. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై వై. రవిశంకర్, నవీన్ ఎర్నేని ఎంతో భారీ స్థాయిలో నిర్మిస్తున్న పుష్ప 2లో ఫాహద్ ఫాసిల్ విలన్గా నటిస్తుండగా కీలక పాత్రల్లో జగపతిబాబు, సునీల్, అనసూయ భరద్వాజ్, అజయ్ నటిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న మూవీ ఈమూవీ యొక్క రిలీజ్ డేట్ని మేకర్స్ కొద్దిసేపటి క్రితం అనౌన్స్ చేసారు. కాగా పుష్ప 2 మూవీని అన్ని కార్యకమాలను ముగించి వచ్చే ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగష్టు 15న గ్రాండ్గా పలు భాషల ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నట్లు అఫీషియల్ మేకర్స్ ఒక పోస్టర్ ద్వారా ప్రకటించారు. మరి పుష్ప 2 మూవీ రిలీజ్ తరువాత బాక్సాఫీస్ వద్ద ఎంతటి సెన్సేషన్ని సృష్టిస్తుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.